ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
31-1-2025 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 363 పేజీలు: 14 వెల: 6.50

బడ్జెట్ తయారీలో ఆ ఆరుగురే కీలకం
రేప్ కేసులో యుపి ఎంపి రాకేష్ రాథోడ్ అరెస్టు 5లో

# 15 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్

- తాజా పెట్టుబడులద్వారా 19,580 ఉద్యోగాల కల్పన
- మూడు నెలల్లో ఆర్సెల్లార్ మిట్టల్ స్టీల్, బిపిసిఎల్ వంటి భారీ ప్రాజెక్టులకు శంకుస్థాపన
- మొత్తం రూ. 3 లక్షల కోట్లు దాటిన పెట్టుబడులు: సిఎం చంద్రబాబు




**విజయవాడ,జనవరి 30,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెట్టుబడులు రప్పించేందుకు అందుబాటులోకి వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సిఎం చంద్రబాబునాయుడు ఆదేశించారు. రాష్ట్రంలో పరిశ్రమలు పెరిగితే సంపద సృష్టితో పాటు ఉపాధి అవకాశాలు భారీగా పెరుగుతాయన్నారు. మంత్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు మన రాష్ట్రంలో పెట్టుబడులకు ఒప్పంద చేసుకున్న పారిశ్రామికవేత్తలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ, పరిస్థితులను సమన్వయం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులపై కూటమి ప్రభుత్వ ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో గురువారం జరిగిన స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ మూడో సమావేశంలో 15 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. దీంతో ఎస్ఐపిబీ ఇప్పటివరకు ఆమోదం తెలిపిన పెట్టుబడుల విలువ రూ. 3 లక్షలకోట్లు దాటాయి. వీటితో పాటు అర్సెల్లార్ మిట్టల్, ఎన్టిపిసి, హెచ్‌పిసిఎల్, బిపిసిఎల్ వంటి సంస్థలు పెట్టుబడులకు ఇప్పటికే మార్గం సుగమయ్యింది.. రూ. 1.36 లక్షల కోట్లతో ఏర్పాటయ్యే అర్సెల్లార్ మిట్టల్ స్టీల్ పరిశ్రమకు, రూ. 96,000 కోట్లతో ఏర్పాటయ్యే బిపిసిఎల్ వంటి ప్రాజెక్టులకు మరో మూడు నెలల్లో శంకుస్థాపన చేయనున్నారు.

ఈ మేరకు అన్ని అనుమతులు పూర్తి చేసి ప్రాజెక్టులను గ్రౌండ్‌చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 7 నెలల కాలంలో తీసుకువచ్చిన పాలసీలు, అందిస్తున్న సహకారంతో పెట్టుబడుల భారీగా రావడంతో ఆశాజనకంగా సాగుతోంది. మొదటి ఎస్ఐపిబి సమావేశంలో రూ. 83,987 కోట్లు, రెండో ఎస్ఐపిబిలో రూ. 1,82,162 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ రోజు జరిగిన మూడవ ఎస్ఐపిబి సమావేశంలో మరో రూ. 44,776 కోట్ల పెట్టుబడులకు >>2



గురువారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద బాపూజీకి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

కేంద్రం ప్రకటించిన జ్యూరీ అవార్డును స్వీకరించిన సమాచారశాఖ అధికారులు 2లో

## విజయవాడ, విశాఖ మెట్రోరైలు ప్రాజెక్టు భూసేకరణకు ఆదేశం

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ, విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆమోదం తెలిపింది.అందుకు అనుగుణంగా కీలక ఉత్తర్వులు జారీ చేయనున్నది.ఇప్పటికే స్థల సేకరణ చేయాలని మెట్రో రైలు ప్రాజెక్టు విస్తరణ పరిధిలోని జిల్లాల కలెక్టర్లు ఆదేశాలు జారీ చేసింది.,మెట్రో రైలు ప్రాజెక్టుకు విజయవాడలో 101 ఎకరాలు, విశాఖలో 98 ఎకరాలు కలిపి మొత్తం 199 ఎకరాల భూమి అవసరమని అధికారులు ప్రతిపాదించారు. ఇందుకు తదుపరి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు >>2

# ప్రజల చేతిలో ప్రభుత్వం

### రాష్ట్రంలో వాట్సప్ గవర్నెన్స్ ప్రారంభించిన మంత్రి లోకేష్

### తొలి విడతలో 161 సేవలు అందుబాటులోకి

### మొత్తం 520 సేవలు అందించేందుకు కృషి

**విజయవాడ.జనవరి30,ప్రభాతవార్త ప్రతినిధి:** "మన మిత్ర – ప్రజల చేతిలోనే ప్రభుత్వం – ప్రజల చేతిలోనే పాలన – మాది ప్రజా ప్రభుత్వం" అనే నినాదాలతో దేశంలోనే తొలిసారి ఎపిలో వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించినట్లు రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ తెలిపారు. అన్ని ప్రభుత్వ సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ఈ సేవలను ప్రారంభించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో వాట్సప్ సేవలను మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక నుంచి ప్రభుత్వ ధృవపత్రాలన్నీ వాట్సప్ ద్వారానే ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా వాట్సప్ సేవల కోసం నెంబర్‌ను విడుదల చేశారు మంత్రి లోకేష్. వాట్సప్ గవర్నెన్స్ కోసం నెంబర్ 9552300009ను కేటాయించామని ప్రకటించారు. దేశంలోనే తొలిసారి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలు అందించనుంది ఏపీ ప్రభుత్వం. మొదటి విడతలో 161 సేవలను వాట్సప్ ద్వారా అందించనున్నారు. ఈ తొలి విడతలో దేవాదాయ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, రెవెన్యూ, అన్నా క్యాంటీన్, సీఎంఆర్ఎఫ్, మున్సిపల్ శాఖలలోని సేవలు అందిస్తారు. సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే విధానానికి స్వస్తి పలకాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. పౌరుల సమాచారం సైబర్ నేరగాళ్లకు చిక్కకుండా ఫోరెన్సిక్, సైబర్ సెక్యూరిటీ ఇవ్వాలని సిఎం ఆదేశించారు.

వాట్సప్ ద్వారా పౌరసేవలు అందించేందుకు 2024 అక్టోబరు 22న మెటా సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం మేరకు ఇప్పుడు వాట్సప్ గవర్నెన్స్ తీసుకువస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. వేగంగా పౌరసేవలు అందించటం, పారదర్శకత, జవాబుదారీతనంలో భాగంగా వాట్సప్ గవర్నెన్స్ అందుబాటులోకి తీసుకువచ్చారు. సమాచారగోప్యత, వేగంగా సేవలందించేందుకు జనరేటివ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వాట్సప్ >>2

## విశాఖ ఉక్కుకు పూర్వ వైభవం

### ప్రైవేటుపరం కాబోదన్న కేంద్రమంత్రి కుమారస్వామి

**విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త:** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందన్న అంశం ప్లాంట్ కార్మికులను, ఈ ప్రాంత వాసులను చాలా కాలంగా ఆందోళనలకు గురి చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ఈ ఆందోళనలకు తెరదించారు. స్టీల్ ప్లాంట్‌ని ప్రైవేటేకరించబోమని పరోక్షంగా చెప్పి కార్మికులకు ఊరట కల్పించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి, ఆ శాఖ సహాయ మంత్రి >>2



31-01pg2exHMNWJQE.qxd:31-01pg2exHMNWJQE.qxd 1/1/02 6:49 AM Page 1





వాట్సప్ గవర్నెన్స్ గురించి మీడియాకు వివరిస్తున్న మంత్రి నారా లోకేష్

# ప్రజల చేతిలో ప్రభుత్వం

>> గవర్నెన్స్ పని చేస్తుంది. దేవాదాయ శాఖలోని ప్రముఖ దేవాలయాల్లో దర్శనాల టికెట్లు, గదుల బుకింగ్, డోనేషన్ల సేవల్ని అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రెవెన్యూ శాఖలో దరఖాస్తుల స్టేట్స్ ల్యాండ్ రికార్డులు, ఇతర ముఖ్యమైన సర్టిఫికెట్లను జారీ చేయనున్నారు. మున్సిపల్ శాఖలో ఆస్తిపన్ను చెల్లింపులు, జనన మరణ ధృవీకరణ పత్రాలు, ట్రేడ్ లైసెన్సులు జారీకి నిర్ణయించారు. ఇతర శాఖల్లో యుటిలిటీ బిల్లులు, ఎలక్ట్రిసిటీ బిల్లులు తదితర సేవల్ని వాట్సప్ పేమెంట్ వ్యవస్థ ద్వారా చెల్లింపులు చేసేందుకు అవకాశం కల్పించారు.
తొలివిడతలో దేవాదాయ, విద్యుత్,ఆర్టీసీ, రెవెన్యూ, అన్నక్యాంటీన్, సీఎంఆర్ ఎఫ్, మున్సిపాల్ శాఖల సేవలు ప్రారంభం అయ్యాయి. వేగంగా పౌరసేవలు, పారదర్శకత, జవాబుదారీ తనంలో భాగంగా వాట్సాప్ గవర్నెన్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. తొలిదశలో 161 సేవలు, రెండో విడతలో వాట్సాప్‌లో 360 సేవలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. రెండో విడత వాట్సాప్ గవర్నెన్స్‌కు ఏఐను కూడా జోడిస్తామని పేర్కొన్నారు.
9552300009 వాట్సాప్ నెంబర్‌గా ప్రకటించి నందున ఈ నెంబరును గుర్తుపెట్టుకోవాలన్నారు.. వాట్సాప్ అందరూ వాడే ఫోన్ అప్లికేషన్ అని తెలిపారు. ఏ సర్టిఫికెట్ కావాలన్నా కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా వాట్సాప్ గవర్నెన్స్‌తో సులభంగా సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. యువగళం పాదయాత్ర లోనే వాట్సాప్ గవర్నెన్స్ ఆలోచన వచ్చిందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇలాంటి సేవలు తీసుకురాలేదని తెలిపారు. ఎంవోయూ చేసుకున్న 3 నెలల 9 రోజుల్లోనే దీనిని ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. భవిష్యత్‌లో మరిన్ని ప్రభుత్వ సేవలకు విస్తరిస్తామని తెలిపారు. ప్రతి సర్టిఫికెట్ పైన క్యూఆర్ కోడ్ ఉంటుందని, వాట్సాప్ గవర్నెన్స్‌తో ఎక్కడా నకిలీకి ఆస్కారం ఉండదని మంత్రి లోకేష్ తెలిపారు.మాది ప్రజా ప్రభుత్వం అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాం. నేను పాదయాత్ర చేసినప్పుడు అనేక మంది ప్రజలను కలిశాను. గతంలో ఏ చిన్న సర్టిఫికెట్ కావాలన్నా కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి. వాట్సప్ అందరూవాడే ఫోన్‌అప్లికేషన్. వాట్సప్‌లో 360 సేవలను అందుబాటులో ఉంచుతాం. నకిలీ సర్టిఫికెట్లు జారీ చేసే అవకాశమే లేకుండా వాట్సప్ గవర్నెన్స్ ఉండబోతోంది. రెండో విడతో వాట్సప్ గవర్నెన్స్‌కు ఏఐని కూడా జోడిస్తాం.
ప్రపంచంలో ఇదే తొలిసారిగా వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. ఇదే అంతిమం అని చెప్పబోవట్లేదు ఇంకా మెరుగుపరుస్తాం. ప్రతి సర్టిఫికెట్ మీదా క్యూఆర్ కోడ్ ఉంచుతాం. క్యూఆర్ కోడ్ ద్వారా అభ్యర్థుల వివరాలు సులువుగా తెలుసుకోవచ్చు. సర్టిఫికెట్లలో ఏ తప్పులు ఉన్నా సరిదిద్దుకునే అవకాశం కల్పిస్తాం. బటన్ నొక్కితే ఎన్నో ఆర్డర్లు వచ్చినప్పుడు ప్రభుత్వ సేవలు ఎందుకు రాకూడదు. ప్రభుత్వం నూతన సేవలందించే ప్రక్రియలో భాగమే ఈ వాట్సప్ గవర్నెన్స్" అని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. మొత్తంగా 520కి పైగా సేవలు వాట్సాప్ ద్వారా ఇచ్చేందుకు కృషి చేస్తున్నాం. వాట్సాప్ సేవలన్నీ పూర్తి ఉచితం, ఏదైనా బుక్ చేసుకున్నప్పుడే చెల్లింపులు చేయాలి. రియల్ టైమ్‌లోనే అన్ని సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ విద్యా సంవత్సరం నుంచి పరీక్షల హాల్ టిక్కెట్లు కూడా విద్యార్థులు వాట్సాప్ ద్వారా పొందవచ్చు. ఇకపై జారీ చేసే సర్టిఫికెట్లకు క్యూఆర్ కోడ్ ఇస్తాం. చాలా సందర్భాల్లో సర్టిఫికెట్ నిజమైందా? కాదా?అని ధ్రువీకరణకే చాలా సమయం పోతుంది. తాజా విధానం వల్ల ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది" అని మంత్రి లోకేశ్ తెలిపారు. రియల్ టైం గవర్నెన్స్‌లోకూడా అన్ని శాఖల నుంచి సమాచా రాన్ని తీసుకుని క్రోడీకరిస్తున్నాం. డేటా లేక్ క్రియేట్ చేసి సీమ్ లెస్ సర్వీసెస్ అందిస్తాం. గత మూడు నెలలుగా మా టీం అహర్నిశలు కష్టపడ్డారు. గత 15 రోజులుగా టెస్టింగ్ చేస్తున్నాం. ఇంకా మెరుగులు దిద్దాలని నాకు అర్థమైంది. ఇదొక ప్రయాణం. ఆరు నెలల్లో ఐడియల్ ప్రొడక్ట్‌గా తీర్చిదిద్దుతాం. అన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నా. ఆరు నెలల్లో ఎంతమార్పు వస్తుందో ప్రజలే చూస్తారు.
మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్, హెడ్ సంధ్య దేవనాథన్ మాట్లాడుతూ.. ఈ రోజు మీ మధ్య ఉండటం చాలాఆనందంగా ఉంది. మన మిత్ర వాట్సప్ సేవలు ప్రారంభించడం జరుగుతోంది. ప్రతి ఒక్కరి జీవితంలో వాట్సప్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. మన మిత్ర ద్వారా ఇప్పుడు కొన్ని పౌర సేవలను ప్రతి ఒక్కరికి అందిస్తాం. ప్రజలు సులభంగా వినియోగించేలా వాట్సప్ గవర్నెన్స్‌ను రూపొం దించాం. వాట్సప్ గవర్నెన్స్ సేవలకోసం చాలాకృషిచేశామన్నారు. ఏపీ ప్రభు త్వంతో కలిసి మనమిత్రను మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని చెప్పారు. వాట్సప్ డైరెక్టర్, ఇండియా హెడ్ రవి గార్గ్ మాట్లా డుతూ.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం. అయితే సింగిల్ ప్లాట్ ఫామ్‌పై అన్ని రకాల సేవలు అందించడం ఎక్కడాలేదు. మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్‌ను మరింత అభివృద్ధి చేసి మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. హాయ్ అని టైప్‌చేయడం ద్వారా ప్రజలు సులభంగా పౌరసేవలను పొందవచ్చని అన్నారు.
మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్, హెడ్ సంధ్య దేవనాథన్ మాట్లా డుతూ.. ఈ రోజు మీ మధ్య ఉండటం చాలా ఆనందంగాఉంది. మన మిత్ర వాట్సప్ సేవలు ప్రారంభించడం జరుగుతోంది. ప్రతి ఒక్కరి జీవితంలో వాట్సప్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. మన మిత్ర ద్వారా పౌర సేవలను ప్రతి ఒక్కరికి అందిస్తాం. ప్రజలు సులభంగా వినియోగించేలా వాట్సప్ గవర్నెన్స్‌ను రూపొందించాం. వాట్సప్ గవర్నెన్స్ సేవల కోసం చాలా కృషిచేశామన్నారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి మన మిత్రను మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని చెప్పారు.వాట్సప్ డైరెక్టర్, ఇండియా హెడ్ రవి గార్గ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం. అయితే సింగిల్ ప్లాట్ ఫామ్‌పై అన్ని రకాల సేవలు అందించడం ఎక్కడా లేదు. మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్‌ను మరింత అభివృద్ధి చేసి మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకు వస్తాం. హాయ్ అని టైప్ చేయడం ద్వారా ప్రజలు సులభంగా పౌరసేవలను పొందవచ్చని అన్నారు.



ఏటికొప్పాక శకటానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జ్యూరీ అవార్డును కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సథ్ నుండి గురువారం స్వీకరిస్తున్న సమాచారశాఖ జెడీ కిరణ్‌కుమార్

# కేంద్రం ప్రకటించిన జ్యూరీ అవార్డును స్వీకరించిన సమాచారశాఖ అధికారులు


**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపత్‌లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం పెరేడ్‌లో భాగంగా ప్రదర్శించిన శకటాల్లో ఆంధ్రప్రదేశ్‌కు మూడవ స్థానం లభించింది.ఏటి కొప్పాక శకటానికి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జ్యూరీ అవార్డును గురువారం కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సథ్ నుండి రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్,ఆర్టు డిమాన్స్ టేటర్ జి.మధులు సంయుక్తంగా స్వీకరించారు.ఏటి కొప్పాక బొమ్మల తయారీదారుల ప్రతిభకు అవార్డు పొందిన శకటం ప్రతీకగా నిలిచింది.ప్రభుత్వం తరపున ఏటి కొప్పాక కళాకారుల పక్షాన ఈ అవార్డును స్వీకరించే అవకాశం తమకు లభించడం సంతోషంగా ఉందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ పి.కిరణ్ కుమార్ తెలిపారు.

# మహాత్మునికి సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సిఎం నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళు లర్పిస్తూ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. అహింసను పరమధర్మంగా చెప్పిన మహాత్ముడు ప్రాతఃస్మరణీయుడని అన్నారు. ఆయన బోధనలు నేటికీ అనుసరణీయమని అన్నారు. జాతిపితకు మరొక్కసారి ఘన నివాళి అర్పిస్తున్నానని సిఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఉండవల్లిలోని తన నివాసగృహంలోని మహాత్ముని చిత్రపటానికి సీఎం చంద్రబాబు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

**జాతిపితకు మంత్రి నారా లోకేష్ నివాళి**

సత్యం, అహింసలే ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్య సముపార్జించిన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారు. అహింస అనే ఆయుధంతో సూర్యడస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భరతమాత దాస్యశృంఖలాల నుంచి విముక్తి కలిగించిన మహోన్నతుడు మహాత్మాగాంధీ అని కొనియాడారు. 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన వ్యక్తుల్లో మహాత్మాగాంధీ ఒకరని, తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపారని, భారతదేశంపై చెరగని ముద్ర వేశారన్నారు. దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషిచేద్దామని మంత్రి లోకేష్ అన్నారు.



గురువారం మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు

# 15 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్

>> ఆమోదం తెలిపింది. నేడు ఆమోదం పొందిన 15 ప్రాజెక్టుల ద్వారా రూ. 19,580 మందికి ఉపాధి లభిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటివరకు రూ. 3,10,925 కోట్ల పెట్టుబడులకు ఎస్ఐపిబి ఆమోదం తెలిపింది. వీటి ద్వారా 3,12,576 మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగనున్నాయి. గత రెండు ఎస్ఐపిబి సమావేశాల్లో ఆమోదం తెలిపిన ప్రాజెక్టుల పురోగతి పైనా ఈ రోజు చర్చించారు. ఒప్పందాలపై పరిశ్రమల యాజమాన్యాలతో నిరంతరం చర్చలు జరుపుతూ సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూడాలని సిఎం సూచించారు. రాష్ట్ర స్థాయిలో అనుమతులు, క్షేత్రస్థాయిలో పనులపై కలెక్టర్లతో సమీక్ష జరపాలని ప్రధాన కార్యదర్శికి సిఎం సూచించారు. పెట్టుబడులపై దిగ్గజ సంస్థలు, జాతీయఅంతర్జాతీయ పారిశ్రామిక వేత్తల నుంచి వస్తున్న స్పందన సంతృప్తికరంగా ఉందని అన్నారు. ప్రతి అవకాశాన్ని రాష్ట్రానికి పెట్టుబడులు సాధించేందుకు ఉపయోగించుకోవాలన్నారు. పర్యాటక ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలని... ఈ రంగంలో 20 శాతం వృద్ధి సాధించాలని చెప్పారు.

**ఎస్ఐపిబి మూడో సమావేశంలో 15 ప్రాజెక్టులు ఆమోదం**

రాష్ట్రానికి పునరుత్పాదక విద్యుత్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారీగా పెట్టుబడులు రానున్నాయి. మొత్తం 15 ప్రాజెక్టులుకు పెట్టుబడులు వస్తున్నాయి.వాటిలో నవయుగ ఇంజినీరింగ్ సంస్థద్వారా పునరుత్పాదకరంగంలో పెట్టుబడులు భారీగా ఉన్నాయి.అల్లూరి సీతారామ రాజు జిల్లా గుజ్జిలిలో 1,500 మెగావాట్లతో, చిత్తంవలసలో 800 మెగావాట్ల ప్రాజెక్టును నవయుగ ఇంజినీరింగ్ కంపెనీ లిమిటెడ్ రూ. 14,328 కోట్లతో ఏర్పాటు చేస్తోంది..దీనివలన 3,450 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. అన్నమయ్య జిల్లాలో కొమ్మూరులో మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ రూ. 10,300 కోట్లతో 3,000 మందికి ఉపాధి కలిగేలా పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును నెలకొల్పనుందన్నారు. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో 118.80 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు యాస్పరి రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆసక్తి కనబరిచింది. ఈ ప్రాజెక్టు రాకతో 150 మందికి ఉపాధి లభిస్తుంది. అనంతపురంలో 178.20 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టును అనంతపూర్ రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 972.23 కోట్లతో 225 మందికి ఉపాధి కలిగించేలా ఏర్పాటు చేయనుంది. కడప రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వచ్చి శ్రీసత్య సాయి జిల్లాలో కడప రెన్యూవబుల్ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 1,163.11 కోట్లతో 300 మందికి ఉపాధి కలిగేలా 231 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్టు నెలకొల్పనుంది.
కోరెన్ ఎనర్జీ ఇండియాసంస్థ వచ్చేసి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో ఎకోరెన్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ 201.30 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టును రూ. 1,651 కోట్లతో నిర్మించనుంది. ఈ ప్రాజెక్టుద్వారా 255 మందికి ఉపాధి కలుగుతుంది ఎకోరెన్ లిమిటెడ్ నుంచి అయానా రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూ. 4,435 కోట్లతో కర్నూలు జిల్లాలో పునరుత్పాదక విద్యుత్ ప్లాంట్ నెలకొల్పేందుకు ముందుకొచ్చింది. 498.30 మెగావాట్ల సామర్థంతో నెలకొల్పే ఈ పవర్ ప్లాంటుతో 630 మందికి ఉపాధి దక్కనుంది.
ఎకోరెన్ లిమిటెడ్ నుంచి ఆంపిన్ ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రైవేట్ లిమిటెడ్ కర్నూలు, నంద్యా లలో రూ. 3,142 కోట్లతో 350 మెగావాట్ల సామర్థంఉన్న పవనసౌర విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పనుంది. దీనివలన 1,200 మందికి ఉపాధి కలుగుతుంది.. ఒకొక్కటి 300 మెగావాట్ల సామ ర్థంతో మొత్తం 600 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లు ఎస్ఇఎల్ సోలార్ ఏర్పాటు చేస్తోంది. రూ. 3,456 కోట్లతో 2,070 మందికి ఉపాధి కలిగేలా అనంతపురం, కడప, నంద్యాలలో ఈ ప్లాంట్లను నెలకొల్పనుంది. అనంతపురంలో 400 మెగావాట్ల సామర్థంతో రూ.2,000 కోట్ల వ్యయంతో సౌర విద్యుత్ కేంద్రాన్ని టాటా పవర్ నెలకొల్పనుంది. ఈ కేంద్రంద్వారా 1,380 మందికి ఉపాధిలభిస్తుంది. ఎకోరెన్ నుంచి ఎన్ఎస్ఎల్ రెన్యూవబుల్ సిపిపి ప్రైవేట్ లిమిటెడ్ 50 మెగావాట్ల సామర్థం కలిగిన విండ్, సోలార్ హైబ్రిడ్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. దీనికి రూ. 567 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. 170 మందికి ఉపాధికలుగుతుంది. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ రూ. 1,539 కోట్లతో కాకినాడ జిల్లాలో తమ ఫెర్టిలైజర్ ప్లాంటును విస్తరించేందుకు పెట్టుబడులు పెట్టేందుకు తాజాగా ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది.
రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తున్న సంస్థల్ని సమన్వయం చేసుకుంటూ, త్వరితగతిన ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా చేసేందుకు కన్వీనర్‌ను నియమించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పెట్టుబడులకు ముందుకు వచ్చిన 15 ప్రాజెక్టులకు స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డ్ మూడో సమావేశంలో ఆమోదం లభించింది.



గురువారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద బాపూజీకి నివాళులర్పిస్తున్న ఖర్గే, రాహుల్

# విశాఖ ఉక్కుకు పూర్వ వైభవం

>> భూపతిరాజు శ్రీనివాస వర్మతో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి ఆంధ్ర ఎంపీలు ముఖ్యంగా భరత్ అనేకసార్లు తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. అనంతరం విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి పలుసార్లు ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించామని మంత్రి కుమారస్వామి తెలియజేశారు. ఉక్కు ఉత్పత్తిలో భారతదేశం చైనాతో పోటీ పడుతోందని, ఇందులో ఆర్ఎన్ఎల్ పాత్ర చారిత్రాత్మకమైనదని కొనియాడారు. అనేకమంది ఆత్మ బలిదానాల వలన ఈ ప్లాంట్ సాధించుకున్నారన్న విషయం తెలిసి తాను గర్వపడ్డాను అని కుమారస్వామి వెల్లడించారు. 2013 వరకు స్టీల్ ప్లాంట్ గణనీయమైన ఉత్పత్తిని సాధించిందని, ఆ సమయంలో ప్లాంట్ ఉత్పత్తి విస్తరణకు ప్రతిపాదించినప్పటి నుంచి సమస్యలు మొదలయ్యాయని ఆయన తెలియజేశారు. ప్లాంటు సమస్యల్లో ఉండడం, నష్టాల బాట పట్టడంతో ఈ కర్మాగారని ప్రైవేటుపరం చేయాలని ఆలోచన గతంలో వచ్చిన మాట వాస్తవమేనని అన్నారు. అయితే తాను జూలైలో ప్లాంట్ సందర్శించినప్పుడు, దీనిని ప్రైవేటుపరం చేయకూడదని, ఈ కర్మాగారాన్ని మళ్లీ నిలబెట్టుకోవాలన్న ఆలోచనకు వచ్చామని కుమారస్వామి స్పష్టం చేశారు. ఈ అంశాన్ని ప్రధాని, ఆర్థిక మంత్రితో చర్చించానని, ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరం చేయొద్దు అంటూ పలుసార్లు చేసిన విజ్ఞప్తులను కూడా పరిగణలోకి తీసుకుందామని మంత్రి వెల్లడించారు. తన విశాఖపట్నంలో భాగంగా స్టీల్ ప్లాంట్ కార్మికులతో మాట్లాడానని, ప్లాంట్ ను ఉన్నతంగా నిర్ణయానికి వచ్చామని కుమారస్వామి వివరించారు. ఆంధ్ర ప్రజల మనోభావాలకు అనుగుణంగా కార్మికుల కోరికలకు అనుగుణంగా నడుచుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి ఉక్కు యాజమాన్యంతో మాట్లాడేందుకు విశాఖ వచ్చామని చెప్పారు. కేంద్రం ఇచ్చిన నిధులతో ప్లాంట్‌ను ఏ విధంగా ముందుకు తీసుకు వెళ్లాలి అన్న అంశాన్ని చర్చిస్తున్నామని తెలిపారు. ఇక్కడ ఉన్న పరిస్థితిని ప్రధానికి వివరిస్తామని చెప్పారు. 2030 నాటికి స్టీల్ ఉత్పత్తిని 2000 టన్నులకు తీసుకు వెళ్లాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక పర్యాయాలు ఢిల్లీ వచ్చి ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి తో చర్చలు జరిపారని, అందువలన ప్లాంట్ కు మంచి జరిగిందని శ్రీనివాస వర్మ తెలిపారు.

## బాపూజీ నివాళి సభలో చప్పట్లు కొట్టిన బీహార్ సీఎం

**పాట్నా, జనవరి 30:** మహాత్మాగాంధీ వర్ధంతి సభలో పూజ్యబాపూజీకి నివాళులర్పించిన అనంతరం బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ చప్పట్లు కొట్టడం అందరినీ ఆశ్చర్యపరిచింది. గురువారం ఆయన నివాళులు అర్పించిన వెంటనే చపట్లు చరిచారు. అంతలోనే తన తప్పును తెలుసుకుని చప్పట్లను నిలిపివేసారు. పాట్నాలోని గాంధీ మైదాన్‌లో బాపూజీకి ఘననివాళులర్పించే కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ సిఎం నితీష్‌కుమార్ బాపూజీకి నివాళులర్పించి అందరిలోను ఒక్కసారిగా చప్పట్లు కొట్టడంతో పక్కనున్నవారు విస్తుపోయారు. అసలు సందర్భం ఏమిటి? నితీష్ చప్పట్లు కొట్టడం ఏమిటి అన్న అంశాన్ని అందరూ చర్చించుకుంటున్నారు. అసెంబ్లీ స్పీకర్ నందకిశోర్‌యాదవ్ ఆయన పక్కనే నిలుచుని ఉండటంతో చప్పట్లు ఆపేయాలని సంకేతాలివ్వడంతో నితీష్ తన తప్పు తెలుసుకుని చప్పట్లు నిలిపివేసారు. నితీష్‌కుమార్ ఇలా తప్పులుచేసి హెడ్‌లైన్లలోకి రావడం కొత్తేమీ కాదు. ఎన్డీయే కూటమికోసం 2024 లోక్‌సభ ఎన్నికల్లోప్రచారంచేస్తూ ఎన్డీయేకు లోక్‌సభలో 4000 సీట్లకుపైగా వస్తాయని ప్రకటించారు. లోక్‌సభ సీట్ల కంటే ఎన్నోరెట్లు సంఖ్యను చెపుతూ ఆయన ప్రకటన చేయడాన్ని అందరూ నోరెళ్లబెట్టారు. ఆయన విడియోలను అప్పట్లో ఆర్జేడీ నాయకులు రాష్ట్రమంతటా వైరల్‌చేసారు.

**ఢిల్లీలోనూ మహాత్మకు ఘననివాళులు**

జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలనాయకులు,అధికార పార్టీలనేతలు ఘననివాళులర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానిమోదీతోపాటు విపక్ష నాయకులు రాహుల్‌గాంధీ, ఖర్గే, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌లు మహాత్మాకు నివాళి అర్పించినవారిలో ఉన్నారు. ప్రధానిమోడీ ఈ సందర్భంగా బాపూజీ అభివృద్ధిచెందిన భారతావనికి స్ఫూర్తిప్రదాతగా నిలిచారన్నారు. అహింసావాదం, సత్యమేవ జయత్ నినాదాన్ని ప్రపంచ వ్యాప్తంచేసారన్నారు. రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్; ఇతర మంత్రులు మనోహార్‌లాల్ ఖట్టర్, కూడా బాపూజీకి నివాళులర్పించారు.

## మూడున్నర దశాబ్దాల పోలీసు జీవితాన్ని సంతృప్తికరంగా ముగిస్తున్నా

### నేడు పదవి విరమణ చేయనున్న డిజిపి తిరుమలరావు



**విజయవాడ జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలీసు సర్వీసును తానెంతో సంతృప్తి ముగిస్తున్నానని ఆంధ్రప్రదేశ్ డిజిపి ద్వారకా తిరుమల రావు అన్నారు. సీహెచ్ ద్వారకా తిరుమల రావు శుక్రవారం పదవి విరమణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్త డిజిపిగా హరీష్ కుమార్ గుప్తా నియమితులయ్యారు. ఇప్పటి వరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్‌గా ఆయన విధులు నిర్వహించారు. ఇక, ఈ రోజు మీడియాతో మాట్లాడిన డిజిపి ద్వారక తిరుమల రావు ఏడు నెలలుగా డిజిపిగా పని చేస్తున్నాను. 35 ఏళ్లుగా పోలీస్ సేవలు సంతృప్తికరంగా అందించాను అనే తృప్తి ఉందన్నారు. చాలా సంతోషంగా పదవి విరమణ చేయబోతున్నానే. ఎపిలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి. సైబర్ క్రైమ్ తప్ప మిగతా వాటిలో నిందితులను గుర్తిస్తున్నామన్నారు.. సైబర్ క్రైమ్ తప్ప అన్నీ కంట్రోల్‌లో ఉన్నాయని స్పష్టం చేశారు.
కచ్చితంగా ఎపి పోలీసు ఈ విషయంలోను విజయం సాధిస్తుందనే తాను అభిప్రాయపడుతున్నానన్నారు. వరదల సమ యంలో కూడా పోలీసులు మెరుగైన సేవలు అందించారని అభినందించారు.రాష్ట్రంలో పోలీసు వ్యవస్థలో టెక్నాలజీని అంది పుచ్చుకుని ముందుకు వెళ్తున్నామన్నారు. నేరాల రేటు తగ్గింది. మహిళలు చిన్నారులపై జరిగే నేరాలు 9.5 శాతం తగ్గాయన్నారు. రోడ్డు సేఫ్టీ పై ప్రత్యేక దృష్టి పెట్టడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయి. సిసి కెమెరాలను ప్రజల భాగస్వామ్యంతో కలిసి ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటి వరకు 25 వేల కెమెరాలు ఏర్పాటు చేశాం. మార్చి 31వ తేదీ నాటికి లక్ష కెమెరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు. డ్రోన్స్ ను కూడా దాతల సాయంతో అన్ని చోట్లా అందుబాటులోకి తెచ్చే యత్నం చేస్తున్నాం అన్నారు.

## మెట్రోరైలు ప్రాజెక్టు భూసేకరణకు ఆదేశం

>> ఇచ్చిన ఆదేశాల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది.. నిజానికి మెట్రో రైలు ప్రాజెక్టుల తొలి దశ పనులకు గత డిసెంబర్‌లో జరిగిన కేబినెట్ భేటీలో ఆమోదం తెలిపింది. రెండుచోట్లా కలిపి తొలిదశ పనులకు రూ.11,009 కోట్లు అవసరమని అంచనా వేశారు. డిపిఆర్‌లను కేంద్రప్రభుత్వ ఆమోదం కోసం పంపారు. వీటికి 100 శాతం నిధులు ఇవ్వాలని సిఎం చంద్రబాబు కేంద్రా నికి లేఖ రాశారు. ఈ లోగా భూసేకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇటీవలే విశాఖ, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల తొలిదశ డిపిఆర్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. విశాఖలో మొదటి దశలో రూ.11,498 కోట్ల అంచనా వ్యయంతో 46 కిలోమీటర్ల మేర 3 కారిడార్లను నిర్మించనున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు 34 కిలోమీటర్లు ఒకటో కారిడార్, గురుద్వార నుంచి పాత పోస్టాఫీస్ వరకు 5 కిలోమీటర్లు 2వ కారిడార్, తాడిచెట్లపాలెం నుంచి చినవాల్తేర్ వరకు 6 కిలోమీటర్లు 3వ కారిడార్ నిర్మిస్తారు. రెండో దశలో కొమ్మాది నుంచి భోగాపురం వరకు 30 కిలోమీటర్లు మరో కారిడార్ నిర్మించనున్నారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టును రెండు దశలుగా చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలి దశలో రెండు కారిడార్‌లు, రెండో దశలో మరో కారిడార్ నిర్మాణం చేపట్టేలా ప్రణాళికలు రూపొందించింది. మొదటి దశలో కారిడార్ 1ఏగా గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకూ, కారిడార్ 1బిగా పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకూ చేపట్టనున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 31-01-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
శుక్ల విదియ మ.1.59
శతభిష తె.4.13
వర్జ్యం మ.12.33-2.02
దు.ఉ.9.04-9.49, 2) మ.12.52-1.37
శుభసమయం : ఉ.7.00-8.00, సా.5.00-5.50
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** అనారోగ్యం, బంధువులతో విరోధాలు ఏర్పడి చికాకులు పెడతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృషభం :** వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు ఏర్పడిన అధిగమించి ముందుకు సాగతారు. ధనలాభం.

**మిథునం:** పనులు వాయిదా పడుతాయి. ఆకస్మిక ప్రయాణాలలో లాభాలు పొందుతారు. నూతన పరిచయాలు.

**కర్కాటకం :** ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. కొత్త పనులు చేపడతారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**సింహం:** దూర ప్రాంతాలనుంచి ఆహ్వానాలు అందుతాయి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కన్య :** పారిశ్రామిక, రాజకీయ వర్గాలలో వారికి సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**తుల :** ఉద్యోగాలలో పురోగతి సాధిస్తారు, మానసిక ప్రశాంతత పొందుతారు. నూతన వస్తు, వస్త్రాల కొనుగోలు.

**వృశ్చికం:** కొత్త మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. విలువైన వస్తువులు కొంటారు, వాహన యోగం.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకొంటారు. ఆరోగ్య భంగం. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**మకరం:** కీలక నిర్ణయాలలో జాప్యం జరిగిన నిదానంగా తీసుకొంటారు. దైవదర్శనాలు ప్రయాణాలు.

**కుంభం:** కుటుంబ బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు. వస్తుసేకరణ, సంఘంలో గౌరవం పెరుగుతుంది.

**మీనం:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైన అస్థిగమిస్తారు. ధన వ్యయం. జీవిత భాగస్వామి సాయం అందిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోలి, హైదరాబాద్

31-01Pg3exHMNWJQE.qxd:31-01Pg3exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1



# పుంగనూరు ఓటర్ల కన్నా పెద్దిరెడ్డి పాపాల లిస్టే ఎక్కువ

## - శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్‌విప్ పంచుమర్తి అనురాధ

**విజయవాడ జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవినీతికి అంతంలేకుండా వ్యవహరించారని ఏపీ శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ విమర్శించారు. ఆయన అవినీతి వ్యవహారాలపై ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విజయవాడలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత అవినీతిపరుడు జగన్ అయితే ఆయన్ను మించిన వ్యక్తి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని పుంగనూరు ఓటర్ల లిస్టు కన్నా పెద్దిరెడ్డి అవినీతి, పాపాల లిస్టే ఎక్కువగా ఉందని వ్యాఖ్యానించారు. ఆయన పగలు పూజలు రాత్రంతా దోపిడీలు చేస్తుంటారని ఆరోపించారు. పెద్దిరెడ్డి అవినీతి సామ్రాజ్యం మండల స్థాయం నుంచి కేంద్రం వరకు పాకిందన్నారు. శివశక్తి పాల డైయిరీ ద్వారా రైతుల రక్తాన్ని పీల్చుతున్నారన్నారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలంలో అస్సైన్డ్ భూములు పుంగునూరు మండలం రాగానిపల్లెలో భూములు కొట్టేయలేదా అని ప్రశ్నించారు. రేణిగుంట పరిధిలోని 20 ఎకరాల ప్రభుత్వ భూమి పెద్దిరెడ్డి భార్య పేరున ఎలా వచ్చిందని అనురాధ నిలదీశారు.

# ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు యథాతథం

## - ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యలో సంస్కరణలపై వచ్చిన ప్రజాభిప్రాయాల ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు యథాతథంగా నిర్వహించాలనే నిశ్చయానికి వచ్చింది. జాతీయ విద్య పరిశోధన, శిక్షణ మండలి(ఎన్‌సీఈఆర్టీ) సిలబస్ అమలు, పరీక్షల నిర్వహణ, అంతర్గత మార్కుల విధానం లాంటి పలు ప్రతిపాదనలను ఇటీవల ఇంటర్మీడియట్ విద్యామండలి ఇటీవల ప్రకటించింది. ఈ ప్రతిపాదనలపై ఈ నెల 26 వరకు సలహాలు, సూచనలు స్వీకరించింది. ఈ సూచనల మేరకు ఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు యథాతథంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పరీక్షలు నిర్వహించకపోతే విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టరని, అభ్యసన సామర్థ్యాలు తగ్గిపోతాయని లాంటి పలు సూచనలు వచ్చాయి. అంతర్గత మార్కుల విధానం ప్రతిపాదనలను విరమించుకోనుంది. ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమలు చేస్తూ ప్రస్తుతం ఉన్న విధానంలోనే ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించనున్నారు. గణితంలో ఏ, బీ పేపర్లు ఉండవు. రెండింటిని కలిపి ఒకే పేపర్‌గా ఇస్తారు. వృక్ష, జంతు శాస్త్రాలు కలిపి జీవశాస్త్రంగా ఒకే పేపర్ ఉంటుంది. రెండు భాష సబ్జెక్టుల్లో ఇంగ్లిష్ తప్పనిసరిగా ఉంటుంది. మరో భాష సబ్జెక్టును విద్యార్థులు ఐచ్ఛికంగా ఎంపిక చేసుకోవచ్చు. వీటిపై త్వరలో ఇంటర్మీడియట్ విద్యామండలి సమావేశం నిర్వహించి తీర్మానాలు చేయనున్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబుతో మెటా ఇండియా ప్రతినిధుల భేటీ



ముఖ్యమంత్రి తో మెటా ఇండియా పాధ్యక్షురాలు సంధ్య దేవనాథన్, డైరెక్టర్ రవి గార్గ్, మెటా స్ట్రాటజిక్ ప్రోగ్రామ్స్ పార్టనర్‌షిప్స్ దివ్య కెమనీ వధేరా ఐటీ, విద్యాశాఖా మంత్రి లోకేష్

**విజయవాడ.జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మెటా ఇండియా ఉపాధ్యక్షురాలు సంధ్య దేవనాథన్, డైరెక్టర్ రవి గార్గ్, మెటా స్ట్రాటజిక్ ప్రోగ్రామ్స్ పార్టనర్ షిప్స్ దివ్య కెమనీ వధేరా ఐటీ, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్‌తో కలిసి సమావేశమయ్యారు. రాష్ట్రం లో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు గురువారం ప్రారంభమైన నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబును వారు మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని సీఎం చంద్రబాబు నాయుడు సముచిత రీతిన సత్కరించారు. దేశంలో తొలిసారిగా ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందించిన మెటా ఇండియా సీఎం చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. మంచి పౌరసేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# భవిష్యత్ బిజినెస్ లీడర్లను తయారు చేయడమే సీడ్ యాప్ లక్ష్యం

## - చైర్మన్, రాష్ట్ర ఉపాధి కల్పన వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ గుణపాటి దీపక్ రెడ్డి

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం నుంచి భవిష్యత్తు బిజినెస్ లీడర్లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా సీడ్ యాప్ పనిచేస్తుందని అందుకు ఐఎస్బీ తో ఒప్పందం కూడా చేసుకున్నామని ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ చైర్మన్ దీపక్ రెడ్డి తెలిపారు.. ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లో గల సీడ్ యాప్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ దీపక్ రెడ్డి మాట్లాడుతూ ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌తో కొన్ని కోర్సులకు ఎంవోయూ చేసుకోవడంలో ముఖ్యమైన ఉద్దేశ్యం వన్ ఫ్యామిలీవన్ ఎంటర్ ప్రెన్యూర్ నినాదమే అని అన్నారు. అదేవిధంగా సెంచూరియన్ యూనివర్శిటీతో ఒప్పందం చేసుకున్నామని, దీనివల్ల 40 శాతం ట్రైనింగ్ పూర్తి చేసిన వారికి స్వయం ఉపాధిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ లో రానున్న మూడు సంవత్సరాల్లో 22 వేల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. సీడ్ యాప్ ఒక నోడల్ ఏజెన్సీగా ఉండేలా, ముఖ్యమంత్రి డైరెక్షన్స్ లో పనిచేస్తుందన్నారు. యువతకు శిక్షణ ఇచ్చి, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ద్వారా క్షేత్ర స్థాయిలో యువతకు అవకాశాలు కల్పిస్తామన్నారు. మంత్రి లోకేష్ మార్గనిర్దేశంలో మేం డైనమిక్ గా పని చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు 6 ఇండస్ట్రియల్ పాలసీలు ఈ ఆరు నెలల్లోనే ప్రకటించామన్నారు. ప్రజల సౌకర్యం కోసం మన మిత్ర అనే యాప్ ద్వారా 166 సర్వీసులు అందుబాటులో ఉండేలా వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చమని, దీన్ని 520 సర్వీసులకు తీసుకెళ్లతామన్నారు. స్వర్ణాంధ్ర 2047 విడుదల చేయడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 347 లక్షల కోట్లకు పెంచేందుకు, తలసరి ఆదాయాన్ని 58 లక్షలకు పెంచేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు. ఏపీని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దేలా పని చేయాలని ముఖ్యమంత్రి చెప్పారని, 20 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు ధ్యేయంగా పెట్టుకున్నారని అందులో సీడ్ యాప్ కూడా భాగస్వామి అయ్యిందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ళు రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందన్నారు. ఏపీ ఫిజికల్ హెల్త్ ఇండెక్స్ 17 వ స్థానానికి దిగజారిందని, చివరన పంజాబ్ రాష్ట్రం



సీడ్ యాప్. ఐఎస్బీ తో ఒప్పంద దృశ్యం

మాత్రమే ఉండగా, ఆ రాష్ట్రం పైన మన రాష్ట్రం ఉండటం దురదృష్టకరమన్నారు. ఐఎస్బీ ప్రతినిధి డాక్టర్. చందన్ చౌదరి మాట్లాడుతూ మాన్యుఫాక్చరింగ్ రంగంలో లీడర్స్ ను తయారు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఉద్యోగ సృష్టి ఎగుమతిని పెంచడానికి మనం తయారీ రంగం వృద్ధిని పెంచాలన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం తయారీ రంగంలో వేగవంతమైన వృద్ధిని ప్రదర్శించడం, ఉద్యోగాలను సృష్టించడం సరికొత్త విధానం.

# రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ

## - ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం - వాయిదాల్లో ఫీజుల చెల్లింపు, 150 గజాల వరకూ ఉచితం

**విజయవాడ,జనవరి30,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లో అభ్యంతరం లేని గవర్నమెంటు భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం విధివిధానాలు ఖరారు చేసింది. ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పేరిట ఆక్రమించుకున్న భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేసింది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి నిబంధనలు జారీ చేసింది. ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణకు సంబంధించి గతంలో జారీ చేసిన ఉత్తర్వులన్నింటిని పక్కన పెడుతూ జీవో నెంబర్ 30ని జారీ చేసింది. 2019 అక్టోబర్ 15 తేదీని కట్ ఆఫ్ డేట్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తేదీ కంటే ముందు ఆక్రమిత స్థలాల్లో నివాసం ఉంటేనే క్రమబద్ధీకరణ దరఖాస్తు చేసేందుకు అవకాశం కల్పించింది. మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, లే అవుట్ స్థలాలు, కాలువలు, నదీ ప్రవాహ గట్లు, ఇతర జలవనరులకు సంబంధించిన స్థలాల్లో క్రమబద్ధీకరణ సాధ్యం కాదని స్పష్టం చేసింది. ఖాళీ స్థలాలు, వాటిలో తాత్కాలిక ఇళ్లు కట్టుకున్నా క్రమబద్ధీకరణకు అనర్హులని పేర్కొంటూ మార్గదర్శకాలు జారీ చేసింది. 150 గజాల వరకూ ఉచితంగానే క్రమబద్ధీకరణ చేయనున్నట్టు వెల్లడించింది. 301 గజాల కంటే ఎక్కువ భూమి ఆక్రమణలో ఉంటే సాధారణ రిజిస్ట్రేషన్ విలువతోనే క్రమబద్ధీకరణ చేసేందుకు అవకాశం కల్పిస్తూ.. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలు (బీపీఎల్) ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఇళ్లు, గుడిసెలు వేసుకొని ఉంటే అందులో 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. పేదలు కాని వారు ఉన్నా 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. దీనికోసం ఈ ఏడాది డి సెంబరు 31 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలి. వీటిపై గ్రామ వీఆర్వో, వార్డు అధికారులు విచారణ జరిపి ఆయా ప్రాంతాలను బట్టి తహసిల్దార్, ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్లకు నివేదికలు ఇస్తారు. వాటిని సబ్ డివిజనల్ కమిటీలో చర్చించి ఆమోదిస్తారు. ఆ తర్వాత లబ్ధిదారుల ఎంపికపై ఆదేశాలు ఇస్తారు. వాటి ఆధారంగా తహసిల్దార్ కన్వేయెన్స్ డీడ్‌ల రూపంలో క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఇస్తారు. రెండేళ్ల తర్వాత లబ్ధిదారులకు ఆ భూములపై శాశ్వత హక్కులు ఇస్తారు. ఇదిలాఉండగా, గతంలో జగన్ సర్కారు వద్ద దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నవారు, అసలు దరఖాస్తు చేసుకోనివారు కూడా ఇప్పుడు తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చునని రె వెన్యూశాఖ మార్గదర్శకాల్లో పేర్కొంది.

# రైల్ భవన్‌పై త్రివర్ణ పతాకం!

## - రైల్వే ఎన్నికల ఫలితాల తుది జాబితా వెల్లడి - 08 రైల్వే జోన్‌లలో ఎన్ఎఫ్ఐఆర్ విజయబావుట

**గుంతకల్లు రైల్వే,జనవరి 30,ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా అత్యధిక కార్మికులు ఉన్న రైల్వే శాఖలో జరిగిన రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో ఈ దఫా కార్మిక లోకం నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమెన్(ఎన్ఎఫ్ఐఆర్)వైపు మొగ్గు చూపింది. అత్యధికంగా 08రైల్వే జోన్‌లలో విజయం సాధించి మొదటి స్థానంలో నిలవగా అఖిల భారత రైల్వే కార్మిక సమాఖ్య (ఎఐఆర్ఎఫ్)07రైల్వే జోన్‌లలో గెలుపొంది రెండో స్థానంలో నిలిచింది. అలాగే ఈ ఎన్నికలలో ఈస్ట్ సెంట్రల్ రైల్వేఎంప్లాయిస్ యూనియన్, ఈశాన్య రైల్వే మజ్దూర్ కాంగ్రెస్, సిఎల్‌డబ్ల్యూ ట్రేడ్ యూనియన్, ఆర్‌సిఎఫ్ ఎంప్లాయిస్ యూనియన్‌లు చెరో ఒక్కొక్క రైల్వే జోన్‌లలో గెలుపొందాయి. డిసెంబరు 4-6వ తేదీల్లో జరిగిన రహస్య బ్యాలెట్ ఎన్నికలు-3-2024 ఫలితాల తుది జాబితాను రహస్య బ్యాలెట్ ఎన్నికల కమిటీ చైర్మన్ రాజీవ్ కిశోర్ సభ్యులు అలోక్ కుమార్, రాజీవ్‌గాంధీలు విడుదల చేశారు. ఆయా రైల్వే జోన్‌లలో పోటీ చేసి నిర్ణీత ఓట్ల శాతంతో గుర్తింపును చేజిక్కించుకున్న కార్మిక సంఘాలు, వాటి వివరాలు ఇలా వున్నాయి.

**ఎన్ఎఫ్ఐఆర్ విజయం సాధించిన రైల్వే జోన్‌లు :** సెంట్రల్ రైల్వే-45.76శాతం ఓట్లను సాధించగా, ఈస్ట్ కోస్ట్ రైల్వే-47.62శాతం, నార్త్ సెంట్రల్ రైల్వే-38.92శాతం, ఈశాన్య రైల్వే-52.62శాతం, నార్త్ వెస్ట్రన్ రైల్వే-38.53శాతం, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే-28.61శాతం, పశ్చిమ రైల్వే-37. 68శాతం, పశ్చిమ మధ్య రైల్వే-40.01శాతం ఓట్లను సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

**ఎఐఆర్ఎఫ్‌కు దక్కిన రైల్వే జోన్‌లు :-** ఈస్ట్రన్ రైల్వే-42.07శాతం, నార్దర్న్ రైల్వే-46.11శాతం, సదరన్ రైల్వే-38.20శాతం, దక్షిణ మధ్య రైల్వే-47.46శాతం, ఆగ్నేయ రైల్వే-37.51 శాతం, నైరుతి రైల్వే-41.77శాతం, మెట్రో రైల్వే-36.23శాతం ఓట్ల శాతంతో రెండో స్థానంలో నిలిచింది. ఇక ఈస్ట్ సెంట్రల్ రైల్వ జోన్‌లో ఎంప్లాయిస్ యూనియన్‌కు 34.14శాతం ఓట్లు లభించగా, ఈశాన్య రైల్వే జోన్‌లో ఎన్ఇఆర్ ఎంసికు 46.33శాతం, చిత్తరంజన్ లోకో మోటీవ్ వర్క్స్‌లో సిఎల్‌డబ్ల్యులేబర్ యూనియన్‌కు 43.28శాతం, రైల్వే కోచ్ ఫ్యాక్టరీలో ఆర్‌సిఎఫ్ ఎంప్లాయిస్ యూనియన్‌కు 43.81శాతం ఓట్లతో చెరో ఒక్కోక్క రైల్వే జోన్‌లలో గెలుపొంది తమ తమ అధిక్యతను చాటి చెప్పాయి.

# పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలు త్వరలో బయటికి వస్తాయి

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి, జనవరి 30 :** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసిన అన్యాయాలు అక్రమాలు త్వరలో బయటకు తీసి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల అరాచక పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఈ 7 నెలల కాలంలోనే ప్రజలు సుఖసంతోషాలతో కాలం గడుపుతున్నారన్నారు. ప్రజలు మాపై చూపిన నమ్మకాన్ని తప్పక నెరవేరుస్తామని గతంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేయడం జరుగుతుందన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గత ఐదు సంవత్సరాలలో పుంగనూరు నియోజకవర్గ ప్రజలనే మోసం చేసి వారి భూములను దోచుకోవడం జరిగిందన్నారు. మీ నియోజకవర్గ ప్రజలు నాలుగైదు సార్లు ఎమ్మెల్యేగా మీ కుమారుడిని ఎంపీగా గెలిపించారని అయినా వారి మీద ఎలాంటి దయాదాక్షయాలు లేకుండా వారికి ఎంతో అన్యాయం చేశారన్నారు. మీ నియోజకవర్గంలో గతంలో పాడి రైతులు లీటరు పాలు 25 రూపాయలకు అమ్ముకుని బ్రతికేవారని అలాంటి వారిని బెదిరించి కేవలం 18 రూపాయలకే వారి దగ్గర పాలు కొనుగోలు చేసి వారి కడుపు కొట్టింది నీవు కాదా! రాయలసీమలో ముఖ్యంగా చిత్తూరు మదనపల్లె ప్రాంతాల్లో ఉన్న మామిడి రైతుల పంటలను దోచుకుని కిలో 13 రూపాయలకు అమ్మే మామిడికాయలను కేవలం 8 రూపాయలకే కొనుగోలు చేసి మామిడి రైతుల కడుపు కొట్టలేదా! అంటూ ప్రశ్నించారు.

# మహాత్ముడికి వైఎస్ జగన్ నివాళి

**విజయవాడ జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి:** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భాఇన్న పురస్కరించుకుని ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోషల్ మీడియా వేదికగా నివాళులర్పించారు. ఈ మేరకు ఎక్స్ ఖాతాలో ఆయన పోస్ట్ చేశారు. జాతిపిత మహాత్మాగాంధీ వారి వర్ధంతి సందర్భంగా నివాళులు. అహింస వాదంతో ఏమైనా సాధించవచ్చని దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చి చూపించిన మహనీయుడు ఆయన. గాంధీ సిద్ధాంతాలు, ఆయన చూపిన మార్గం నేటి యువతకు ఆదర్శనీయం. సత్యమేవ జయతే అని సందేశం ఉంచారాయన అంటూ ట్వీట్‌లో జగన్ పేర్కొన్నారు.

# తిరుమలలో శిలాతోరణం వద్ద చిరుత సంచారం

## - సర్వదర్శన క్యూలైన్ వద్ద భయంభయంగా భక్తులు

**తిరుమల,జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఔటర్‌రింగురోడ్డులో శిలాతోరణం వెళ్ళే మార్గంలో సర్వదర్శనం క్యూలైన్ సమీపంలో చిరుతపులి గురువారం రాత్రి సంచరించింది. ఏకంగా క్యూలైన్‌కు పక్కనే ఓ బండపై కూర్చుని ఉండటంతో గమనించిన సిబ్బంది భయంతో పరుగులుతీశారు. ఏకంగా శిలాతోరణం ప్రాంతంలో చిరుతపులి రావడంతో సామాన్యభక్తులు లేకపోవడంతో పెద్దప్రమాదం తప్పింది. సాధారణంగా ఈ ప్రాంతంలో చీకటిపడితే భక్తుల సంచారం కూడా పెద్దగా ఉండదు, రద్దీ ఎక్కువైతే క్యూలైన్‌లు ఔటర్‌రింగురోడ్డు వరకు విస్తరిస్తాయి. మరీ అడవిని వదలి జనావాసాల్లోకి వచ్చిన చిరుతను బందించాలని భక్తులు కోరుతున్నారు.

# తిరుమల సమాచారం

## ఫిబ్రవరి 4న రథసప్తమి వేడుకలు

### - ఒకేరోజు సప్తవాహనాలపై ఊరేగనున్న శ్రీవారు
### - ఫిబ్రవరి 3నుండి 5వరకు సర్వదర్శన టైమ్‌స్లాట్ రద్దు

**తిరుమల,జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం సప్తమితిథి ఫిబ్రవరి 4వతేదీ మంగళవారం సూర్యజయంతి(రథసప్తమి) వేడుకలు అంగరంగవైభవంగా జరగనున్నాయి. ఉదయం 5.30గంటల నుండి రాత్రి 9గంటల వరకు ఒకేరోజు ఏడువాహనాలపై ఏడుకొండలస్వామి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు. ఆరోజు ఆలయంలో జరిగే అన్ని ఆర్జితసేవలు, ప్రత్యేకదర్శనాలతోబాటు సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు కూడా టిటిడి రద్దుచేసింది. భక్తులను వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్ ద్వారా అనుమతించి దర్శనం కల్పించనున్నారు. రథసప్తమి పర్వదినం ఏర్పాట్లు, భక్తులకు సౌకర్యాలు, భద్రత అంశాలపై టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, విజిలెన్స్, పోలీసు విభాగాల అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు, జర్మన్‌షెడ్లను ఏర్పాటుచేశారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరాయంగా భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ, కాఫీ, పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులను సమాయత్తం చేస్తున్నారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. అదనపు పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఆ రోజు భక్తులకు ఉదయం నుండిరాత్రి వరకు చలికి, ఎండకు ఇబ్బందులు కలగకుండా మాఢవీధుల్లో అవసరమైన ప్రాంతాల్లో అదనపు ఏర్పాట్లు చేశారు. మంగళవారం అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు, బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేశారు. ఫిబ్రవరి 3వతేదీ నుండి 5వరకు తిరుపతిలోని కౌంటర్లలో ఆఫ్‌లైన్‌లో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్ల జారీని నిలుపుదలచేశారు. 4వతేదీ ఉదయం 5.30గంటలకు తొలివాహనంగా సూర్యప్రభవాహనం మొదలై ఉదయం 8గంటల వరకు మాఢవీధుల్లో ఊరేగనుంది. ఉదయం 9గంటల నుండి 10గంటల వరకు చిన్నశేషవాహనం, ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు గరుడ వాహనం, మధ్యాహ్నం 1నుండి 2గంటల వరకు హనుమంతవాహనం, మధ్యాహ్నం 2గంటల నుండి 3గంటల వరకు చక్ర స్నానమహోత్సవం, సాయంత్రం 4గంటల నుండి 5గంటల వరకు కల్పవృక్షవాహనం, సాయంత్రం 6గంటల నుండి 7గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8గంటల నుండి 9గంటల వరకు చంద్రప్రభ వాహనసేవలు నిర్వహిస్తారు.

## ఎస్వీసర్వశ్రేయాస్ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం

**తిరుమల,జనవరి 30ప్రభాత వార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడి నిర్వహిస్తున్న పథకాలు, ట్రస్ట్‌లలో భాగంగా దాతలు అన్ని పథకాలకు విరాళాలందిస్తున్నారు. తాజాగా గురువారం ఎస్వీ సర్వశ్రేయాస్ ట్రస్ట్‌కు బ్లిస్‌హోటల్స్ గ్రూప్ చైర్మన్ ఎం.సూర్యనారాయణరెడ్డి దంపతులు 10,00,116రూపాయలు విరాళాల



చెక్కును టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

## సర్వభూపాలవాహనం ప్రయోగాత్మక పరిశీలన

**తిరుమల,జనవరి 30ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న మంగళవారం రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని ఏడువాహనాలపై దేవదేవుడు ఊరేగనున్న నేపథ్యంలో ముందస్తుగా సర్వభూపావాహనం ప్రయోగాత్మక పరిశీలన చేశారు. గురువారం మధ్యాహ్నం ఈ వాహనం పటిష్టతను పరిశీలించేందుకు టిటిడి అధికారులు ట్రయల్‌రన్‌ను నిర్వహించారు. శ్రీవారి ఉత్సవమూర్తి మలయప్పస్వామి విహరించే అన్ని వాహనాల్లోకంటే సర్వభూపాలవాహనం బరువుగా ఉంటుంది. ఈ వాహనసేవ సమయంలో వాహనమోతదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కూడా అధికారులు పరిశీలించారు.

## శ్రీవారి తోమాల సేవలో కేంద్రమంత్రి కుమారస్వామి

**తిరుమల,జనవరి 30ప్రభాతవార్త ప్రతినిధి:** కలి యుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం వేకువజామున కేంద్ర మంత్రి కుమారస్వామి కుటుంబంతో కలసి తోమాలసేవలో పాల్గొన్నారు. వేకువజామున ఆలయం వద్దకు విచ్చేసిన కేంద్ర మంత్రికి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి,



ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులుశ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. కేంద్రమంత్రితో బాటు టిటిడి మాజీ బోర్డుసభ్యుడు ఓవి రమణ ఉన్నారు.

## నేడు టిటిడి పాలకమండలి సమావేశం

### - ప్రయాగ్‌రాజ్‌లో డిప్యూటేషన్ విధుల్లో ఉద్యోగి అదృశ్యంపై ఆందోళన

**తిరుమల,జనవరి 30ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమలలో పెరుగుతున్న భక్తుల రద్దీకి తగ్గట్లు సౌకర్యాలు కల్పించడం, త్వరితగతిన దర్శనం ఏర్పాట్లు, ఏఐ విధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై శుక్రవారం ఉదయం టిటిడి పాలకమండలి సమావేశం కీలకంగా చర్చించనుంది. టిటిడి ఛైర్మన్ బిఆం నాయుడు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అంతేగాక ఫిబ్రవరి 4వతేదీ రథసప్తమి పర్వదినం



సందర్భంగా భక్తుల సౌకర్యాలు, రద్దీ నియంత్రణ, బోర్డు సభ్యులు సేవలందించడం, అధికారులతో సమన్వయంగా వ్యవహరించడం, పాత కాటేజీలను పడగొట్టి కొత్తవి నిర్మాణం చేయడం, నెయ్యి సరఫరా, కాంట్రాక్టు ఉద్యోగుల నియామకం పలు అంశాలు చర్చకు రానున్నాయి. సాధారణంగా ప్రతి మూడునెలలకోసారి జరగాల్సిన పాలకమండలి సమావేశాన్ని ఛైర్మన్లు, కొందరు బోర్డు సభ్యులు తమకు అనుకూలంగా మలచుకుని ఇష్టానుసారంగా జరిపిస్తున్నారనే విమర్శలు కూడా టిటిడి వర్గాల్లోవినిపిస్తున్నాయి. కాగా ఉత్తరప్రదేశ్ ప్రయోగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా వేడుకల్లో టిటిడి అక్కడ శ్రీవారి నమూనా ఆలయం నిర్మించి ఉత్తరాదిభక్తులకు దర్శనం చేయిస్తోంది. ఆ ఆలయంలో తిరుమల తరహాలు నిత్యకైంకర్యాలు, నిత్య పూజలు జరిపించి భక్తులకు శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. ఇందుకోసం తిరుమల, తిరుపతి నుండి 200మంది పలు విభాగాల ఉద్యోగులను, అర్చకులను డిప్యూటేషన్‌పై ప్రయోగరాజ్‌కు పంపారు. రెండురోజుల క్రిందట జరిగిన మహాతొక్కిసలాటలో 30మంది వరకు యాత్రికులు చనిపోయారు.

ఈ నేపథ్యంలో డిప్యూటేషన్ విధులకు వెళ్ళిన టిటిడి ఉద్యోగి దీవేటి సుబ్రమణ్యం బుధవారం సాయంత్రం నుండి కనిపించడం లేదని తిరుపతిలోని టిటిడి అధికారులకు సమాచారం అందింది. దీనిపై టిటిడి ఇఒ, అదనపు ఇఒలు వెంటనే స్పందించి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం, ప్రయాగరాజ్‌లోని పోలీసు అధికారులు, ఇతర టిటిడి ఉద్యోగులతో సంప్రదింపులు జరిపారు. ఆ చూకి తెలుసుకోవాలని ఆదేశాలిచ్చారు. ఉద్యోగి ఆచూకీ కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు.

వార్త

మానవుడు తన అదృష్టం వక్రించినప్పుడు మానవాతీత శక్తి ఏదో ఉందని అనుకుంటాడు. అదృష్టం బాగా ఉన్నప్పుడు అదంతా తన గొప్పతనమే అనుకుంటాడు.

-జార్జ్ శాంతాయన

# డాలర్ కలలు కల్లలు!

అలనాడు శ్వేత సౌధాధినేత ట్రంప్ పాలనను హర్షించని వారు సైతం ఈసారి ఆయనేకావాలని అమెరికన్లు అనుకున్నారు. భారత్ తదితర దేశాల వారూ కోరుకున్నారు. కానీ ట్రంప్ అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత ఈ పది రోజుల్లో తీసుకున్న నిర్ణయాలు బాగా చర్చనీయాంశమయ్యాయి. ఏరోజుకారోజు ఆయన తీసుకున్న నిర్ణయాలపై ఎడతెగని చర్చ కొనసాగుతోంది. అమెరికన్ల తొలిప్రాధాన్యత అనే లక్ష్యంతో ముందుకు సాగడం మంచిదే కానీ ఇతరత్రా కొన్ని దేశాలను, ఎంతో ఆశతో బ్రతుకు తెరువుకోసం మంచి భవిష్యత్తును ఆశించి అమెరికాకు వచ్చిన వారి ఆశలపై నీళ్లు జల్లారు. కొంతమందిలో హర్షాతిరేకాలు మరి కొంత మందికి ఆందోళన ఈసారి ప్రధానంగా ఆయన అమెరికన్లే ఫస్ట్ తొలి ప్రధానిగా అమెరికా నుండి వారిసంక్షేమం, ఉపాధి సంరక్షణ అనేదారుల్లో ముందుకు సాగుతున్నారు. ట్రంప్ అంటే ఆచితూచి అడుగులు వేసేరకం కాదు. లేడికి లేచిందే పరుగు అన్నట్లుంటుంది ఆయన వ్యవహారశైలి. తమ దేశానికి నష్టంకలిగించే విధానాలపై తక్షణ నిర్ణయాలు తీసుకోవడంలో ఇప్పుడాయన ఘనాపాటి. విదేశీ వస్తువులపై అదనపు సుంకాలు విధిస్తే దేశఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని నిపుణులు వారిస్తున్నా ఆయన ఆగడం లేదు. వివిధ దేశాల ఉత్పత్తులను అమెరికన్లు వినియోగిస్తుంటారు. వాటిపై ఇప్పుడు అధికసుంకాలు విధించేందుకు అమెరికా సిద్ధమైంది. నిన్న గాక మొన్న వలసలపై తన విశ్వరూపం చూపించారు. తన అంతరంగాన్ని బయటపెట్టారు. అమెరికాలో పౌరసత్వం లేకుండా నివసిస్తున్న వారిపై చెక్ పెట్టారు. వారిని తిప్పి వారి వారి దేశాలకు పంపించేయాలన్నది ఆయన ఆలోచన. అదే చెప్పారు కూడా. వారివల్లనే అమెరికన్లకు పనులు తగ్గాయన్నది ఆయన అభియోగం. 'జన్మతః పౌరసత్వం' ఆలోచన పర్యవసానం ఎలాఉంటుందో అంచనా వేసిన ఐఎంఎఫ్ వంటిసంస్థలు హెచ్చరిస్తూనే ఉన్నాయి. తాత్కాలికంగా అమెరికన్లు ఉపాధి అవకాశాలు పెంచుకోగలిగినా ఈ నిర్ణయం అమెరికా ఆర్థికవ్యవస్థకు ఏమాత్రం నష్టం కలిగినా ఊహించని ఉపద్రవాలు ఎదురౌతాయి. ఆదిలో ట్రంప్ నిర్ణయాలు రుచించడం లేదని ససేమిరా అన్న కొలంబియా ఇప్పుడు ట్రంప్ దారిలోకివచ్చింది. కొలంబియా ఉత్పత్తులపై టారిఫ్ విధిస్తామని హెచ్చరించడంతో అమెరికాలో ఉన్న కొలంబియా వాసుల్ని తిరిగి తమ దేశానికి రప్పించేసుకుంటామని భరోసా ఇచ్చింది. ఎవరెవరికి వలసదారుల అనుమతులున్నా శాశ్వత పౌరులు కాని వారిపై వేటుపడే విషయం సుస్పష్టం. మరోటి పారిస్ ఒప్పందంనుంచి అమెరికా వైదొలగడం. ఇవన్నీ ఇలావుంటే అమెరికన్లపై ఆదాయం పన్ను భారం లేకుండా చేయాలని మరో వ్యక్తీకరణ. ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేస్తే దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన అభిప్రాయం. అమెరికన్లు అంతర్జాతీయంగా శక్తివంతులుగా, సంపన్నులుగా చూడాలన్నదే తన ఆకాంక్షగా అభివర్ణించారు. నిజంగా పాలకుడికి ఉండాల్సిన లక్షణమే. అమెరికా వాణిజ్య వ్యవస్థను మార్చేందుకు సైతం ఆయన కంకణం కట్టుకున్నారు. అమెరికాలో నివసిస్తున్న భారతీయులపై ఎలాంటి విధానాన్నిఅనుసరిస్తారో ఇతమిత్థంగా తెలలేదు. కానీ భారతీయులు ఆందోళన పడుతున్నారు. ప్రసవ వేద నలుపడుతున్న వారిలోసైతం కంగారు మొదలైంది. ట్రంప్‌రాకతో భారతీయుల డాలర్ డ్రీమ్స్‌కు ఆటంకం ఏర్పడిందన్నది విదితమే. మెక్సికో, బ్రెజిల్, కొలంబియా దేశాల విద్యార్థులైతే తిరిగి తమదేశాలకు ప్రయాణం కట్టారు. ఇప్పటికే డిపోర్టేషన్ నిర్భయం వెలువడగానే అమెరికన్ పోలీసులు అక్రమ వలసదారులు జల్లెడపట్టే పనిలో ఉన్నారు. న్యూయార్క్, న్యూజెర్సీలలో గురుద్వారాలు, సోదా మొదలైంది. ఎఫ్1బి పత్రాలతో అనేక లక్షల మంది అక్కడే కాలక్షేపం చేస్తున్నారు. వారిలో భారతీయ విద్యార్థులూ అధికులే. భారత దేశ ఉత్పత్తులను కూడా అధిక సుంకం జాబితాలో చేర్చినందున, భారతీయ విద్యార్థుల స్థితిగతులపై ట్రంప్ ప్రభుత్వానికి పెద్దగాసానుకూల వైఖరి ఉన్నట్లు లేదు. అయితే భారత ప్రధాని నరేంద్ర మోడీ, ట్రంప్‌ల మధ్య ఏదైనా సయోధ్య నిర్ణయాలు జరిగితే తాము గట్టెక్కినట్లేనని భారతీయులు ఆశగా ఎదురుచూస్తున్నారు. రోజుకో కొత్తఉత్తర్వుతో వలసదారుల వెన్నులో చలిపుట్టిస్తున్న ట్రంప్ అమెరికాపౌరుల ఆదాయ పన్ను రద్దుచేసారు సరే. ఆలోటు భర్తీచేయడానికి తమపై భిన్న ఆలోచనలున్న దేశాలకు బాగా వడ్డించి ఆదాయం పొందాలని రంగంలోకి దిగాడు. ఎక్స్‌టర్నల్ రెవెన్యూ సర్వీస్ ప్రారంభించానని ట్రంప్ ప్రకటించడం గమనార్హం. 1913వరకూ అమెరికాలో సుంకాల ఆధారిత ఆర్థికవ్యవస్థ ఉండేదన్నారు. ఇండియా నుంచి అమెరికావెళ్లే ఉత్పత్తులపై భారీగా సుంకాలు పెంచడంవల్ల అమెరికా మార్కెట్‌ను లక్ష్యంగా వ్యాపారం చేసే భారతీయులు వ్యాపారం దెబ్బ తినడం ఖాయం. విదేశీయులపై కూడా సుంకం పెంచడ మంటే అమెరికాలోని ఎన్నారైలు కూడా రిస్కులో పడుతున్నట్లే. అదే జరిగితే అమెరికా వచ్చేఎన్నారైల సంపాదన ఇక్కడపన్నులతో సరిపోతుంది. ఇలా చేస్తే విదేశీయులు రాక తగ్గి స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయని ట్రంప్ ఎత్తుగడ. కొత్త విధానాల అమలులో కూడా అమెరికా దుందుడుకు వైఖరి అవలంబిస్తే ప్రపంచ దేశాలతో వివాదాలను కొనితెచ్చుకున్నట్లే! ఇదిలా ఉండగా చైనా ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్‌లో అమెరికా చాట్ జీపీటీని తలదన్నే సరిక్రొత్త టూల్‌ను అభి వృద్ధి చేసింది. దాంతో అమెరికా 600 బిలియన్ డాలర్ల మార్కెట్ కోల్పోయి చైనాపై గుర్రుగా ఉంది. ఏదిఏమైనా ట్రంప్ తొందరపాటు నిర్ణయాలు అమెరికాకు మేలు చేస్తాయా లేదా అనేది భవిష్యత్తులో తెలుతుంది.

మనల్ని గాయపరిచినవారితో మనల్ని పోల్చుకోకపోవడమే సరైన ప్రతీకారం.



జేన్ పోర్టర్

మనిషి తన ధనాన్ని బుర్రగా మార్చుకుంటే దాన్నెవరూ తస్కరించలేరు. జ్ఞానంపై పెట్టిన పెట్టుబడి ఎల్లప్పుడూ మంచి వడ్డీనే ఇస్తుంది.



పాస్కల్

# ప్రజావాక్కు



## సుంకాలు విధించాలి

మైనింగ్, ఖనిజ కార్యకలాపాలపై రాయల్టీ విధించేహక్కు రాష్ట్రాలకున్నదని సుప్రీంకోర్టు విస్తృత ధర్మాసనం వెలువరించింది. తీర్పుతో పదమూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ అతి పురాతనమైన కేసు పరిష్కృతం కావడం మరో రికార్డు. రాయల్టీ అనేది పన్ను వంటిది కాదని, రాయల్టీని విధించే అధికారం రాష్ట్రాలకు ఉన్నదని ధర్మాసనం స్పష్టం చేయడం ఫెడరలిజానికి బలం చేకూర్చే అంశం. ఖనిజాలను కలిగి ఉన్న భూమిపై రాయల్టీని వసూలు చేసే రాష్ట్ర ప్రభుత్వ హక్కును ఈ తీర్పులో భాగంగా సుప్రీంకోర్టు సమర్థించింది. అక్కడి ప్రభుత్వాలు ఇప్పుడు తమ భూభాగాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న మైనింగ్ కంపెనీలపై అదనపు సుంకాలు వసూలు చేసేందుకు దీని ద్వారా అవకాశం ఏర్పడుతుంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాలి

కేంద్రప్రభుత్వ ఆరోగ్య పథకం మన రాష్ట్రంలో ఉన్న ఆరోగ్య కేంద్రాలు, ఉత్తరాంధ్ర ఐదు జిల్లాలకు ప్రస్తుతం రెండు మాత్రమేఉన్నవి. యేటా రిటైర్ అయ్యే ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు విపరీతంగా ఉన్నారు. దీనిలో సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులు కూడా భాగమే. సెంటర్లు అద్దె భవనాల్లో కనీస సదుపాయాలు, సామాగ్రితో లేక పేషంట్స్ ఇక్కట్లకు గురవుతున్నారు. కేంద్ర ఆరోగ్యశాఖకు పంపిన నివేదికలు రాష్ట్ర సహాయ కార్యదర్శి వారి కృషి, సంఘం ప్రతినిధుల జోక్యంతో మంజూరు అత్యవసరం. వైద్యుల నియామకాలను చేపట్టాలి.

-బి. మేఘానాథం, విశాఖపట్నం

## బాధ్యత తల్లిదండ్రులదే

మనుషులకు భయం భక్తి ఉండాలి. లేకుంటే కఠిన చట్టాలకుకూడా భయపడకుండా ప్రవర్తిస్తుంటారు. మహిళలపై పాశవికంగా జరుగుతున్న అత్యాచారాలు, హత్యలపై ప్రజలు రోడ్డెక్కి నిరసనలు, నినాదాలు చేస్తుంటే, ఏదో ఒక చోట ఇలాంటివి పునరావృతంకావడం చాలా బాధాకరం. సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లయిన మనదేశంలో ఇక నుంచి అయినా తగ్గుముఖం పట్టాలి. కన్నబిడ్డల్ని మాత్రం మంచిగా పెంచి సొసైటీలో ఉత్తమ పౌరుడిగా అందించవలసిన బాధ్యత అమ్మానాన్నలది.

- ఎన్.కృష్ణమోహన్, కర్నూలు జిల్లా

## నెట్‌వర్క్‌ను విస్తరించాలి

రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్, వాడోఫోన్, ఐడియాతో సహా భారతదేశంలోని ప్రైవేట్ టెలికాం కంపెనీలు గత నెలలో తమ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ రీచార్జ్‌ల ప్లాన్‌ల ధరలను భారీగా పెంచాయి. టారిఫ్ ధరలు పెంచడంతో ఇప్పుడు చాలా మంది కస్టమర్లు బియస్ఎన్ఎల్‌వైపు మళ్లుతున్నారు. ఇతర టెలికాం కంపెనీలు ధరలు పెంచినా బిఎస్ఎన్ఎల్ మాత్రం ఎలాంటి రీఛార్జ్ ధరలను పెంచలేదు. ఇప్పటికే చాలా మంది కస్టమర్లు బియస్ఎన్ఎల్‌వైపు వెళ్లిపోయారు. కావున కేంద్రప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌ను మరింతగా విస్తరించి ఎక్కువ టవర్లను ఏర్పాటు చేస్తే ముఖ్యంగా తక్కువ ఆదాయం గల ప్రజలకు అలాగే శ్రామిక వర్గానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. కావున ఆ దిశగా కేంద్రప్రభుత్వం చర్యలు చేపట్టాలి.

-డి. వెంకటరెడ్డి, బెంగళూరు

## పటిష్ట భద్రత అవసరం

గృహ అవసరాల కోసం విద్యుత్ శక్తి సరఫరాలో హెచ్చుతగ్గులు నివారించుటకు ప్రతి వాడలలో వినియోగదారుల అవసరం, వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని తగు సామర్థ్యంగల కరెంటు ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటుచేశారు, చేస్తున్నారుకూడా. దీని వలన వినియోగదారులకు నాణ్యమైన కరెంటు సరఫరా జరుగుతున్నదనడంలో సందేహంలేదు. కానీ ఈప్లింత్ ఏరియా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినస్థలంలో సరైన రక్షణ కవచాలు ఏర్పాటు చేయడం లేదు. నిర్వహణ లోపం వలన భూమిపై చిన్న చిన్న పిచ్చిమొక్కలు చెట్లు పెరుగుతున్నాయి. కొంత మంది వ్యక్తులు సామాజిక బాధ్యతను విస్మరించి అక్కడ చెత్తాచెదారం వేయడం జరుగుతున్నది. ఫలితంగా క్రిమి కీటకాలకు స్థావరంగా, దోమలు వ్యాప్తి చెందడానికి దోహదం చేస్తున్నది.

-దండంరాజు రాంచందర్ రావు, హైదరాబాద్

## పనులు వేగవంతం కావాలి!

అమరావతి రాజధాని రైలు మార్గానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. ఆపై సంబంధిత డిపిఆర్ సిద్ధంగా ఉందని రైల్వే అధికారులు ప్రకటించడం రాష్ట్ర రాజధాని నిర్మాణానికి మరో అడుగుపడినట్లే. అయితే పనులు వేగవంతం కావడానికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రజాప్రతినిధులురైల్వేశాఖతో పూర్తి సమన్వయంతో పనిచేయాలి. ఎక్కడా ఎటువంటి అవాంతరాలు రాకుండా అందరి సమిష్టికృషితోనే అభివృద్ధి ప్రాజెక్టులు సాకారమవుతాయి. ఇప్పటికే ఉన్నరైలు మార్గాలకు అనుసంధానం చేయాలి.

-ఎన్. అజయ్‌కుమార్, కృష్ణాజిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భూ సమస్యల పరిష్కారం ఇంకెప్పుడు?

**ప్రస్తుతం డ్రోన్ల ద్వారా, రోవర్ల ద్వారా జరగడం వలన భూమి విస్తీర్ణం 5శాతం తగ్గడం రైతులలో అసహనానికిగురిచేస్తుంది. దానికి తోడుభూములు ఒక సెంటు లక్షల్లో ఉండడం వల్ల ఎకరానికి 10లక్షల వరకు నష్టంవాటిల్లే ప్రమాదం ఏర్పడింది. ఇన్ని సమస్యలు ఇంకా తీరనిపరిస్థితిలో ఉండగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వీటన్నిటిని సవాలుగా తీసుకొని, పరిష్కరించే మార్గంలో మళ్లీ రీసర్వేని ప్రారంభించింది. కూటమి ప్రభుత్వం పై తెలిపిన సమస్యలే కాకుండా క్షేత్రస్థాయిలో అనేక సమస్యలనుపరిష్క రిస్తుందా? అధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా సరైనవిధివిధానాల ద్వారా, సమాలోచనలు చేసిన తర్వాత రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగానిర్వహిస్తే చాలా సమస్యలు తగ్గుతాయని నిపుణుల అభిప్రాయం.**

తలారి మారుతీ

భూమ్మీద జనాభా పెరిగే కొద్దీ, నివాస స్థలాలకు, వ్యవసాయ సంబంధిత ఉత్పాదకతకు భూమి చాలా అవసరం. భూమి ఒక సహజ వనరు మాత్రమే కాదు. అది మానవ జీవితంపై అత్యంత సన్నిహిత సంబంధం కలిగి ఉంది. చారిత్రాత్మకంగా, భౌగోళికంగా, సాంఘికంగా, ఆర్థిక సామాజికంగా ఎంతో సమ్మిళితమైఉన్నది. భూమి ప్రాథమిక వనరుగా, నివాసానికి యోగ్యమైనదిగా, వ్యవసాయానికి మానవుడు ఇతర జంతుజాలం ఆహార ఉత్పత్తిదారుగా ఎంతో అగ్రస్థానంలోఉంది. అలాంటి భూమిని రక్షించడానికి సేద్యం చేస్తున్నటువంటి రైతుకు హక్కు కలిగించడానికి భూవివాదాల నుండి రక్షణసాంత్వన చేకూర్చడానికి అనేక ప్రభుత్వాలు రెవెన్యూ సంబంధించినటువంటి భూవివాదాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల మన్ననలను పొందాయి. అలాగే సీలింగ్ చట్టం వచ్చిన తర్వాత భూస్వాములు భూములను భూమిలేని దారిద్రరేఖకు దిగువనున్న పేదలకు, నిరుపేదలకు, వెనకబడిన తరగతులకు భూములు మంజూరు చేసినటువంటి ఘనత ప్రభుత్వాలకి ఉంది. అలాగే ప్రభుత్వ భూములను కూడా భూమిలేని నిరుపేదలకు డి పట్టాలు మంజూరు చేస్తూ ప్రజలను ఆర్థికంగా, సాంఘికంగా అభివృద్ధి చెందేలా వారి వ్యక్తిగత పరపతి పెంచేలా ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటున్నాయి. అంతేకాకుండా దేవాలయ భూములకు రక్షణ కల్పిస్తూ అనేక చట్టాలుచేస్తూ వచ్చారు. ఇందులో భాగంగానే నాడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి అధినాయకత్వంలో"జగనన్న శాశ్వత భూహక్కు చట్టం" (రి సర్వే కార్యక్రమం) కార్యక్రమొకటి ఆంధ్రప్రదేశ్లో రూపుదిద్దుకుంది. అయితే అది క్షేత్రస్థాయిలో ప్రజలకు కాస్త ఇబ్బందులకు గురిచేసి, భూమి విస్తీర్ణంలో తేడాలు, జాయింట్ ఎల్పీఎంలు, సబ్ డివిజన్ సరిగా జరగకపోవడం తదితర అంశాలద్వారా ప్రజల మన్నన పొందలేక పోయిందనేది క్షేత్రస్థాయి ప్రజల అభిప్రాయం. అయితే ఈ రీసర్వేలో వచ్చిన సమస్యలు, వాటి పరిష్కారానికి నాటి ప్రభుత్వం తీసుకున్న చర్యలు పూర్తిగా విఫలం కావడం. రైతుల దృష్టిలో ప్రభుత్వం వ్యవహారం, అలాగే సంబంధిత ప్రక్రియ విధానం రైతులకు అయోమయంగా తయారై, అనవసరమైన లంచాలు ఊబిలో చిక్కుకునేలా చేసాయన్నమాట వాస్తవం. మరి ఆ రీసర్వే సమస్యల మీద ప్రస్తుతకూటమి ప్రభుత్వం యోచన ఏ విధముగా ఉన్నది. మళ్లీ దాన్నిపునః ప్రారంభించడం, లేదా రీసర్వేలోనే అవకతవకలను సరదిద్దడం, రీ సర్వేలో ఉన్నటువంటి లోపాలను గమనించి వాటి పరిష్కార మార్గాలను ఏ విధంగా పరిష్కరించగలదో భవిష్యత్తులో చూడాల్సి ఉంది. ముఖ్యంగా మద్రాస్ ప్రావెన్స్‌లో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం కూడా అనేక చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగా ప్రతి రైతుకు భూ సరిహద్దును చూపించి ఆ భూమికి ఒక నెంబర్ను కేటాయించడం జరిగింది. దానినే మనం ప్రస్తుతం వాడుక భాషలో "సర్వేనెంబర్" అంటున్నాం. అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం డైగ్లాట్ అనేటువంటి ఒక శాశ్వత రిజిస్టర్ను తయారుచేసి అందులో ప్రతి రైతుకు తాను సాగు చేస్తున్నటువంటి ప్రతి పొలానికి ఒక నెంబర్ కేటాయిస్తూ వచ్చారు. అయితే కొంతమంది రైతులు భూమిశిస్తూ సరిగ్గా కట్టలేదు అటువంటి సందర్భంలోబ్రిటిష్ వారు రెవెన్యూ రికార్డులలో వారు పేర్లకు బదులుగా హక్కు దారుగా ఖాళీ ప్రదేశాన్ని లేదా చుక్కలను సూచించేవారు. ఆ చుక్కలనే ప్రస్తుతం చుక్కల భూములుగా పరిగణిస్తూ ఉన్నాం. తర్వాతకాలంలో సదరు చుక్కల భూములకు శిస్తు కట్టిన వారికి పట్టా మంజూరు చేయడం కూడా జరిగినది. అలా పట్టా మంజూరు చేసిన వారి భూములకు రిజిస్ట్రేషన్ హక్కును కూడా కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ చుక్కల భూముల మీద విస్తృత



స్థాయి చర్చలు జరిగిన తర్వాత జీవో నెంబర్: 575ను ప్రకటించడం జరిగింది. ఈ జీవో ప్రకారం 08.06.1954 కు కన్నా ముందు ఎవరైతే చుక్కల భూములో పట్టాలు పొంది ఉంటారో, లేదా అస్సైన్మెంట్ చేయబడి ఉంటుందో వారికి కూడా రిజిస్ట్రేషన్ హక్కు కల్పించడం జరిగింది. తెదేపా ప్రభుత్వం బి.వీ.ట్బీ.న్నె.195 ను మేరకు 2016వ సంవత్సరంలో నిషేధిత భూముల జాబితాను తయారు చేసింది. అసలు దీనిఉద్దేశం ఏమిటంటే ఇందులో ఐదు రకాలైనటువంటి ప్రభుత్వ భూములు నమోదయిఉంటాయి. ప్రభుత్వ భూములు అన్యక్రాంతం కాకుండా, రిజిస్ట్రేషన్ హక్కు కల్పించకుండా ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించడం దీనిసదుద్దేశం. అయితే జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత సదరు నిషేధిత జాబితాలో 2005 కన్నా ముందు డి పట్టా మంజూరు చేసిన భూములకు రిజిస్ట్రేషన్ హక్కు కల్పిస్తూ జీవోలు కూడా విడుదల చేయడం జరిగింది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాని మీద విస్తృతమైనటువంటి పరిశీలన చేసి, క్విడ్ ప్రోకో ఏమైనా జరిగిందా? అనే ఉద్దేశంతో దానిలో ఉన్నటువంటి అవకతవకలను గ్రహించి ప్రస్తుతం రెవెన్యూ రికార్డులలో ఫ్రీ హోల్డ్ రైట్స్ ఇచ్చిన డి పట్టా భూములు లావాదేవీలు జరగకుండా రిజిస్ట్రేషన్లు, మీసేవలో పట్టాదారు పాసుపుస్తకాలు కోసం దరఖాస్తు చేయడానికి సదుపాయం లేకుండా చేసింది. క్షేత్రస్థాయి పరిశీలన తరువాత ప్రభుత్వం మళ్లీ తదుపరిచర్యలు తీసుకునే యోచనలో ఉంది. అయితే నిషేధిత భూముల జాబితాలో కూడా అనేక పొరపాట్లు జరిగాయి. అందులో అత్యంత ముఖ్యమైనవి ఎవరికైనా సీలింగ్ భూములు అస్సైన్మెంట్ చేసినప్పుడు సబ్ డివిజన్ చేసి సర్వే నెంబర్ను రెండు భాగాలుగా విభజించిన తర్వాత వాటికి డిపట్టా మంజూరు చేస్తారు. అయితే నిషేధిత భూములు జాబితా తయారు చేసేటప్పుడు పూర్తి సర్వేనెంబర్ను జాబితాలో ఉంచడం వల్ల పట్టా భూమి కలిగినటువంటి వ్యక్తులు చాలా అవస్థలు పడుతున్నారు. తమ భూములు ఆస్తులుగా భావించినటువంటి రైతులు తమకు అవసరమైన సమయంలో తనకా పెట్టడానికి, అమ్మడానికి, దానవిక్రయం చేయడానికి ఇతరత్రా లావాదేవీలు రిజిస్ట్రేషన్ చేయడానికి కుదరడం లేదు. ఈ విషయమే క్షేత్రస్థాయిలో మండల తహసీల్దారులు మీసేవ ద్వారా నిషేధిత భూముల జాబితానుంచి సదరభూములను తొలగించడానికి కలెక్టర్ కార్యాలయాలకు సిఫారసు చేసినప్పటికీ, సంబంధిత దస్త్రాలు కలెక్టర్ వారికార్యాలయాల్లో మగ్గుతున్నాయి. అంతేకాకుండా కలెక్టర్ కార్యాలయంలో ఉన్నటువంటి అధికారులు సంబంధిత నిషేధిత భూములో సర్వే నంబర్ను తొలగించడానికి ఆర్ హెచ్, చేతివ్రతతో కూడిన ఈసీ, ఆన్లైన్ ఈసి, లింకు డాక్యుమెంట్లు ఇతరత్రా దస్తావేజులు అడగడం ద్వారా రైతులు విపరీతమైనటువంటి ఖర్చులు, లంచాలు ఇచ్చి రిజిస్టర్ కార్యాలయాల్లో తమ హక్కుకు సంబంధించిన పత్రాలు తీసుకుని కలెక్టర్ చుట్టూ తిరగడం తప్ప వేరే గత్యంతరం లేని పరిస్థితి రైతులలో ఏర్పడింది. అయినా ఇప్పటికీ పరిష్కారం కాక కలెక్టరేట్ల చుట్టూ తిరుగుతున్నారు. అంతేకాకుండా నిషేధిత భూములరిజిస్టర్‌లోపట్టా భూములు కూడా నమోదుకావడం రైతుల పాలిట శాపంగా మారింది. రీ సర్వేలో ప్రముఖంగా కనిపించే సమస్య భూమి విస్తీర్ణం ఎకరానికి దాదాపు 25 సెంట్లు తగ్గడం దీని ద్వారా అత్యధిక భూమి కలిగినటువంటి భూస్వాములకు 10 ఎకరాలకు దాదాపు అర్ధఎకరా నుండి పాతిక సెంట్ల వరకు భూమి తగ్గుదల చూపిస్తోంది. దీనికి కారణం పూర్వంబ్రిటిష్ కాలంలో ఇనుప గొలుసుతో భూమిని కొలచడం ఒకకారణం అయితే, రెండవది పొలాలు ఎగుడు దిగుడులు ఉండటం ద్వారా గొలుసు ద్వారా కొలిచినప్పుడు ఖచ్చితత్వంలో తేడాలు ఉండడటం. అయితే ప్రస్తుతం డ్రోన్ల ద్వారా, రోవర్ల ద్వారా జరగడం వలన భూమి విస్తీర్ణం 5శాతం తగ్గడం రైతులలో అసహనానికిగురిచేస్తుంది. దానికి తోడుభూములు ఒక సెంటు లక్షల్లోఉండడం వల్ల ఎకరానికి 10లక్షల వరకు నష్టంవాటిల్లే ప్రమాదం ఏర్పడింది. ఇన్ని సమస్యలు ఇంకా తీరనిపరిస్థితిలో ఉండగా, ప్రస్తుత కూటమిప్రభుత్వం వీటన్నిటిని సవాలుగా తీసుకొని, పరిష్కరించే మార్గంలో మళ్లీ రీసర్వేని ప్రారంభించింది. కూటమి ప్రభుత్వం పై తెలిపిన సమస్యలే కాకుండా క్షేత్రస్థాయిలో అనేక సమస్యలనుపరిష్క రిస్తుందా? అధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేయకుండా సరైనవిధివిధానాల ద్వారా, సమాలోచనలు చేసిన తర్వాత రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగానిర్వహిస్తే చాలా సమస్యలు తగ్గుతాయని నిపుణుల అభిప్రాయం. •

# యువతను సన్మార్గంలో నడిపించాలంటే..

మోటె చిరంజీవి

దేశ జనాభాలో సుమారు 50 శాతానికి పైగా యువత ఉంది. వారు తలుచుకుంటే దేనినైనా సాధించవచ్చు. దేశ అభివృద్ధిలో వారి పాత్ర కీలకం. యువతలో సాధారణ చెడు అలవాట్లు చూసినట్లయితే అధిక సమయం సెల్ ఫోన్ చూడడం, పెద్దలపట్ల, చిన్నలపట్ల, అగౌరవంగా కించపరిచి మాట్లాడడం, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లకు అలవాటు పడడం, తరచుగా ఫాస్ట్‌ఫుడ్, జంక్‌ఫుడ్ తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం, ఏ పనినైనా వాయిదా వేయడం, సరైన నిద్ర లేకపోవడం, పరిశుభ్రత పాటించకపోవడం, ధూమపానం, మద్యం వంటి చెడు వ్యసనాలకు బానిసవ్వడం, మాదకద్రవ్యాలకు అలవాటు పడడం, అధిక సోషల్ మీడియా వినియోగం, సమయపాలన పాటించకపోవడం ఇలా అనేక అలవాట్లకు నేటి యువత బానిస అవుతున్నారు. యువతీ యువకుల్లో విచ్చలవిడితనం పెరిగిపోవడం, తల్లిదండ్రులు వారి పిల్లలకు ఎక్కువ సమయం కేటాయించకపోవడం వల్ల ఇటువంటి దుష్పరిణామాలు ఏర్పడుతున్నాయి. పిల్లలు ఏం చేస్తున్నారు, ఎక్కడికి వెళ్తున్నారు, ఎటువంటి అలవాట్లను అలవర్చుకుంటున్నారనేటువంటి విషయాలను వారు గమనించడం లేదు. ప్రపంచం



మొత్తం మీద జనాభాలో యువతశాతం ఎక్కువగా ఉంటుంది. అయితే యువత ఈ ప్రపంచంలో ఎదుర్కొంటున్న సమస్యలు చాలానేఉన్నాయి. వాటిలో నిరుద్యోగంఎంతో ముఖ్యమైనది. డిగ్రీ పట్టాలు చేతిలోఉన్నా, ఉన్నత విద్యలు చదివినా ఉద్యోగ అవకాశాలు సరైనవిధంగా లేక మిగిలిపోతున్న యువత ఎందరోఉన్నారు. ఈ సమస్యలను అధిగమించడానికి నేటి యువత తమ మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నాణ్యమైన నిద్రను పొందడం, శారీరకంగా చురుకుగాఉండటం, ఆరోగ్యకరమైన ఆహారంతీసుకోవడం, స్నేహితులు కుటుంబ సభ్యులతో సన్నిహితంగా ఉండటం సరైన మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో చాలాదూరంగా ఉంటుంది. యువజనులలో నైపుణ్యాలను పెంచాలి. వాటిద్వారా మరింత సంపన్నమైన, శాంతియుతమైన, స్థిరమైన భవిష్యత్తు కోసం, యువత అభివృద్ధి చెందడానికీ, మార్పును సృష్టించేందుకు అవసరమైన నైపుణ్యాలు, సాధనాలతో యువతను సన్నద్ధంచేయడంలో అందరూ చేతులు కలపాలి. యువత సన్మార్గంలో నడవడానికి ఇంట్లోతల్లిదండ్రులు, పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాల్లో గురువులు అత్యంత ప్రధానమైనటువంటి భూమికను పోషించవలసి నటు వంటి అవసరం ఉంది. అప్పుడే యువత సరియైన మార్గంలో పయనిస్తారు. •

# సామాజిక స్పృహతో ఆధ్యాత్మిక జాతర

నసుబోలు రాజశేఖర్

కుంభమేళా సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక స్ఫూర్తిని ప్రతిబింబించే విశిష్టమైన పండుగ. ఓ గొప్ప సామాజిక దృక్పథాన్ని అంతర్లీనంగా కలిగున్న ఆధ్యాత్మిక జాతర. కోట్ల మంది భక్తులను ఒకచోటకుచేర్చి తన భక్తి జలాలతో తడిపిముద్దచేసే అత్యంత పురాతన ఆధ్యాత్మిక వేడుక. వేలసంవత్సరాల నాటి పురాణ గాథల ఆధారంగా సాగిన ఈ మహాసమ్మేళనం భారతదేశం అప్రతిహత ఆధ్యాత్మిక వారసత్వానికి సాక్ష్యంగా నిలుస్తోంది. ప్రాచీన భారతదేశంలో ఈ కుంభమేళకు ఆధ్యాత్మిక సాధకులు, తత్వవేత్తలు, భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడం వలన కుంభమేళా ఆధ్యాత్మికత వేదికగానే కాకుండా జ్ఞాన మార్పిడి వేదికగాకూడా ఉపయోగపడింది. విశ్వాసం, సంస్కృతి, ఆధ్యాత్మికత, సమాజానికి సంబంధించిన అందమైన దృశ్యం ఈ కుంభమేళా. కుంభమేళా అనేది కుంభం, మేళా అనే రెండు పదాలకలయిక. కుంభ అనేది కుండకు సంస్కృతంలో సమానమైన అర్థంగల పదం. దీనికే కలశంఅనే అర్థంకూడా ఉంది. భారత ఖగోళ శాస్త్రం ప్రకారం కుంభం అనేది ఒక రాశిని కూడా సూచిస్తుంది. ఈ రాశిలోనే ఈ పండుగను నిర్వహిస్తారు. మేళా అంటే కూటమి, కలయిక లేక జాతరగా భావించవచ్చు. అతిపెద్ద ధార్మిక కార్యక్రమమైన కుంభమేళాలో నదులకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. కోట్లమంది భక్తులు పవిత్ర నదుల వద్దకు చేరుకొని చేసేవేడుకయే ఈకుంభమేళా. కుంభమేళా ఉత్తరప్రదేశ్లోని హరిద్వార్, ప్రయాగరాజ్‌తో పాటు మహారాష్ట్రలోని నాసిక్, మధ్యప్రదేశ్లోని ఉజ్జయినిలలో జరుగుతుంది. ప్రయాగరాజ్లో గంగా, యమునా, సరస్వతి నదుల సంగమ తీరంలో, హరిద్వార్లో గంగాతీరంలో, నాసిక్ గోదావరి తీరంలో, ఉజ్జయినిలో పవిత్ర క్షిప్రానది తీరంలో కుంభం కుంభమేళా జరుగుతుంది. కుంభమేళా అనేది భిన్నత్వాలను ఏకత్వంచేసేవేడుక, ఇక్కడ అన్నివర్గాల ప్రజలు ఆధ్యాత్మిక శుద్ధి జ్ఞానోదయం కోసం పవిత్ర నదులలో స్నానమాచరిస్తారు. ఈ పండుగ భారతదేశం గొప్ప సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనం. దేశం అద్భుతమైన వైవిధ్యాన్ని ప్రజలను ఒకచోట చేర్చే సామర్థ్యాన్ని కలిగినదే ఈ కుంభమేళా. కుంభమేళా ముఖ్యమైన సామాజిక ప్రభావాలను కలిగి ఉంది. ఎందుకంటే ఇది ప్రజలు ఒకరితో ఒకరు మమేకమవడానికి, వారి అనుభవాలను పంచుకోవడానికి ఒకరి నుండి మరొకరు నేర్చుకోవడానికి ఒక వేదికను నిర్మిస్తుంది. ఈ కుంభమేళా సామాజిక అడ్డంకులను ఛేదించడంలో, విభిన్న నేపథ్యాల ప్రజల మధ్య సామరస్యాన్ని పెంపొందించడంలో విశిష్టపాత్రను పోషిస్తుంది. ఆర్థికకుంభమేళా గణనీయమైన ఆర్థిక ప్రభావాన్ని చూపుతూ ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. వాణిజ్య పర్యాటక రంగాలను ప్రోత్సహిస్తుంది. కుంభమేళా భారతదేశ ఆర్థిక దృశ్యంలో ముఖ్యమైన భాగం. కుంభమేళా అనేది ఒక శక్తివంతమైన సాంస్కృతిక మార్పిడి ఈ ఉత్సవం సంగీతం, నృత్యం ప్రదర్శనలతోసహా అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలను కుంభమేళ వేదికగా ప్రదర్శిస్తారు. ఈ సాంస్కృతిక ప్రదర్శనలు భారతీయ సంస్కృతి అద్భుతమైన వైవిధ్యాన్ని



ప్రదర్శిస్తాయి. ఒక కథ ప్రకారం కుంభమేళాకి ఒక క్రమబద్ధమైన రూపాన్ని ఇచ్చిన ఘనత ఆది శంకరాచార్యుల వారికి దక్కుతుందనేది చరిత్రకారుల అభిప్రాయం. నాలుగుప్రధాన తీర్థాలలో నాలుగు పీఠాలను స్థాపించినట్లే నాలుగు తీర్థస్థలాలలో కుంభమేళాలో సాధువుల భాగస్వామ్యాన్ని కూడా ఆయన నిర్ధారించారు. నేటికీ కుంభమేళాలలో శంకరాచార్య మతానికి చెందిన సాధువులు, శిష్యులతో సహాపాల్గొంటారు. మధ్యయుగంలో మౌర్యులు, గుప్తులు వంటి రాజవంశాలు కుంభమేళాకు అనేక రకాల సహకారం అందించాయి. ఈ సమయంలో కుంభమేళా భారతదేశంలో ప్రధాన యాత్ర సంస్కృతిగా నిలిచింది. 12వ శతాబ్దం తర్వాత కుంభమేళా ప్రతిష్ఠ మరింత పెరిగింది. వివిధ రాజ్యాలకు చెందిన రాజులు చక్రవర్తులు ఈ వేడుకల్లో పాల్గొని తగిన ఆర్థిక సాయం వసతి ఏర్పాట్లు కల్పించేవారు. ముఖ్యంగా అక్బర్ కాలంలో మహా కుంభమేళ కోసం ప్రత్యేక నిధులు, భూ కేటాయింపులు జరిగాయి. బ్రిటిష్ పాలన సమయంలోనూ కుంభమేళా ఖ్యాతి మరింత పెరిగింది. 1918లో జరిగిన మహా కుంభమేళాల్లో మహాత్మా గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ తరహా కార్యక్రమాలు ప్రజల్ని ఏకతాటి మీదకు తీసుకొస్తున్నాయన్న కారణంతో క్రమంగా చరిటిష్ ప్రభుత్వం దీన్ని వ్యతిరేకించింది. పన్నులు విధించి అణగదొక్కే ప్రయత్నం చేసింది. స్వతంత్రం తర్వాత తొలిసారిగా 1954లో తొలి కుంభమేళా నిర్వహించారు. అప్పుడునుంచి ఈ పుణ్య కార్యక్రమ నిరంతరాయంగా కొనసాగుతుంది. పురాణాలను పరికిస్తే ఒకసారి దేవతలు, రాక్షసులు కలిసి అమృతంకోసం క్షీరసాగర మధనం చేశారు. ఈ క్షీరసాగర మధనం నుండి అమృతాన్ని కలిగి ఉన్నకుంభం (కుండ) కనబడగానే దేవతలు రాక్షసులు మధ్య అమృతపు కుండకోసం భీకర పోరు జరుగుతుంది. పన్నెండు రాత్రులు పన్నెండు పగళ్ళు పాటు (మనుషుల దృష్టిలో పన్నెండు సంవత్సరాలు) జరిగిన ఈ యుద్ధ సమయంలో శ్రీ మహావిష్ణువు మోహినిఅవతారమెత్తి అమృతభాండం రాక్షసులకు దక్కకుండా. తీసుకెళుతున్నప్పుడు నాలుగు అమృతపు చుక్కలు భూలోకంలోని హరిద్వార్లోని గంగ ఉజ్జయినిలోని శివరా, నాసిక్లోని గోదావరి, ప్రయాగ్లోని త్రివేణీ సంగమంలో పడ్డాయని చెబుతారు. ఈ కారణంగానే ఆ నదుల్లోని నీళ్లు కొన్ని సమయాల్లో అమృతత్వాన్ని సంతరించుకుంటాయని చెబుతారు. సమయాన్నే కుంభమేళా సమయంగా భావిస్తారు. అందుకే అప్పుడు ఈ నదుల్లో స్నానం చేసేందుకు కోట్లాది భక్తులు సిద్ధమవుతారు. కుంభమేళా నిర్వహించే వేదికలను, తేదీలను సూర్యుడు, చంద్రుడు, బృహస్పతి వివిధ రాశిచక్రాలలో ఆ కాలంలో ఉన్న స్థితిని బట్టిఎప్పటికప్పుడు నిర్ణయించడం జరుగుతుంది. సూర్యుడు. బృహస్పతి సింహరాశిలో ఉన్నప్పుడు ఈకుంభమేళాను నాసిక్‌లోని త్రియంబకేశ్వర్‌లోను, బృహస్పతికుంభ రాశిలో సూర్యుడు మేషరాశిలో ఉన్నప్పుడుహరిద్వార్‌లోను, బృహస్పతి వృషభరాశిలో సూర్యుడు మకరరాశిలో ఉన్నప్పుడు కుంభమేళాను ప్రయాగలోను, బృహస్పతి, సూర్యుడు వృశ్చిక రాశిలో ఉన్నప్పుడు ఉజ్జయినిలోను నిర్వహించడం జరుగుతుంది. 144 సంవత్సరాల తర్వాత ప్రయాగరాజ్లో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 25 వరకు మహా కుంభమేళా జరుగుతుంది. దాదాపు 15 కి.మీ. దూరం వరకు విస్తరించి ఉన్న త్రివేణి సంగమ తీరంలో కోట్లమంది భక్తులు స్నానం చేసే దృశ్యం అద్భుతంగా ఉంటుంది. దేశం నుంచే కాకుండా విదేశాలనుంచి కూడా భక్తులు ఇక్కడికివచ్చి మహాకుంభమేళా చారితరాత్మిక దృశ్యాలకు సాక్షులు అవుతారు. మహా కుంభస్నాన మంచు తెరల మాటున దాగివున్న కుంభమేళా ఆధ్యాత్మిక సౌందర్య దృశ్యాలను వీక్షి స్తూ అనుభవించడంట గొప్ప అనుభూతి అంతకుమించి పూర్వజన్మ సుకృతం. •

31-1Pg5.qxd:31-1Pg5.qxd 1/1/02 5:49 AM Page 1



# బడ్జెట్ తయారీలో ఆ ఆరుగురే కీలకం



## ఆర్థిక వృద్ధి 6.4 శాతంగా అంచనా

**న్యూఢిల్లీ, జనవరి 30:** కేంద్ర బడ్జెట్ రూపకల్పనలో కేంద్ర ఆర్థికశాఖ ఆధ్వర్యంలోని ఐదుగురు అధికారులు కీలకంగాపనిచేసారు. ఆర్థికవృద్ధి 6.4శాతంగా ఉంటుందని బడ్జెట్‌లోవేస్తున్న అంచనాలు ద్రవ్యోల్బణం తగ్గుతుందన్న అంచనాలు కూడా ఉన్నాయి. ఆర్థికస్థిరత్వానికి బడ్జెట్ దోహదంచేస్తుందని చెపుతున్నారు. ఆర్థిక మంత్రి సీతారామన్ నిపుణులైన ఆర్థికవేత్తలు అధికారుల బృందంతో కలిసి పనిచేసారు. ఆర్థిక రోడ్ మ్యాప్‌కు ఒక నిర్దిష్టమైన రూపాన్ని ఇచ్చారు. వారిలోప్రధానంగా ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ ఒకరు. అహ్మదాబాద్ ఐఐఎం పూర్వ విద్యార్థి అయిన అనంత నాగేశ్వరన్ స్థూల ఆర్థిక వ్యవస్థను రూపొందించడంలో కీలకంగా పనిచేసారు. అంతేకాకుండా బడ్జెట్ లక్ష్యాలు కూడా నిర్దేశించారు. ఆర్థిక సర్వేను రూపకల్పనచేసారు. ఈ ఆర్థికసంవత్సరం లోనే ఆయన పదవీకాలం పూర్తవుతుంది. ఇక ఐఐటి కాన్పూర్ పూర్వ విద్యార్థి అయిన ఆర్థికశాఖ వ్యయకార్యదర్శి మనోజ్‌గోవిల్ కొత్త పథకాల మంజూరులు, వ్యయం మార్గదర్శకాలు రూపొందించారు. అలాగే రాష్ట్రాలకు ఆర్థిక వనరుల బదిలీలో కూడా కీలకంగాపనిచేసారు. మధ్యప్రదేశ్ కేడర్‌లో 1991 బ్యాచ్ ఐఎఎస్ అధికారి అయిన గోవిల్ వ్యయవిభాగం కార్యదర్శిగా 2024నుంచి పనిచేస్తున్నారు. కార్పొరేట్ వ్యవహారాల్లో విశేష అనుభవం ఉన్న అధికారి. ఇక ఆర్థికవ్యవహారాల కార్యదర్శి అజయ్‌సేథ్ 2021నుంచి ఈవిభాగంలో ఉన్నారు. బడ్జెట్ తుదిపత్రాల రూపకల్పనలో ఆయన దిట్ట. ఇక రెవెన్యూ ఆర్థికకార్యదర్శిగా తుహిన్‌కాంత పాండే కూడా బడ్జెట్‌రూపకల్పనలోభాగం అయ్యారు. ఒడిశా కేడర్ ఐఎఎస్ అధికారి అయిన తుహిన్ కాంత పాండే ఈ ఏడాది జనవరిలోనే చేరారు. సరళీకృత పన్నువ్యవస్థను రూపొందించడంలో కీలకంగా పనిచేసారు. ఇక దీపక్ కార్యదర్శి అరునిష్ చావ్లా కూడా బడ్జెట్‌లో కీలకమే. బీహార్ కేడర్ ఐఎఎస్ అధికారి పెట్టుబడుల ఉపసంహరణ, స్థిరాస్థి నగదీకరణ పథకాలు, ఐడిబిఐ బ్యాంకులో వాటా విక్రయాలలో కీలకంగా వ్యవహరించారు. ప్రాధాన్యేతర ఆస్తులను ఉపసంహరించడంలో ఆయన అందెవేసినచేయి. ఇక ఆర్థిక సేవల కార్యదర్శిగా ఎం నాగరాజుకూడా బడ్జెట్‌లో కీలకంగాపనిచేసారు. 1993 బ్యాచ్ త్రిపుర కేడర్ ఐఎఎస్ అధికారి అయిన దేశ అవసరాలకు అనుగుణంగా రుణపరపతి, ఫిన్‌టెక్ నిబంధనలు, బీమాకవరేజి విస్తరణ వంటి వాటిలో కీలకంగా పనిచేసారు. వివిధ ప్రభుత్వశాఖల్లో ఆయనకు వివేషానుభవం ఉంది. అందువల్లనే ఆర్థిక శాఖకు ఆయన్ను నియమించారు.

## నోబెల్ శాంతి బహుమతి రేసులో ఎలాన్ మస్క్!

**వాషింగ్టన్, జనవరి 30:** ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ శాంతి బహుమతి-2025 రేసులో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు యూరోపియన్ పార్లమెంట్ సభ్యుడు బ్రాంక్ గ్రిమ్స్ సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. 'ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ నోబెల్ శాంతి బహుమతి అభ్యర్థిత్వానికి ఎంపికయ్యారు. భావ ప్రకటనా స్వేచ్ఛ, మానవ హక్కులపై ఆయన ఎక్స్ వేదికగా తన నిబద్ధతను చాటుకున్నారు' అని గ్రిమ్స్ పేర్కొన్నారు. ఈ నెల 29న ఈ అభ్యర్థిత్వాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఇక, గత యేడాది ఫిబ్రవరిలోనూ మస్క్ నోబెల్ శాంతి బహుమతి రేసులో ఉన్నారు. అప్పట్లో నార్వేకు చెందిన పార్లమెంట్ సభ్య మారియస్ నీల్సన్ ఆయన పేరును ప్రతిపాదించారు.

ప్రపంచంలో అత్యున్నత పురస్కారం నోబెల్ బహుమతి. ఈ నోబెల్ బహుమతిని డైనమేట్ కనుగొన్న విఖ్యాత రసాయన శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ నోబెల్ పేరు మీద ప్రారంభించారు. వైద్యం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, సాహిత్యం, శాంతి విభాగాల్లో ఈ బహుమతిని అందజేస్తారు. 1968 స్వీడన్ బ్యాంక్ 300వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్థిక రంగంలో నోబెల్ బహుమతిని ఏర్పాటుచేసి, 1969 నుంచి ప్రదానం చేస్తున్నారు. దీన్ని నోబెల్ ప్రైజ్ ఇన్ ఎకనామిక్స్‌గా పిలుస్తారు. నోబెల్ బహుమతులను డిసెంబరు 10న నోబెల్ వర్ధంతి సందర్భంగా స్టాక్‌హోంలో ప్రదానం చేస్తారు.

## మేయర్ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్

### ఛండీఘర్ మేయర్ బిజెపి వశం

**ఛండీఘర్, జనవరి 30:** ఛండీఘర్ మేయర్ ఎన్నికల్లో బిజెపి విక్టరీ నమోదుచేసింది. మొత్తం ఓట్లలో 19ఓట్లు సాధించిమేయర్‌పదవిని కైవసం చేసుకుంది. ఆప్ కాంగ్రెస్ కూటమిలో 17 ఓట్లు మాత్రమే రావడం 19 ఓట్లు బిజెపిరావడంతో మేయర్ గా బిజెపి అభ్యర్థి హర్‌ప్రీత్‌కౌర్ బబ్లా ఎన్నికలయినట్లు ప్రకటించారు. ఆప్‌నుంచి ప్రేమ్‌లత మేయర్‌పదవికి పోటీపడిన సంగతి తెలిసిందే. ఛండీఘర్‌మేయర్ ఎన్నికలు ఇటు బిజెపి, అటు కాంగ్రెస్, ఆప్‌కూటమిలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. చండీఘర్‌మున్సిపల్ కార్పొరేషన్ మొత్తం 35 మంది సభ్యులున్నారు. ఎన్నికయిన కౌన్సిలర్లతోపాటు చండీఘర్ ఎంపి ఇపుడు ఎక్స్ అఫీషియో సభ్యునిగా కొనసాగుతున్నారు. ఎన్నికలకు ముందు ఆప్ 13 మంది కౌన్సిలర్లు, కాంగ్రెస్ ఆరు, బిజెపి 16, ఒక వోటు చండీఘర్ ఎంపి కాంగ్రెస్‌కు ఉన్నాయి. అయితే పోలింగ్ సరళిని చూస్తే ఖచ్చితంగా క్రాస్ ఓటింగ్ జరిగిందన్నది రుజువవుతోంది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ కౌన్సిరల్ గురుబక్స్ రావత్ బిజెపివైపు మొగ్గుచూపించారు. దీనితో పార్టీబలం 16కు పెరిగింది. రహస్య ఓటింగ్ పద్ధతిలో ఎన్నికలు జరిగాయి. నామినేటెడ్ కౌన్సిలర్ రామ్‌నీక్‌సింగ్ బేడి ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. పంజాబ్ హర్యానాహైకోర్టు రిటైర్డ్ జడ్జి జయశ్రీ ఠాకూర్‌ను స్వతంత్ర పరిశీలకురాలిగా సుప్రీంకోర్టు నియమించింది. మొత్తం ఎన్నికలప్రక్రియను విడియో చిత్రీకరించాలనికూడా సుప్రీం ఆదేశించింది.

## మహా కుంభమేళాలో అగ్నిప్రమాదం..

### 15 గుడారాలు దగ్ధం..

**ప్రయాగ్‌రాజ్, జనవరి 30:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో మరోసారి అపశ్రుతి చోటుచేసుకుంది. ప్రయాగ్‌రాజ్ సెక్టార్- 22లోని ఛట్‌నాగ్ ఘాట్ వద్ద ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో దాదాపు 15 గుడారాలు కాలిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలు అదుపు చేశారు. ఎవరికీ ప్రమాదం జరగలేదని అధికారులు వెల్లడించారు. 11 రోజుల క్రితం రెండు గ్యాస్ సిలిండర్లు పేలడంతో భారీగా మంటలు వ్యాపించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 18 టెంట్లు దగ్ధమయ్యాయి.

# అమెరికా విద్యార్థి వీసాల్లో మార్పులు



## భారత్‌పై ప్రభావం!

**వాషింగ్టన్, జనవరి 30:** విద్యార్థి వీసాల గడువు ముగిసినా అమెరికాలో అక్రమంగా ఉంటున్న వారిపై ఇప్పుడు ఆ దేశం దృష్టి కేంద్రీకరించింది. తాజాగా అమెరికాలో 'వలస చట్టాల అమలును పునరుద్ధరించడం'పై హౌస్ కమిటీ విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చట్టసభ సభ్యులు పలు సూచనలు చేశారు. 2023లో వీసా గడువు ముగిసినా.. 7,000 మంది భారతీయ విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లుచాలాకాలం అమెరికాలోనే ఉండిపోయారని సెంటర్ ఫర్ ఇమ్మిగ్రేషన్ స్టడీస్‌కు చెందిన జెస్సీకా ఎం.వాఘన్ కమిటీ దృష్టికి తీసుకొచ్చారు. కనీసం 32 దేశాలకు చెందిన విద్యార్థులు, స్టూడెంట్ ఎక్స్ఛేంజి విజిటర్లలో 20 శాతానికిపైగా వీసా గడువు దాటినా అమెరికాలోనే ఉంటున్నారని పేర్కొన్నారు. ఎఫ్, ఎం కేటగిరీల్లో వీసాలు పొందిన వారే అత్యధికంగా ఈ ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు.

అమెరికా స్కూళ్లు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో పూర్తిస్థాయి విద్యార్థిలా చదువుకొనేందుకు ఎఫ్-1 వీసాలు జారీ చేస్తారు. దీంతోపాటు సెమినార్లు, భాషపై శిక్షణలకు కూడా వాడతారు. ఇక ఎం-1 వీసాలను వృత్తివిద్యా కోర్సులు, నాన్‌అకడమిక్ అవసరాలకు, లాంగ్వేజ్ ట్రైనింగ్‌లకు వాడుతుంటారు.

'బ్రెజిల్, చైనా, కొలంబియా, ఇండియాల్లో ఒక్కోదానికి చెందిన 2,000 మందికిపైగా విద్యార్థులు వీసా గడువు ముగిసినా ఇంకా అమెరికాలోనే ఉన్నారు. వీరిలో అత్యధికంగా భారతీయుల సంఖ్య 7,000. వీసా పాలసీల్లో మార్పులు అవసరం. మారుమూల ప్రాంతాల్లో కూడా అక్రమ వలసదారులను గుర్తించి వెనక్కి పంపేలా ఇంటీరియర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానాన్ని బలోపేతం చేయాలి. చట్టంలో కాంగ్రెస్ పలు సవరణలు చేయాలి. ద్వంద్వ ఉద్దేశాలను విద్యార్థి వీసాలకు వర్తింపజేయకూడదు. దీంతోపాటు ప్రతి స్టూడెంట్ చదువు పూర్తయిన తర్వాత స్వదేశానికి వెళ్లటానికి సిద్ధంగా ఉండాలి' అని జెస్సీకా ఎం.వాఘన్ పేర్కొన్నారు.

**మొత్తం 75,000లోపే వీసాలు ఉండాలి..**

ఇక హెచ్-1బి వీసాలకు రెండేళ్లగడువు మాత్రమే ఉండాలని జెస్సీకా పేర్కొన్నారు. వీటిని అవసరాన్ని బట్టి నాలుగేళ్లకు పొడిగించుకొనేల అవకాశం ఇవ్వాలన్నారు. గ్రీన్‌కార్డు పిటిషన్ల ఆధారంగా ఆటోమేటిక్‌గా పొడిగింపులు లభించకూడదని కమిటీకి సూచించారు. 'రీసెర్చి, నాన్‌ప్రాఫిట్ సహా వీసాల సంఖ్య 75,000లోపే ఉండాలి. ప్రస్తుతం అపరిమితంగా ఉంది. ఒకవేళ వీసా సబ్‌స్క్రిప్షన్లు ఎక్కువగా ఉంటే.. అత్యధికంగా వేతనాలు చెల్లించే సంస్థకు కేటాయించాలి. ఇలా చేయడం వల్ల ఎక్కువ ప్రతిభ ఉన్న వారికి అవకాశం లభిస్తుంది. ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగులుగా చాలా పరిమిత సంఖ్యలో.. ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే వీసాలు కేటాయించాలి' అని ఆమె సూచించారు.

# గగనతలంలో విమానం, హెలికాప్టర్ ఢీ



## పోటోమాక్ నదిలో కుప్పకూలిన వైనం

## ఇప్పటివరకూ 28 మృతదేహాలు రికవరీ

**ఆర్లింగ్టన్, జనవరి 30:** అమెరికాలోని రొనాల్డ్ రీగన్ ఎయిర్‌పోర్టుకు వచ్చే క్రమంలోనే గగనతలంలో ఒక విమానం, ఆర్మీ హెలికాప్టర్లు ఢీకొనడంతో అక్కడికక్కడే కుప్పకూలాయి. ఈ ప్రమాదంలో 28 మందిమృతదేహాలను ఇప్పటివరకూ రికవరీచేసారు. అయితే ఈ ఘటనలో ఏఒక్కరూ బతికి ఉంటారని భావించడంలేదని ప్రమాద స్థితిని బట్టి అధికారులు చెపుతున్నారు. రీగన్ ఎయిర్‌పోర్టుకు సమీపంలోనే ఉన్న పోటోమాక్ నదినుంచి కొన్ని మృతదేహాలను రికవరీ చేసారు. 60 మంది ప్రయాణీకులు, నలుగురు క్రూసిబ్బందితో వస్తున్న ఈ విమానం ఇక కొద్దిసేట్లో రొనాల్డ్ రీగన్ విమానాశ్రయంలో ల్యాండ్ అవుతుందనగా ఈప్రమాదం చోటుచేసుకుందని ఈప్రమాదంలో అమెరికా ఆర్మీకి చెందిన బ్లాక్ హాక్ హెలికాప్టర్ కూడా ధ్వంసం అయినట్లు వాషింగ్టన్ డిసి అధికారులు చెపుతున్నారు. వాషింగ్టన్ ఫైర్ చీఫ్ జాన్ డోన్నెల్లీ మాట్లాడుతూ ఈప్రమాదంలో ఎవ్వరూ బతికి ఉంటారని అనుకోవడంలేదన్నారు. సహాయ కార్యక్రమాలతోపాటు బాడీల రికవరీకి కూడా కృషిచేస్తున్నా మన్నారు. బుధవారం రాత్రి వేళ ఈ ప్రమాదం చోటుచేసుకుంది. అమెరికన్‌ఎయిర్‌లైన్స్ అనుబంధ సంస్థ ఈ బాంబార్డియర్ విమానాన్ని నడుపుతోంది. అదేక్రమంలో ఆర్మీ హెలికాప్టర్ కూడా పైలట్లకు సిబ్బందికి శిక్షణనిస్తోంది. అత్యంతశీతలనదిగా ఉన్న పోటోమాక్ నదిలోనే గగనతలంలో ఢీకొని కూలిపోయాయి. క్రాష్ క్రాష్ అన్న శబ్దాలు బిగ్గర వినిపించాయి. బ్లాక్‌హాక్ హెలికాప్టర్ కూడా ముగ్గురు సైనికులతో వెళుతోంది. అత్యవసర సిబ్బంది సుమారు 300 మందికిపైగా ఇపుడు మృతదేహాల రికవరీకి పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈప్రమాదంపై దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు. ఈప్రమాదంపట్ల విచారం వ్యక్తం చేస్తూనే ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలపై తీవ్ర విమర్శలుచేసారు. విమానం ఖచ్చితమైన రూటులోఉన్నపుడు హెలికాప్టర్‌నేరుగా విమానం వైపునకు ఎలా వస్తుందని స్పష్టంగా ఉన్న రాత్రివేళ కూడా ఇలా జరిగితే ఎలా ఇందుకు ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్ వ్యవస్థలదే బాధ్యత కాదా అని ఆయన ట్రూత్‌సోషల్‌మీడియాలో పోస్టుచేసారు. ఫెడరల్ ఏవియేషన్ పాలనా యంత్రాంగం ముందు విచారణకు ఆదేశించింది. రీగన్ విమానాశ్రయంలోకి అన్ని విమానాల రాకపోకలను నిషేధించింది. శుక్రవారం ఉదయం వరకూ కూడా విమానాల ల్యాండింగ్‌ను నిలిపివేసింది. అమెరికన్ ఎయిర్‌లైన్స్‌సిఇఒ ఒక విడియో విడుదలచేస్తూ తీవ్ర విచారం కలిగిస్తోందని పేర్కొన్నారు.

అమెరికా కన్సాస్ సెనేటర్ రోజర్ మార్షల్ మాట్లాడుతూ ఈప్రమాదం అంతా ఒక క్షణంలో జరిగిపోయిందని అన్నారు. అత్యాధునిక సాంకేతికపరిజ్ఞానంతో ఉన్న విమానం ఒక మిలిటరీ హెలికాప్టర్‌ను ఎలా ఢీకొట్టిందన్న అంశంపై విచారణ జరుపుతున్నారు. వాషింగ్టన్ గగనతలం నిత్యం రద్దీగా ఉంటుంది. తక్కువ ఎత్తులోనే విమానాలు రాకపోకలు సాగిస్తుంటారు. మిలిటరీ, ప్రభుత్వ హెలికాప్టర్లు కూడా వివిధ ప్రాంతాలకు తగిన ఎత్తుల్లో వెళుతుంటాయి. రాత్రిపగలు కూడా రాకపోకలు సాగిస్తూనే ఉంటాయి. ఇలా తక్కువ ఎత్తులో గగనతలంలో రద్దీగా రాకపోకలు సాగించడంపైనా ఇపుడు విచారణ సాగిస్తున్నారు.

# యమునలో అమోనియం స్థాయిలు అధికంగా ఉన్నాయన్న ఆప్




## తగిన ఆధారాలు చూపాలన్న ఇసి!

**న్యూఢిల్లీ, జనవరి 30:** యమునా నదిలో అమోనియా స్థాయిలు పెరగడాన్ని రెండు దేశాల మధ్య యుద్ధంలా చూడొద్దని ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్‌కు ఎన్నికల సంఘం సూచించింది. హర్యానా ప్రభుత్వం యమునా నదిలోకి పారిశ్రామిక వ్యర్థాలను వదులుతోందని కేజ్రీవాల్ ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆరోపణలపై ఇసి జారీ చేసిన నోటీసులకు ఆయన సమాధానమిచ్చారు. దీనిపై తాజాగా ఇసి ప్రతిస్పందించింది. యమునా నదిలో అమోనియా పెరుగుదలను నరమేధం, రెండు దేశాల మధ్య యుద్ధంలా చూడొద్దని ఇసి కేజ్రీవాల్‌కు సూచించింది. వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని పెంచడంతో పాటు అశాంతిని కలిగించేలా తీవ్రమైన వ్యాఖ్యలు చేసిన మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని కోరింది. పెరిగిన అమోనియా స్థాయిలను విషప్రయోగం అనే అంశంతో కలపకుండా నదిలోని నీటి స్వభావం, పరిణామం, విషపూరితమైన విధానం, దాన్ని గుర్తించే పద్ధతులపై సరైన సాక్ష్యాలను అందించేందుకు మరో అవకాశం కల్పించింది. శుక్రవారం ఉదయం 11 గంటలలోపు ఆయా సాక్ష్యాలను ఢిల్లీ జల్ బోర్డుకు సమర్పించాలని ఆదేశించింది. లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. హర్యానా నుంచి ఢిల్లీకి ప్రవహిస్తున్న యమునా నదిలో అమోనియం స్థాయిలు ఆరురెట్లు అధికంగా ఉన్నాయని ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం వాదిస్తోంది. వీటివల్ల నగరవాసులకు ఆరోగ్యసమస్యలు వస్తాయని, ఈ విషయాలన్నీ తెలిసినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే పారిశ్రామిక వ్యర్థాలను డంప్ చేస్తున్నారని ఆరోపిస్తోంది.

ఈ క్రమంలో నదిలో విషం కలపడం ద్వారా ప్రజలను హతమార్చాలని అక్కడి బిజెపి ప్రభుత్వం చూస్తోందని కేజ్రీవాల్ ఇటీవల సంచలన ఆరోపణలు చేశారు.

మరోవైపు ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ కూడా యమునను కలుషితం చేయడం 'జల ఉగ్రవాదం'గా పేర్కొన్నారు. ఈఆరోపణలపై స్పందించిన ఇసి తగిన ఆధారాలు చూపించాలని ఆప్‌ను ఆదేశించింది. దీనికి కేజ్రీవాల్ స్పందించగా, తాజాగా ఇసి ప్రతిస్పందించింది.



# రేప్‌కేసులో యుపి ఎంపి రాకేష్ రాథోడ్ అరెస్టు

**న్యూఢిల్లీ, జనవరి 30:** కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు రాకేష్ రాథోడ్‌ను ఒక అత్యాచారం కేసులో పోలీసులు అరెస్టుచేసారు. ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్ ఎంపిగా ఎన్నికైన రాకేష్ మీడియా సమావేశం నిర్వహిస్తుండగానే పోలీసులు వచ్చి అరెస్టుచేసారు. రాథోర్‌పై పోలీసులు కేసునమోదు చేసారు. యుపి కాంగ్రెస్ యూనిట్‌కు ప్రధాన కార్యదర్శిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఒక మహిళ ఆయనపై ఈనెల 17వ తేదీ ఫిర్యాదుచేసింది. గడచిన నాలుగేళ్లుగా తనపై లైంగిక దాడికి పాల్పడుతున్నట్లు ఆమె ఫిర్యాదుచేసింది. తనను పెళ్లిచేసుకుంటానని నమ్మించాడని, తనకు మంచి రాజకీయ కెరీర్‌ను ఇస్తానని నమ్మబలికి తనను లొంగదీసుకున్నాడని ఆమె తెలిపింది. ఆమె రాకేష్ తనతో మాట్లాడిన కాల్‌రికార్డులు, కాల్స్ వివరాలు, రికార్డింగ్‌లను కూడా పోలీసులకు షేర్‌చేసింది. గత వారంలోనే మహిళ భర్త వేరుగా ఒక ఫిర్యాదుచేసారు. ఐదుగురు వ్యక్తులపై ఆయన ఫిర్యాదుసాడు. వారిలో రాథోడ్, ఆయన కుమారుడిపైనా నమోదుచేసిన కేసును సెటిల్‌చేసుకోవాలని బెదిరిస్తున్నారని ఆరోపించారు. అంతకుముందు అలహాబాద్ హైకోర్టు లక్నోబెంచ్ రాథోడ్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించి వెంటనే లొంగిపోవాలని ఆదేశించింది.

హైకోర్టుకువెళ్లడానికి ముందు ఎంపిఎమ్మెల్యే కోర్టుకూడా ఆయనముందస్తు బెయిల్‌ను తిరస్కరించింది. కాంగ్రెస్‌లో చేరే ముందు రాథోర్ యుపి అసెంబ్లీఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా కూడా కొనసాగారు. ఆ తర్వాత స్వతంత్ర అభ్యర్థిగా కూడా పోటీపడ్డారు. అంతకు ముందుయుపి మాజీ సీఎం మాయా వతికి చెందిన బహుజన్ సమాజ్ పార్టీలో కూడా కొనసాగారు.

# మహాకుంభ్‌మేళాలో వివిఐపి పాస్‌ల రద్దు

## ట్రాఫిక్ క్లియరెన్స్‌కోసం చిరువ్యాపారాల తొలగింపు

## మహాకుంభ్ నగర్ మొత్తం నో వెహికల్ జోన్

**మహాకుంభ్‌నగర్, (యుపి), జనవరి 30:** ప్రయాగరాజ్‌లోజరుగుతున్న కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో 30 మంది మృతిచెంది 90 మందివరకూ గాయపడటంతో అధికారులు వెంటనే సర్దుబాటు చర్యలుచేపట్టారు. కుంభమేళా జరుగుతున్న ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గాప్రకటించారు. వివిఐపి పాస్‌లన్నింటినీ రద్దు చేసారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకు రోడ్లన్నీ కూడా వన్‌వేగా మార్చారు. మౌని అమావాస్యను పురస్కరించుకుని పవిత్రస్నానాలు ఆచరించేందుకు లక్షలాది మంది ఒక్కసారిగా తోసుకురావడంతో సంగమ ప్రాంతంలో తొక్కిసలాటజరిగింది. ఈ ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో అప్రమత్తం అయిన సీఎం యోగి పలు జిల్లాలపోలీసులు అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులను నియంత్రించేందుకు పలుసూచనలు కూడా చేసారు. మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి రాకుండా అన్ని వాహనాలకు ఎంట్రీ పాస్‌లు రద్దుచేసారు. ప్రయాగరాజ్ చుట్టుపక్కల జిల్లాలనుంచి వస్తున్న వాహనాలను సరిహద్దుల్లోనే నిలిపివేస్తున్నారు. ఫిబ్రవరి 4 వరకూ నగరంలోకి రాకుండా నాలుగు చక్రాల వాహనాలను నిషేధించారు. రోడ్డుపక్కల చిరుతిళ్లను విక్రయించే వారందరినీ ఖాళీప్రదేశాల్లోకి తరలించి ట్రాఫిక్‌ను క్లియర్‌చేయాలని సీఎం యోగి ఆదేశించారు.

ఇదిలా ఉంటే వచ్చే నెల మూడో తేదీ వసంత పంచమి సందర్భంగామూడో అమృత్‌స్నానాలు జరుగుతాయి. ఆరోజు కూడా భక్తులుభారీగా అమృత్‌స్నానాలకు తరలివచ్చే అవకాశం ఉంది. దాంతో మళ్లీ తొక్కిసలాట లాంటి దుర్ఘటన పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఆప్రాంతాన్ని గురువారం రాష్ట్రప్రధాన కార్యదర్శి మనోజ్‌కుమార్ సింగ్, డిజిపి ప్రశాంత్‌కుమార్‌లు పరిశీలించారు. అంతేకాకుండా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటపై సమగ్ర విచారణ జరిపించాలని సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యాం దాఖలయింది. తొక్కిసలాటకు సంబంధించిన నివేదిక కోరాలని డిమాండ్‌చేస్తూ బాధ్యులైన అధికారులపై చర్చలు తీసుకోవాలని ఆదేశించాలని పిటిషనర్‌కోరారు. కేంద్ర ప్రభుత్వం,యుపితో సహా అన్నిరాష్ట్రాలను పార్టీలుగాచేర్చారు.

# బంగ్లా ప్రధాన సలహాదారు యూనస్‌తో జార్జిసోరస్ కుమారుడు భేటీ

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎఫెక్ట్

**ఢాకా, జనవరి 30:** వివాదాస్పద అమెరికన్ బిలియనీర్, ఓపెన్ సొసైటీ ఫౌండేషన్ అధినేత జార్జిసోరస్ కుమారుడు అలెక్స్.. బంగ్లాదేశ్ ముఖ్య సలహాదారు మహమ్మద్ యూనస్‌తో భేటీ అయ్యారు. ఆ దేశానికి నిధులను నిలిపేస్తూ ట్రంప్ నిర్ణయం తీసుకొన్నాక ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. మూడు నెలల వ్యవధిలోనే వీరిద్దరూ భేటీ కావడం ఇది రెండోసారి. ఓపెన్ సొసైటీ ఫౌండేషన్‌కు చెందిన కీలక వ్యక్తులు చీఫ్ ఇంటీరియం అడ్వైజర్‌తో భేటీ అయ్యారని యూనస్ ఆఫీస్ ఎక్స్‌లో పోస్టు చేసింది. 'బంగ్లాదేశ్ ఆర్థిక వ్యవస్థను ఎలా పునరుద్ధరించాలని, అసత్య ప్రచారాలతో ఎలా పోరాడాలో, కీలక ఆర్థిక సంస్కరణలు వంటి అంశాలపై చర్చించారు. అని యూనస్ ఆఫీసు పేర్కొంది. వీటితోపాటు రోహింగ్యా సంక్షోభం వంటి వాటిపైనా మాట్లాడినట్లు స్థానిక మీడియా పేర్కొంది. సోరస్‌కు చెందిన ఓఎస్‌ఎఫ్ తూర్పు ఐరోపా, పశ్చిమాసియా, లాటిన్ అమెరికాలోని కొన్ని దేశాల్లో ప్రభుత్వాల మార్పిడిని ప్రోత్సహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. బంగ్లాదేశ్‌లో హసీనా ప్రభుత్వ పతనంలో కూడా కీలకపాత్ర పోషించారని ప్రచారంలో ఉంది.

యుఎస్ ఎయిడ్ నుంచి వివిద దేశాలకు అందుతున్న సాయాన్ని ట్రంప్ సర్కారు 90 రోజులపాటు నిలిపివేసింది. ఈ జాబితాలో బంగ్లాదేశ్ కూడా ఉంది. దీంతో యుఎస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వానికి చిక్కులు ఎదురుకానున్నాయి.

ఆసియాలోనే యుఎస్‌ఎయిడ్ అతిపెద్ద సాయం బంగ్లాదేశ్‌కు అందుతుంది. ముఖ్యంగా ఆహార, ఆరోగ్యం, పాలన, విద్య, పర్యావరణం సంబంధిత రంగాల్లో వీటిని వినియోగించేవారు. 2024లో అమెరికా నుంచి 202 మిలియన్ డాలర్లు అందాయి.

# ప్రొఫెసర్‌ను పెళ్లాడిన విద్యార్థి

## బెంగాల్‌లో వింత సంఘటన వైరల్

**కోల్‌కత్తా, జనవరి 30:** బెంగాల్‌లోని మౌలానా అబుల్ కలామ్ అజాద్ యూనివర్సిటీకి అనుబంధంగా ఉన్న హరింఘటా టెక్నాలజీ కాలేజీలో ఒక ప్రొఫెసర్ అదే కళాశాలలో చదువుతున్న విద్యార్థిని పెళ్లాడింది. కోల్‌కత్తాకు 150 కిలో మీటర్ల దూరంలో ఉన్న నదియాలో ఈసంఘటన జరిగింది. పాయల్ బెనర్జీ అనే సైకాలజీ ప్రొఫెసర్ తన విభాగంలోనే చదువుతున్న విద్యార్థిని పెళ్లాడిందని విడియోల్లో రుజువయింది. ఆమె పెళ్లిందడలు, వధువు దుస్తులు అలంకారంలో కనిపించింది. అయితే ఇది నిజమైన పెళ్లికాదని, అకడమిక్ కసరత్తుల్లో భాగంగా అంతర్గత వినియోగంకోసం జరిగినదేనని ఆమె వాదిస్తోంది. హల్దీ వేడుకలు, పూలదండలు మార్చుకోవడం వంటివి తరగతి గదిలోనే జరిగాయి. ఈసంఘటనను తీవ్రంగా పరిగణించిన వర్సిటీ అధికారులు ఆమెను సెలవుపై వెళ్లాలని ఆదేశించి దర్యాప్తునకు ఆదేశించారు. ఇందుకోసం ముగ్గురుసభ్యుల ప్యానెల్‌ను కూడా ఏర్పాటుచేసి దోషులుగా ఎవరుతేలినా కఠిన చర్యలు తీసుకుంటామని వర్సిటీ అధికారులు చెప్పారు. సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న విడియోల్లో విద్యార్థిపై హల్దీని చల్లారు. హిందూ వివాహ వేడుకల్లో ఈ వేడుక జరుగుతుంది. మరో విడియోలు ఇద్దరూ దండలు మార్చుకుని పవిత్ర అగ్నిగుండం తరహాలో ఒక క్యాండిల్‌చుట్టూ ఏడు అడుగులు నడిచినట్లు కనిపిస్తోంది. అలాగే విద్యార్థి కూడా ఆమె నుదుటిపై సిందూరం పెట్టాడు. అంతేకాకుండా ఆమెకు రోజాపువ్వును ఆఫర్‌చేసాడు. విద్యార్థి ప్రొఫెసర్ సంతకాలతో ఉన్న యూనివర్సిటీ లెటర్‌హెడ్‌పై ఆమె ఆతడు ఒకరికొకరు ఇష్టపడుతున్నట్లు అందుకే పెళ్లిచేసుకున్నట్లు సంతకాలున్న పత్రం కూడా వైరల్ అయింది. ఏళ్లతరబడి సైకాలజీ ప్రొఫెసర్‌గా బెనర్జీ పనిచేస్తోంది. అయితే సైకలాజికల్ డ్రామాలో ఇదొక భాగమని తన బోధనా తీరును తరగతుల్లో కూడా ఆమె ఈవిధంగా వివరిస్తుందని ఈ విడియోలు ఆమెను అప్రతిష్టపాలుచేయడానికే వైరల్‌చేసారని ఆమె ఆరోపిస్తోంది. అయితే ఈ తతంగం మొత్తంపై విద్యార్థి మాత్రం ఎలాంటి వ్యాఖ్యలుచేయలేదు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేయడం పక్కా

## - జిల్లాలో హార్టికల్చర్ ఎయిర్ పోర్టు ఏర్పాటు - వచ్చే ఆర్థిక సంవత్సరానికి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాల అమలు :మంత్రి పయ్యావుల కేశవ్




**ఉరవకొండ, జనవరి 30 ప్రభాతవార్త** గత వైఎస్సార్సీపీ పాలకుల ఆర్థిక విధ్వంసం, అరాచకం కారణంగా భారతదేశం మొత్తం మీద ఆంధ్రప్రదేశ్ కు అప్పు తీసుకోవడానికి అర్హత, శక్తి లేదని నీతి అయోగ్ తేల్చి మన రాష్ట్రానికి సున్నా మార్కులు వేసిందని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గురువారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం కింద డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లు మంజూరైన రైతులకు పరికరాలను పంపిణీ చేసే కార్యక్రమంలో మంత్రి అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఆర్థిక విధ్వంసం జరిగిన రాష్ట్రంలో ఒక్కసారిగా అద్భుతాలు చేయడం అనేది సాధ్యమయ్యే పని కాదన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత ప్లానింగ్ కమిషన్ కాకుండా నీతి అయోగ్ సంస్థను ఏర్పాటు చేశారన్నారు. వారం రోజుల కిందట భారతదేశం ఆర్థిక వ్యవస్థకి మార్గదర్శిగా నిలబడే వ్యవస్థ అయిన నీతి అయోగ్ సంస్థ దేశంలో అన్ని రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థ ఎలా ఉండాలని అధ్యయనం చేసిందని, దేశంలో ప్రధానంగా 18 రాష్ట్రాలను తీసుకోవడం జరిగిందని, 18 రాష్ట్రాలలో మన రాష్ట్రం 17వ స్థానంలో ఉందని, మన తర్వాత చివరిగా పంజాబ్ రాష్ట్రం ఉందన్నారు. ఆర్థికంగా ఐదు ఫ్యాక్టర్లను పెట్టుకొని ఏరంగంలో ఎవరెవరు ఎలా ఉన్నారు అని చూస్తే అన్ని రంగాల్లోనూ మన రాష్ట్రం 17వ స్థానంలో ఉందని తెలిపారు. వారు అప్పు తీసుకునే శక్తి ఉందా లేదా అనేది ప్రత్యేకంగా సర్వే చేశారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం కింద జిల్లా 37,500 హెక్టార్లు అనగా లక్ష ఎకరాలు లక్ష్యం ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో ప్రభుత్వాలు ఉమ్మడి అనంత జిల్లాకు 34 వేల హెక్టార్ల లక్ష్యం ఇవ్వడం జరిగిందని, ఈరోజు విడిపోయిన సగం జిల్లాకే లక్ష ఎకరాలు లక్ష్యం పెట్టుకున్నామన్నారు. జిల్లా రైతాంగం రుణం తీసుకునే బాధ్యత తమ పార్టీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రజా ప్రతినిధులపై ఉందని గుర్తుపెట్టుకుని పనిచేస్తున్నామని, ప్రతి రంగంలోనూ మార్పులు చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. 18 రాష్ట్రాలకు ఎంతో కొంత అప్పు తీసుకునే అవకాశం ఉంది, తిరిగి కట్టే శక్తి ఉంది, కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇక అప్పు తీసుకునే శక్తి లేదని తేల్చి చెప్పిందని, ఇది ఈ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అని, ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి నుంచే అప్పులు మొదలయ్యాయని, అప్పులు ఉన్నాయనే సాకు చూపించి తప్పించుకోవాలనే ఆలోచన లేదని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలను అమలు చేయడం పక్కా అని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు ఇవ్వడం పక్కా అని తెలియజేశారని, అప్పులు ఉన్న పరిస్థితి నుంచి నిలుదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. పాఠశాలలు రీఓపెనింగ్ లోపలే తల్లికి వందనం పేరుతో 15,000 రూపాయలను ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టంగా ప్రకటించారని, వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని, ఇప్పటికే దీపం 2 కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకాన్ని ప్రారంభించామని, భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఇవ్వనంత ఎక్కువగా, అత్యంత ఎక్కువ జనాభాకు పెన్షన్లు ఇస్తున్నామన్నారు. ఆర్థికంగా భారమైన సరే ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని సమతూకంగా తీసుకుపోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, టీం చంద్రబాబు పనిచేస్తుందన్నారు.

ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ కూటమికి ఓటు వేసి ప్రభుత్వాన్ని మార్చి ప్రజలు చూపించిన విజ్ఞత ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తును కాపాడిందన్నారు.

# పేరుకు వంద పడకల ఆసుపత్రి - నెలలో 20 ఆపరేషన్లు కూడా లేవు

## డాక్టర్లు ఉన్నా కొంతమందిపైనే ఒత్తిడి, వారు కూడా సెలవు తీసుకోనున్నట్లు సమాచారం

**శ్రీకాళహస్తి,జనవరి 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో 1999లో అప్పటి ఇప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చొరవతో ప్రపంచ బ్యాంకు నిధులు రూ.5కోట్లతో ఇక్కడ అప్పటి వరకు ఉన్న 30 పడకల ఆసుపత్రి స్థానంలో 11 ఎకరాల విస్తీర్ణంలో వంద పడకల ఆసుపత్రిని నిర్మించి ప్రారంభించారు. గత ప్రభుత్వ హాయంలో ఈ ఆసుపత్రిని 200 పడకలకు పెంచుటకు రూ.8కోట్లు వెచ్చించి రెండవ అంతస్తు నిర్మాణం చేపట్టారు.అయితే ఈ ప్రభుత్వాసుపత్రి కరోనా కాలంలో ఎంతో ఉపయోగపడింది. జవాబుదారి తనంతో పని చేసే డాక్టర్లతో సేవలందించింది. ముఖ్యంగా కరోనా కాలంలో ఇక్కడ పని చేసిన డాక్టర్ కిరణ్‌కుమార్ సేవలు అనిర్వచనీయంగా ప్రసంశలందుకుంది. అయితే అలాంటి ఆసుపత్రిలో నేడు పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. శ్రీకాళహస్తి లో నిరుపేదలకు వైద్యసేవలందించుటకు దీర్ఘకాలం నియోజక వర్గాన్ని పరిపాలించిన బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అందించిన సేవలు సాధించిన ప్రగతి ఈ ప్రాంత ప్రజలు మరువరు. ఇక్కడి ప్రజలు కిడ్ని వ్యాధులతో బాధపడుతూ తిరుపతి, నెల్లూరు,చెన్నై వెళ్ళటానికి ఆర్థిక స్థోమత లేక పడుతున్న తిప్పలను చూసి ఇక్కడ డయాల్సిస్ కేంద్రాన్ని ఏర్పాటుకు అప్పటి వైద్యఆరోగ్యశాఖ మంత్రి వద్దకు పలుమార్లు తిరిగి తిరిగి సాధించారు. ఈ సాధనలో బొజ్జల బృందమ్మ పాత్రను నాటి సభలో మంత్రి ప్రశంసించటం గమనించదగ్గ విషయం.అలాగే ఆసుపత్రిలోని రోగుల అటెండర్లకు మధ్యాహ్నం దేవస్థానం నుంచి భోజనం అందించుటకు గోపాలకృష్ణారెడ్డి తీసుకున్న నిర్ణయం గొప్పదిగా చెప్పవచ్చు. ఆపరేషన్లు చేసే వైద్యులపై వత్తిడి తెస్తున్నారు. ఇక ఆపరేషన్లు చేసే వైద్యులకు అందాల్సిన ఆరోగ్య నగదు గత మూడు సంవత్సరాలుగా అందలేదంటే ఆశ్చర్యం కలగకమానదు. జనరల్ సర్జన్‌ను నియమించుకోవాలని సాక్షాత్తు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ సూచించినా నియమించలేదంటే నిర్లక్ష్యం కంటికి కనిపిస్తోంది. గత ప్రభుత్వ హాయాంలో రూ.8కోట్లతో నిర్మించిన రెండవ అంతస్థ ఆసుపత్రి భవనాలు నాణ్యత ఎంతో ఇటీవల కురిసిన వర్షాలకే ఉరిసిందంటే ఇక చెప్పక్కర్లేదు. ఈ ఆసుపత్రిలో సదుపాయాల కల్పనకు స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి చేయని ప్రయత్నం అంటూ లేదు. పలుమార్లు వైద్యఆరోగ్యశాఖ మంత్రిని అభ్యర్థిస్తున్నారు.ఇక ఆసుపత్రిలోని జనన మరణ నమోదు వార్డులో రోగులు నిలబడటానికే పరిమితం కనీసం కూర్చొటానికి బెంచీలు లేదు. ఇక 150 గదుల ఆసుపత్రిలో జనవరి నెలలో చేసిన ఆపరేషన్ల సంఖ్య చూస్తే ఆశ్చర్యమేస్తుంది. సిజేరియన్ ఆపరేసన్లు 7 ట్యూబెక్టమి ఆపరేషన్లు 6 మాత్రమే.ఇక్కడ రేడియాలజిస్లు లేరు. జనరల్ మెడిసిన్ డాక్టర్ లేదు. ఇఎన్‌టి డాక్టర్ ఉన్నా ఆమెను బయట క్యాంపులకు తిప్పుతున్నారు.ఇక్కడి ఆసుపత్రిలో ఇద్దరు గైనకాలజిస్టులుంటే డాక్టర్ హారిత వత్తిడి తట్టుకోలేక గురువారం నుంచి సెలవులో వెళ్ళినట్లు సమాచారం. ఇక గర్భిణీస్త్రీలకు సిజేరియన్లు తప్ప సాధారణ కాన్పులు చేసేవారు కరువయ్యారు. ఇక్కడి ఆస్పత్రిలో ఆపరేషన్లు చేసే డాక్టర్లు ఉండగా కొంతమందిపైనే వత్తిడి తీసుకు వస్తుండడంతో వారు కూడా సెలవు తీసు కోనున్నట్లు సమాచారం. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రోగుల కంటే డాక్టర్లు, సిబ్బందే ఎక్కువ అని చెప్పవచ్చు.నిరుపేదల కోసం ప్రభుత్వం కోట్లు వెచ్చిస్తుంటే ఇక్కడి ఆసుపత్రికి వెళ్ళిన నిరుపేదలకు నిరాశ ఎదురౌతుంది. మత్తుఇచ్చే డాక్టర్ సూచనలతో రోగులు భయపడి బయటి వైద్యానికి వెళుతున్నారు.ప్రభుత్వం ఏమో ప్రతి కాన్పు ఆసుపత్రిలోనే జరగాలని ఆదేశిస్తున్నారు.



ఆసుపత్రిలో కూర్చోటానికి బల్లలు లేక నిల్చున్న పేషెంట్లు

# ప్రశ్నార్థకమైన పశువైద్య విద్యార్థుల భవితవ్యం

**గరివిడి (విజయనగరం), జనవరి 30 ప్రభాతవార్త :** ఉత్తరాంధ్రలో ఉన్న ఏకైక పవువైద్య కళాశాల విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. విసిఐ అనుమతులు రాకపోవడంతో వారు పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. నాలుగో సంవత్సరం పూర్తి చేసి ఏప్రిల్ నెలలో ఇంట్రిషిప్‌కి వెళుతున్న ఈ కళాశాలకు చెందిన 69 మంది మొదటి బ్యాచ్ విద్యార్థులు తమ పరిస్థితి తలచుకుని ఆందోళన చెందుతున్నారు. కష్టపడిన చదవుకి గుర్తింపు లేని పరిస్థితి ఏర్పడటంతో వారు తీవ్ర వేదనకు లోనవుతున్నారు. చదువుపై దృష్టి పెట్టలేని స్థితతిలో కొట్టుమిట్టాడుతున్నారు. నాలుగేళ్ళు చదివిన విద్యకు గుర్తింపు లేదు. సర్టిఫికేట్ చెల్లు బాటు కాదు, పిజికి అనుమతి లేని పరిస్థితి ఏర్పడిందని విద్యార్థి లోకం గగ్గోలు పెడుతోంది. తమ భవిష్యత్ తలచుకుని విద్యార్థులు రోడెక్కి ఆందోళనకు సిద్దమయ్యారు. దర్నాతో ప్రభుత్వం దృష్టికి తమ సమస్య తీసుకెళ్లారు. న్యూ ఢిల్లీ పశు వైద్య మండలి అనుమతి లేకపోవడంతో ఇక్కడ పశువైద్య విద్యలో పట్టా పొందిన విద్యార్థులకు పట్టా చెల్లుబాటు కాదు. అలాగే పిజి చదివేందుకు అవకాశం ఉండదు. ఇతర దేశాలకు వెళ్ళి చదివేండుదకు అనుమతి రాదు. రాష్ట్రంలో తిరుపతి, గన్నవరం, ప్రొద్దుటూరు, గరివిడిలో పశువైద్య కళాశాలలు ప్రభుత్వం నెలకొల్పింది. మిగతా మూడు కళాశాలలకు వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (న్యూఢిల్లీ) అనుమతులు మంజూరు అయ్యాయి. ఆయా కళాశాలల్లో అవసరమైన మేరకు ప్రొఫెసర్‌లు ఉన్నారు. భవనాలు, ఇతర మౌళిక సౌకర్యాలు ఉన్నాయి. 2020లో గరివిడి పశువైద్య కళాశాల ఏర్పాటైంది. అయితే కళాశాలకు అవసరమైన మేరకు మౌళిక సౌకర్యాలు లేవు, పశువైద్య కళాశాలకు అనువైన విధంగా భవనాలు లేవు 65 మంది ప్రొఫెసర్‌లు ఉండాల్సిన స్థితిలో కేవలం 40 మంది ఉన్నారు. వారిలో ఇటీవల 18 మందిని డిప్యూటేషన్‌పై తిరుపతి, గన్నవరం కళాశాలకు బదిలీ చేశారు. నవంబర్‌లో విసిఐ బృందం కళాశాల పరిశీలనకు వచ్చే సమయంలో తిరుపతి, గన్నవరం ఒనుంచి ప్రొఫెసర్‌లను ఇక్కడ కళాశాలకు బిదిలీ చేసిన అధికారులు ఇన్స్పెక్షన్ అయిన మూడు నెలల్లోనే మళ్ళీ 18 మంది ప్రొఫెసర్‌లను డిప్యూటేషన్‌పై పంపారు.



## జర్నలిస్ట్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ.జనవరి30,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్2025 క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. ఏపీపీజెఏ సభ్యులు సీఎంను సచివాలయంలో కలిసి ఆయన చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరింపజేశారు. క్యాలెండర్‌లో పొందుపరిచిన ఫోటోలను సీఎం ఆసక్తిగా చూశారు. ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన వారిలో ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు విజయ భాస్కర్, నారాయణ, మహేష్, ప్రశాంత్, సతీష్ ఉన్నారు.




# డంపింగ్‌యార్డ్ లేని రాష్ట్రంగా నిలపడమే లక్ష్యం: బిఐఎస్

## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మరాజు పట్టాభి

**విజయవాడ, జనవరి 30, ప్రభాతవార్త :** దేశంలోనే డంపింగ్‌యార్డ్‌లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిలపడమే లక్ష్యంగా తాము పనిచేస్తామని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ శాస్త్రవేత్త డి అండ్ జాయింట్ డైరెక్టర్ ఎం రమాకాంత్ సాగర్ వెల్లడించారు. ఘన వ్యర్థాల నిర్వహణ కోసం బిఐఎస్ నిర్వహిస్తున్న మనక్‌మందన్ కార్యక్రమాన్ని విజయవాడలో నిర్వహించగా ముఖ్య అతిథిగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మరాజు పట్టాభి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమాకాంత్‌సాగర్ ప్రసంగిస్తూ ఘనవ్యర్థాల విభజన, సరైన సేకరణపై దృష్టిసారించడంపై అవగాహన కల్పిస్తు ప్రసంగించారు. వాణిజ్య సౌకర్యాలు పర్యావరణ పరంగా స్థిరమైన పద్ధతులు అవలంబించడానికి ఈ మనక్‌మందన్ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నామన్నారు. కాలుష్యం తగ్గింపు, రీసైక్లింగ్ ప్రోత్సహించడం ద్వారా ప్రపంచానికి సవాల్‌గా మారిన ఘనవ్యర్థాల నిర్వహణను సమర్థంగా నిర్వహించడం సులభమవుతుందన్నారు. బిఐఎస్ శాస్త్రవేత్త మరియు డిప్యూటి డైరెక్టర్ డి అఖిల్ తన సాంకేతిక ప్రజంటేషన్ ద్వారా బిఐఎస్ మరియు ఉత్పత్తి ధృవీకరణ యొక్క వివిధ కార్యకలాపాలను వివరించారు. ఐఎస్ 18520-2024 ఘనవ్యర్థాల నిర్వహణ వాణిజ్యసౌకర్యాల్లో విభజన సేకరణ మరియు వినియోగం, దుకాణాలు, మార్కెట్లు, మాల్స్ మొదలైన వాటిలో ఎలా నిర్వహించాలో సోదాహరణంగా వివరించారు. బిఐఎస్ రూపొందించిన నిర్ధిష్ట మార్గదర్శకాలను సవివరంగా విపులీకరించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మరాజు పట్టాభిరాం మాట్లాడుతూ బిఐఎస్ రూపొందించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ రాష్ట్రమంతటా ఘనవ్యర్థాల సేకరణ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా 250 మంది పట్టణ, స్థానిక సంస్థలనుండి ప్రతినిధులు హాజరయ్యారు.

# గాంధీజీపై పరిశోధనాత్మకంగా పాఠ్యాంశాల్లో పొందుపర్చాలి

## నాస్తికకేంద్రం అధ్యక్షుడు డా.సమరం

**విజయవాడ. జనవరి31,ప్రభాత వార్తప్రతి నిధి:** మహాత్మాగాంధీ జీవన విధానం,జాతీయోద్యమ రథసారధిగా ఆయన నిర్వహించిన పాత్రపై మరింత సమగ్రంగా పరిశోధనాత్మకంగా పాఠ్యంశాల్లో పొందుపర్చాలని విజయ వాడ నాస్తిక కేంద్రంలో గురువారం జరిగిన జాతిపిత వర్ధంతి కార్యక్రమంలో పలువురు వక్తలు కోరారు. ఆయన సహాయక సేవలు ,కుష్టు వ్యాధి నివారణ తదితర కార్యక్రమాలు గురించి నేటి తరానికి వివరించారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో గాంధీ స్మృతిలో భాగంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. నాస్తికకేంద్రం అధ్యక్షులు డా సమరం మాట్లాడుతూ అహింసే మార్గంగా జీవించిన గాంధీజీ గురించి మరింత విశ్లేషణాత్మక పరిశోధనలు జరగాలని ఆకాంక్షించారు. రష్మి మాట్లాడుతూ గాంధీ ,గోరాల సంభాషణలకు గల చారిత్రాత్మక ప్రాధాన్యతను వివరించారు. గాంధీజీ స్మృతి దినాన్ని ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవం గా జరుపుకుంటున్నారు వాసవ్య మహిళా మండలి మెడికల్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డా పి. దీక్ష తన ప్రసంగంలో గాంధీజీ కుష్ఠు వ్యాధిగ్రస్తుల కొరకు ఎంతో కృషిచేశారన్నారు. సేవాగ్రాం ఆశ్రమంలో పరుచూరి శాస్త్రికి స్వయంగా గాంధీజీ సేవలు చేశారన్నారు. ఆయన గాంధీజీకి సహఖైదీ, సంస్కృతంలో పండితులు కూడా. సేవాగ్రాంలో ప్రత్యేకించి ఒక విభాగం కస్తూరిబా హెల్త్ సొసైటీకి అనుబంధంగా గాంధీ మెమోరియల్ లెప్రసీ ఫౌండేషన్ కుష్టువ్యాధిగ్రస్తుల కొరకు ఎన్నో విశేషసేవలు చేస్తున్నదని తెలిపారు. చెన్నుపాటి వజీర్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థి దశనుంచే గాంధీజీ గురించి మరింత తెలుసుకునేవిధంగా పాఠ్యాంశాల రూపకల్పన జరగాలని విజ్ఞప్తి చేశారు. డా మోహన్ ప్రసాద్ మాట్లాడుతూ గాంధీజీ గురించి తెలియనివారు ప్రపంచంలో లేరంటే అతిశయోక్తి లేదన్నారు. మహాత్మాగాంధీ విగ్రహాలు విదేశాలలో సైతం నెలకొల్పుతున్నారంటే దానికి కారణం హింస, రక్తపాతంలేకుండా కేవలం సత్యాగ్రహం, అహింస మార్గాలలో భారత స్వాతంత్రం సాధించడానికి వారుచేసిన కృషే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖిగాంధీ కింగ్ ఫౌండేషన్ఖి ప్రతినిధి, సర్వోదయ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న డా క్రాంతి, శ్రీమతి రజతగోరా మరియు వాసవ్య మహిళా మండలి కార్యకర్తలు, వివిధ అంశాలలో శిక్షణ పొందుతున్న యువతులు పాల్గొన్నారు.



మహాత్మాగాంధీ వర్ధంతి కార్యక్రమంలో ప్రసంగిస్తున్న డాక్టర్ సమరం

# అత్యాచారం, పోక్సో కేసులో నేరస్తునికి 20 యేళ్ల కఠిన కారాగార శిక్ష

**సిద్దిపేట రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :** అత్యాచారం, ఫోక్సో కేసులో నేర స్తునికి 20 యేండ్ల కఠిన కారాగార జైలు శిక్ష రూ.50 వేల జరిమానా విధిస్తు జిల్లా ప్రిన్సిపల్‌అండ్‌సెషన్స్ న్యాయమూర్తి సాయిరమాదేవి తీర్పునిచ్చినట్లు సీపీ అనురాధ గురువారం తెలిపారు. అమె తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని పొన్నాలలో ఇంటెగ్రేటెడ్ అపా ర్టుమెంట్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి మనవరాలు(3) యేళ్ల చిన్నా రిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన అజయ్(30) అనే యువకుడు ఆడుకుంటామని తన రూంలోకి తీసుకెళ్లి అత్యాచారం చేశాడని, గత యేడాది ఆగస్టులో బాధి తురాలి తాత త్రీటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించి నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. అనంతరం టెక్నికల్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత కేసు పరి శోధన పూర్తిచేసి నేరస్తునిపై కోర్టులో ఛార్జిషిట్ వేసినట్లు తెలిపారు. న్యాయ మూర్తి ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్తునికి 20 యేండ్ల కఠిన కారాగార జైలుశిక్ష రూ.50 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు తెలి పారు. నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, కోర్టు అధికారులను, సిబ్బందిని అభినందించారు.

# బడ్జెట్ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లు

## మరో 15 బిల్లులు ప్రవేశపెడుతున్న కేంద్రం

**న్యూఢిల్లీ, జనవరి 30:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలకు మొత్తం 16 బిల్లులుప్రవేవపెట్టాలని ఎన్డీయే సర్కారు సిద్ధంచేసింది. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే వక్స్ సవరణబిల్లుతోపాటు, వన్ ఎలక్షన్ ఒన్‌నేషన్ బిల్లును కూడా ఆమోదింప చేసుకోవాలనే తాపత్రయంతో ఉంది. మొత్తం 16 బిల్లులను సభలోప్రవేశపెడతామని, 2025 ఆర్థికబిల్లు, ఇమిగ్రేషన్ ఫారినర్స్ బిల్లులను ప్రభు త్వం ప్రవేశపెడుతోంది. అలాగే 2025-26 సంవత్సరానికిగాను వివిధ శాఖల పద్దులపైనా పార్లమెంటులో చర్చి స్తారు. జెపిసి ఇటీవలే సవరణ బిల్లును ఆమో దించింది. విపక్ష ఎంపిలు సహా ఇతరులు మొత్తంగా 44 మార్పులుసూచించగా 14 సవరణలను కమిటీ అంగీకరించింది. అందుకు సంబందించిన తుది నివేదికను సిద్ధంచేసి లోక్‌సభ స్పీకర్‌ఓంబిర్లాకు అందిచింది. ఈ సమా వేశాల్లోనే ఈ బిల్లు ఆమోదం పొందేవిధంగా ఎన్డీయే కసరత్తులు చేస్తోంది.

వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీ తనాన్ని తీసుకు రావడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశ్యమని కేంద్రం చెపుతోంది. ఈ సవరణలపై విపక్షాలు అసమ్మతి తెలిపాయి. ముస్లింలకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులపై దాడికే ఈ బిల్లును తెచ్చారని వక్ఫ్‌బోర్డుల పనితీరులో జోక్యంచేసుకోవడమే ప్రభుత్వం అసలు ఉద్దేశ్యమనిప్రతిపక్షాలు విమర్శల దాడిచేస్తున్నా బిల్లును ఆమోదింపచేసుకునేందుకే ఎన్డీయేసర్కారు మొగ్గుచూపిస్తోంది.



# ఇంటర్ విద్యార్థుల సెల్‌ఫోన్లకే హాల్‌టికెట్ల లింక్

## ప్రాక్టికల్ పరీక్షలతోపాటు.. థియరీకి హాల్‌టికెట్లు

## పైలట్‌గా ఎథిక్స్, ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షల హాల్‌టికెట్లు జారీ

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుంది. ఇకపై ఇంటర్ విద్యార్థులు హాల్‌టికెట్ల కోసం కాలేజీ యాజమాన్యాలను బ్రతిమాలుకోవల్సిన అవసరం లేకుండా.. విద్యార్థుల హాల్ టికెట్ల లింక్‌ను విద్యార్థులు సమర్పించిన ఫోన్ నంబర్లకే నేరుగా లింక్‌ను పంపించనుంది ఇంటర్ బోర్డు. ఇందుకు సంబంధించి ప్రయోగాత్మకంగా గురువారం జరిగిన ఎథిక్స్ అండ్ ఎన్వీరాన్‌మెంటల్ పరీక్ష హాల్ టికెట్ల లింక్‌ను పంపించింది. దాంతోపాటు నేడు(శుక్రవారం), రేపు(శనివారం) జరగనున్న ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షల హాల్ టికెట్లను విద్యార్థులు సమర్పించిన ఫోన్ నంబర్లకు పంపించినట్టు ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులు తెలిపారు. ఇదే విధంగా ఫిబ్రవరి 3 నుంచి 22 వరకు జరగనున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల హాల్ టికెట్లతోపాటు.. మార్చి 5 నుంచి 25 వరకు జరగనున్న వార్షిక పరీక్షల హాల్ టికెట్లను కూడా జారీ చేయనున్నట్టు తెలిపారు. గతంలో కేవలం కాలేజీలకే హాల్ టికెట్లను బోర్డు పంపించేది. ఆ తర్వాత వెబ్‌సైట్‌లో పెట్టి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ఇప్పుడైతే ఏకంగా విద్యార్థులు ఇచ్చిన ఫోన్ నంబర్‌కే నేరుగా హాల్ టికెట్ లింక్‌ను ఇంటర్ బోర్డు పంపించనుంది. ఆ లింక్‌లో డౌన్‌లోడ్ చేసుకొని ప్రింట్ తీసుకోవాలని ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు.

ఇంటర్ సెకండియర్ సైన్స్ విద్యార్థులతోపాటు, ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్ ఉన్నాయి. వారి కూడా త్వరలోనే పంపిస్తామని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు 9.50 లక్షల మంది విద్యార్థులు మార్చి 5 నుంచి ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంది.

# ప్రశాంతంగా ముగిసిన జెఇఇ మెయిన్ ఫేజ్-1

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** దేశంలోని ట్రిపుల్ ఐటీ, ఎన్‌ఐటీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ)-2025 మెయిన్ ఫేజ్-1 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. దేశంతోపాటు ఇతర దేశాల్లో కలిపి 598 పరీక్షా కేంద్రాల్లో 284 నగరాల్లో పరీక్షను నిర్వహించారు. దేశ వ్యాప్తంగా 13,78,232 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 13,00,273 మంది పరీక్షలకు హాజరైనట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. పరీక్షలకు మొత్తంగా 94.4 శాతం మంది హాజరయ్యారు.

ఈ నెల 22, 23, 24, 28, 29 తేదీల్లో ఎన్‌ఐటీల్లో బీటెక్ సీట్ల భర్తీ కోసం పేపర్-1 పరీక్షను నిర్వహించగా.. ఈ నెల 30న బీఆర్క్, బీ ప్లానింగ్ సీట్ల కోసం పేపర్-2 పరీక్షను నిర్వహించారు.

# బాపూజీ నివాళి సభలో చప్పట్లు కొట్టిన బీహార్ సిఎం!

**పాట్నా, జనవరి 30:** మహాత్మాగాంధీ వర్థంతిసభలో పూజ్యబాపూజీకి నివాళులర్పించిన అనంతరం బీహార్‌ముఖ్యమంత్రి నితీష్ కుమార్ చప్పట్లు కొట్టడం అందరినీ ఆశ్చర్యపరిచింది. గురువారం ఆయన నివాళులు అర్పించిన వెంటనే చపట్లు చరిచారు. అంతలోనే తన తప్పును తెలుసుకుని చప్పట్లను నిలిపివేసారు. పాట్నాలోని గాంధీ మైదాన్‌లో బాపూజీకి ఘననివాళులర్పించే కార్యక్రమం ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీహార్ సీఎం నితీష్‌కుమార్ బాపూజీకి నివాళులర్పించి అందరిలోను ఒక్కసారిగా చప్పట్లు కొట్టడంతో పక్కనున్నవారు విస్తుపోయారు. అసలు సందర్భం ఏమిటి? నితీష్ చప్పట్లు కొట్టడం ఏమిటి అన్న అంశాన్ని అందరూ చర్చించుకుంటున్నారు. అసెంబ్లీ స్పీకర్ నంద్‌కిశోర్‌యాదవ్ ఆయన పక్కనే నిలుచుని ఉండటంతో చప్పట్లు ఆపేయాలని సంకేతాలివ్వడంతో నితీష్ తన తప్పు తెలుసుకుని చప్పట్లు నిలిపివేసారు. నితీష్‌కుమార్ ఇలా తప్పులుచేసి హెడ్‌లైన్లలోకి రావడం కొత్తేమీ కాదు. ఎన్డీయే కూటమికోసం 2024 లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం చేస్తూ ఎన్డీయేకు లోక్‌సభలో 4000 సీట్లకు పైగా వసానతయని ప్రకటిం చారు. లోక్‌సభ సీట్ల కంటే ఎన్నోరెట్లు సంఖ్యను చెపుతూ ఆయన ప్రకటన చేయడాన్ని అందరూ నోరెళ్ల బెట్టారు. ఆయన విడియో లను అప్పట్లో ఆర్జేడి నాయకులు రాష్ట్రమంతటా వైరల్‌చేసారు. జాతిపిత మహాత్మాగాందీ వర్థంతి సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలనాయకులు,అధికార పార్టీలనేతలు ఘననివాళులర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానిమోడీతోపాటు విపక్ష నాయకులు రాహుల్‌గాంధీ, ఖర్గే, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌లు మహాత్మాకు నివాళి అర్పించినవారలో ఉన్నారు. ప్రధానిమోడీ ఈసందర్భంగా బాపూజీ అభివృద్ధిచెందిన భారతావనికి స్ఫూర్తిప్రదాతగా నిలిచారన్నారు. అహింసావాదం, సత్యమేవ జయత్ నినాదాన్ని ప్రపంచ వ్యాప్తంచేసారన్నారు. రక్షణమంత్రి ఇతర మంత్రులు మనోహర్‌లాల్‌ఖట్టర్, ఇతర మిలిటరీ ప్రతినిదులు కూడా బాపూజీకి నివాళులర్పించారు.

# తెలుగు రాష్ట్రాల్లో మోగనున్న పెళ్లిబాజాలు

## 2025లో పెళ్లి ముహూర్తాల జోరు ఆరంభం

## నేటి నుంచి మార్చి 6 వరకు శుభముహూర్తాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 30:** తెలుగు రాష్ట్రాల్లో పెళ్లి బాజాలు మోగను న్నాయి. మొత్తంగా కల్యాణ ఘడియ లొచ్చాయ్....పుష్యమాసం ముగిసింది. మాఘ మాసం ఆరంభమవ్వడంతో శుక్రవారం నుంచి కల్యాణ ఘడియలు సమీపిస్తున్నాయి. శుభ ముహూర్తాలకు తెరతొలగి, పెళ్లిళ్ల బాజాల, భజంత్రీలతో సహా బరాత్‌ల మోత మోగనుంది. మాఘ, ఫాల్గుణ మాసాలలో 25 శుభ ముహూర్తాలున్నట్లుగా యాదగిరి క్షేత్రంలోని ఆలయ పంచాంగకర్తలు, పూజారులు, బ్రాహ్మణులు చెబుతున్నారు. దీంతో వివాహాలను కుదుర్చుకునే పర్వాలలో పెళ్లి చూపులు, మాటా ముచ్చట్లు వేగవంతమయ్యాయి.

ఈ నెల 31 నుంచి శుభ పర్వాలు మొదలై, మార్చి 6వ తేదీ వరకు పెళ్లి తతంగాలు జరుపుకోవచ్చు. మాఘ మాసంలో జనవరి 31వ తేదీన ఉదయం, రాత్రి రెండు ముహూర్తాలు, ఫిబ్రవరి 2నాటి ఉదయం, రాత్రి 7వ తేదీన ఉదయం, రాత్రి, 13 తేదీన ఉదయం, 14వ తేదీ రాత్రి, 16, 20 తేదీల్లో మూడు వేళల్లో, 22, 23న కూడా రెండేసి ముహూర్తాలున్నాయి. ఫాల్గుణ మాసంలో వచ్చే మార్చి నెల 2న ఉదయం రెండు,రాత్రి రెండు ముహూర్తాలు, 6వ తేదీన 3 వేళల్లో కల్యాణ ఘడియలు ఉన్నట్లుగా పంచాంగకర్తలు తెలిపారు. ముహూర్తాలు సమీపించడంతో పెళ్లి పెద్దలు ఒకవైపు కుటుంబ సభ్యులు మరోవైపు ఏర్పాట్లపై వ్యూహ రచనకు రంగంలోకి దిగారు. కొనుగోలు, విందు, ఫొటో షూట్, రాకపోకల కోసం ఇరు కుటుంబాల చర్చలు సాగుతున్నాయి. కల్యాణ మండపాలు హంగామాలతో రూపు దిద్దుకుంటున్నాయి.



వివరాలు 8లో..

**మహాత్మా గాంధీ బోధనలు నేటికీ అనుసరణీయం**
ఉక్కు భారీ పరిశ్రమల శాఖ కేంద్రమంత్రి హెచ్ డి కుమారస్వామి



వివరాలు 8లో..

**రిసర్ జెన్స్ పార్కును ప్రారంభించిన కేంద్ర మంత్రి కుమారస్వామి**

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం 31 జనవరి 2025


## విశాఖ స్టీల్ ప్లాంట్..

# ప్రయివేటీకరించబోం..

### విశాఖ స్టీల్ ప్లాంట్ ని ఉన్నతంగా తీర్చిదిద్దుతాం - కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి స్పష్టీకరణ



**విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త:** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతుందన్న అంశం ప్లాంట్ కార్మికులను, ఈ ప్రాంత వాసులను చాలా కాలంగా ఆందోళనలకు గురి చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ఈ ఆందోళనలకు తెరదించారు. స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరించబోమని చెప్పి కార్మికులకు ఊరట కల్పించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఉక్కు శాఖ మంత్రి కుమార్ స్వామి, ఆ శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మతో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి ఆంధ్ర ఎంపీలు ముఖ్యంగా భరత్ అనేకసార్లు తన దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. అనంతరం విశాఖ స్టీల్ ప్లాంట్ కు సంబంధించి పలుసార్లు ఉన్నతస్థాయి సమీక్షలు నిర్వహించామని మంత్రి కుమారస్వామి తెలియజేశారు. ఉక్కు ఉత్పత్తిలో భారతదేశం చైనాతో పోటీ పడుతోందని, ఇందులో రి ఆర్ఎన్ఎల్ పాత్ర చారిత్రాత్మకమైనదని

తరువాయి 8లో..



# రారండోయ్.. అరకు చలి ఉత్సవాలు.. చూసొద్దాం..



**అరకులోయ/పాడేరు, జనవరి30,ప్రభాతవార్త:** గిరిజనసంస్కృతి..సంప్రదాయాలు.. కళలు వారి జీవన శైలీ..గిరిజనుల కట్టు బొట్టు..వివాహ సంప్రదాయాలు..నృత్య కళలు..గిరిజనులు సంప్రదాయ బద్ధంగా దశాబ్దాల కాలంగా గిరిజనులు వినియోగించే విల్లంబులు..సంప్రదాయ ఆయుధాలు ఇలా

తరువాయి 8లో..

- ఆకర్షణీయమైన గిరిజన సంస్కృతి కార్యక్రమాలు
- ప్రత్యేక ఆకర్షణ హెలికాప్టర్..
- గ్యాస్ బెలూన్..ప్యారాషూట్
- రాష్ట్రంలో ఉన్న గిరిజన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు
- అరకులో మూడు రోజుల చలి పండగ...





## విశాఖ ఉక్కును కాపాడుకుందాం....

### ఇది ఆంధ్రుల సెంటిమెంట్

### అనకాపల్లి ఎంపీ రమేష్



**గాజువాక,జనవరి30,ప్రభాతవార్త:** విశాఖ ఉక్కును కాపాడుకుందాం ఇది ఆంధ్ర ప్రదేశ్ ప్రజల సెంటిమెంట్ అని అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్ పేర్కొన్నారు. గురువారం స్టీల్ ప్లాంట్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన ప్రశాంగించారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఆ హామీని నిలబెట్టుకుంటున్నామని పేర్కొన్నారు. కార్మికులు, ఉద్యోగులు స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అప్పుడే విశాఖ ఉక్కుకు పూర్వ వైభవం వస్తుందని అన్నారు. కేంద్ర

తరువాయి 8లో..




# ఔటర్‌లో.. రైల్వే జోన్!..

- లూప్ లైన్‌లో వాల్తేర్ డివిజన్!
- ప్రాంతీయ విభేదాలతో విశాఖకు అన్యాయం
- విశాఖ రైల్వే జోన్ కు శంకుస్థాపనే చేశారు
- జోనల్ కార్యాలయ నిర్మాణంపై స్పష్టత ఏది?
- వాల్తేర్ డివిజన్ రద్దు వాస్తవమేనా?

**విశాఖపట్నం, జనవరి29, ప్రభాతవార్త:** ఆంధ్ర, ఒడిస్సా రైల్వే అధికారుల మధ్య ఆధిపత్య%శీ%... దక్షిణాది రాష్ట్రాలు, మరీ ముఖ్యంగా ఆంధ్ర ప్రాంతం పై రైల్వే శాఖ చూపిస్తున్న సవతి తల్లి ప్రేమ.. ఆంధ్ర ప్రాంత రాజకీయ నాయకులలో ప్రశ్నించే తత్వం లేకపోవడంతో విశాఖ రైల్వే జోన్ అంశం ఔటర్ లోనే నిలిచిపోయింది. అంతేకాదు వాల్తేరు డివిజన్ ని ఉంచుతారో రద్దు చేస్తారో.. ఉంటే దాన్ని ఏ జోన్ కలుపుతారు అన్న స్పష్టత లేక ఈ అంశాన్ని లూప్ లైన్ లోకి నెట్టేశారు. దేశంలోని అధిక ఆదాయాన్ని సొపాదిస్తున్న డివిజన్లో వాల్తేరు డివిజన్ ఒకటి. దీనిని పూర్తిగా నిర్వీర్యం చేయాలని విభిన్న కోణాల్లో కుట్ర జరుగుతుందన్న ప్రచారం సాగుతోంది. విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ వస్తే ఈ ప్రాంతానికి అనేక రకాలైన ప్రయోజనాలు ఉంటాయని ఈ ప్రాంతవాసులు అనేక సంవత్సరాల నుంచి కలలు కంటున్నారు. అయితే ఆంధ్ర, ఒడిస్సా రైల్వే అధికారులు తమ ఆధిపత్య పోరుతో ఈ అంశాన్ని రైల్వే స్టేషన్ ముందున్న పట్టాల మాదిరి గజిబిజిగా తయారు చేసి వదిలేసారు. భువనేశ్వర్ కేంద్రంగా 2003 ఏప్రిల్ ఒకటవ తేదీన ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పడింది. ఆ సమయంలో వాల్తేరు డివిజన్ ని ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ పరిధిలోకి తీసుకువచ్చారు. ఆ తర్వాత భువనేశ్వర్ కేంద్రంగా నిర్వహించే ఆర్ఆర్బీ పరీక్షలు రాసేందుకు వెళ్లిన తెలుగు అభ్యర్థులను అక్కడివారు అనేక ఇబ్బందులకు గురి చేసేవారు. వాళ్ళను పరీక్షలను రాయనివ్వకుండా భయపెట్టిన పరిస్థితులు ఉండేవి. అంతేకాదు విశాఖపట్నం మీదుగా నడిచే రైళ్లకు అత్యంత హేయమైన భోగిలను తగిలించేవారు. పరిశుభ్రత విషయంలో

తరువాయి 8లో..





## సనాతన ధర్మాన్ని ఆచరించాలి

### భీమిలి ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, జనవరి29, ప్రభాతవార్త:** సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ ముందుకు తీసుకు వెళ్తున్న బ్రహ్మశ్రీ రమేష్ శర్మ వంటి గురువులు అభినందనీయులని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియంలో గురువారం జరిగిన రమేష్ శర్మ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వాక్సుద్ధి, తపోనిష్ట గల రమేష్ శర్మ హిందూ సంప్రదాయాలను

తరువాయి 8లో..





**ఉక్కు మంత్రి కుమారస్వామికి వెన్నా శ్రీరామమూర్తి కృతజ్ఞతలు**

మిగతా 8లో..

# కాన్వాయ్‌లో ప్రమాదం

## బయటపడిన కేంద్రమంత్రులు



**గాజువాక,జనవరి 30,ప్రభాతవార్త:** కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలు,మానవవనరుల శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి, సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసరావు వర్మలు షాకింగ్ ఘటనకు లోనయ్యారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు విచ్చేసిన కేంద్రమంత్రులు మార్గమధ్యలో ప్రమాదానికి లోనయ్యారు. గురువారం విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యంతో సమీక్ష జరిపేందుకు విశాఖ వచ్చిన కేంద్ర మంత్రులు విశాఖ విమానాశ్రయం నుంచి నేరుగా విశాఖ ఉక్కుకు వెళుతుండగా మార్గమధ్యలో షీలా నగర్ వద్దమంత్రుల కాన్వాయ్ ప్రమాదానికి గురైంది. మూడు వాహనాలు ఒకదానితో మరొకటి ఢీకొన్నాయి. ఎనిమిది వాహనాల కాన్వాయ్ వెళుతుండగా మూడు కార్లు ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మూడు కార్లు దెబ్బతిన్నాయి. మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కారు ధ్వంసమైంది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది జీవీఎల్ కారు ను పక్కకు తీశారు. అనంతరం విశాఖ స్టీల్ ప్లాంట్కు కేంద్రమంత్రులువెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసుల సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేశారు. కాగా ఆర్థిక నష్టాలతో కొట్టుమిట్టాడుతున్న

తరువాయి 8లో..





**పటికొప్పాక కళాకారుడు సంతోష్‌ని సత్కరించిన ఎమ్మెల్యే సుందరపు..**

మిగతా 8లో..



**కేంద్ర మంత్రి హెచ్‌డి కుమారస్వామికి ఉక్కు కార్మికుల నిరసన సెగ**

మిగతా 8లో..



**జిమ్‌సర్ ఆధ్వర్యంలో కుష్టువ్యాధి నివారణ వారోత్సవం**

వివరాలు 8లో..



**జమ్మాదేవిపేటలో పంచాయతీ నిధులు దుర్వినియోగంపై విచారణ**

మిగతా 8లో..

## కేంద్ర మంత్రి హెచ్ డి కుమారస్వామికి ఉక్కు కార్మికుల నిరసన సెగ

**గాజువాక,జనవరి 30,ప్రభాతవార్త:**

కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామికి ఉక్కు కార్మికుల నిరసన సెగ తగిలింది. మరో కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ,అనకాపల్లి ఎం పి సి ఎం రమేష్,విశాఖ ఎం పి భరత్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు తదితరులతో కలిసి ఆయన గురువారం విశాఖ స్టీల్ ప్లాంట్ వద్దకు చేరుకున్నారు. విశాఖ విమానాశ్రయం నుంచి నేరుగా స్టీల్ ప్లాంట్ వద్దకు వెళుతున్న తరుణంలో కూర్మన్నపాలెం వద్ద నున్న ఉక్కు దీక్షా శిబిరం ముందు నుంచే ఆయన వెళ్లగా ఉక్కు కార్మికులు ఒక్కసారిగా నినాదాలకు దిగారు. పోరాట కమిటీ సభ్యులు శిబిరంలో నిలబడి ప్లాంటును ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగిస్తున్నట్లు ప్రధాని ప్రకటన చేయాలి, సొంత గనులు కేటాయించాలి, శాఖ ఉక్కు కి ప్యాకేజీ ప్రకటించాలని నినాదాలు చేసారు. విశాఖ ఉక్కు రక్షణకై...శాశ్వత పరిష్కారం కల్పించాలని,ప్యాకేజ్ శాశ్వత పరిష్కారం కాదు,100% వ్యూహాత్మక అమ్మకాన్ని ఆపాలి,సెయిల్ లో విలీనం చేయాలి,సొంతగనులు కేటాయించాలి నినాదాలు చేసారు. ఉద్యోగుల కుదింపు ఆపాలి, నిర్వాసితులకు ఉపాధి కల్పించాలి,4 సం.టాక్స్ హాలిడే ప్రకటించాలి,ఉక్కు భూములు బదలాయించాలి, 2021 జనవరి 27 నుండి కేంద్ర ప్రభుత్వ విధ్వంసకర ఆంక్షలు, ఇప్పటికైనా ఆపాలని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజల హక్కు విశాఖ ఉక్కు, అని పెద్ద ఎత్తున దిక్కులు పిక్కటిల్లెల కేంద్ర మంత్రి కుమారస్వామిని ఉద్దేశించి నినాదాలు చేశారు. అయితే ఉక్కు కార్మికుల గోడును పట్టించు కోకుండా కుమారస్వామి ముందుకు వెళ్లడంతో కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేసారు. కాగా ఉక్కును ప్రైవేటికరణ చేసేందుకు కేంద్రం అడుగులు వేసినప్పటినుంచి సుమారు 1449రోజులుగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం ప్రధాన రహదారి ఉక్కు అర్చ్ వద్ద ఉక్కు కార్మికులు దీక్షలు కొనసాగిస్తున్న విషయంతో పాటు ఆరు నెలలుగా జీతాలు అందక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కార్మికులు ఆందోళన బాట పట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రుల పర్యటన సందర్భంగా నల్ల బ్యాడ్జీలతో కార్మికులు నిరసన తెలిపారు. ఇదిలావుండగా స్టీల్ ప్లాంట్ నిర్వహణపై అధికారులతో కేంద్ర మంత్రులు సమీక్ష జరగనుండగ ఆ మీటింగ్కు కార్మిక సంఘాలను ఆహ్వానిస్తారని ప్రచారం జరిగినప్పటికీ తమకు ఎలాంటి సమాచారం లేదని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి ఆదినారాయణ, వరషాల శ్రీనివాసరావు,ఎన్ రామారావు, వెంకటేశ్వరరావు,మసేను రావు, ట్రిఫ్ట్ మూర్తి, ప్రసాద్, సిహెచ్ సన్యాసిరావు, డేవిడ్, దాసరి శ్రీనివాస్ తెలిపారు.

## మహాత్మా గాంధీ బోధనలు నేటికీ అనుసరణీయం

### ఉక్కు భారీ పరిశ్రమల శాఖ కేంద్రమంత్రి హెచ్ డి కుమారస్వామి

**గాజువాక,జనవరి 30,ప్రభాతవార్త:**

భరతమాత ముద్దుబిడ్డ, జాతిపిత మహాత్మా గాంధీ భోదనలు నేటికీ అనుసరణీయం అని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమ శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా విశాఖలో కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి నివాళులు అర్పించారు. గురువారం పాతగాజువాక వద్ద నున్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఆయన మహాత్మా గాంధీ సూచించిన సన్మార్గలంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీ శ్రీ భరత్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## ఏటికొప్పాక కళాకారుడు సంతోష్‌ని సత్కరించిన ఎమ్మెల్యే సుందరపు..

**ఎలమంచిలి ,జనవరి 30 ,ప్రభాతవార్త:**

పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గణతంత్ర దినోత్సవం రోజున యావత్ దేశాన్ని ఆకట్టుకున్న శకటం రూపకర్త సంతోష్ ను ఘనంగా సాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని ఏటికొప్పాక గ్రామానికి చెందిన హస్త కళాకారుడు సంతోష్ నియోజకవర్గ పేరును దేశవ్యాప్తంగా గుర్తుండిపోయేలా కృషి చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు. గణతంత్ర దినోత్సవం రోజున ఆంధ్రప్రదేశ్ తరపున శకటం రూపొందించి కేంద్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక అవార్డు పొందినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. సంతోష్ జనసేన కార్యకర్త అయినందుకు చాలా ఆనందంగా ఉందని ఇలాంటి ఎన్నో చేసి ఎలమంచిలి నియోజకవర్గం ఆంధ్ర రాష్ట్రం తో పాటు దేశవ్యాప్తంగా గుర్తు ఉండేలా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీను, కర్రీ ఝాన్సీ, సుంకర బుల్లి బాబు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉక్కు మంత్రి కుమారస్వామికి వెన్నా శ్రీరామమూర్తి కృతజ్ఞతలు

**విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త:**

కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ కుమారస్వామి, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ విశాఖపట్నం పర్యటనలో భాగంగా ఇవాళ ఉక్కు నగరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్టేట్ మీడియా సెల్ కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి మంత్రి కుమారస్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్ల ఆర్థిక సహాయం ప్రకటించినందుకు వెన్నా శ్రీరామమూర్తి మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే, ఉక్కు పరిశ్రమ ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ ప్రణాళికలు, అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై మంత్రివర్యులు సమీక్ష నిర్వహించారని ఆయన తెలిపారు. ఉపాధి భద్రత, ఉత్పాదకత పెంపు, పెట్టుబడుల అవకాశాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు శ్రీరామమూర్తి పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కేంద్ర మంత్రి కుమారస్వామి, స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుందని, అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంలో కట్టుబడి ఉందని అన్నారు. ఈ ఆర్థిక సహాయానికి సహకరించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి వెన్నా శ్రీరామమూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఉక్కు సహాయ మంత్రి శ్రీనివాసవర్మకు అభినందనలు తెలియజేశారు.

## జమ్మదేవిపేటలో పంచాయతీ నిధులు దుర్వినియోగంపై విచారణ

**గొలుగొండ జనవరి 30, ప్రభాతవార్త**

పప్పు శెట్టి పాలెం పంచాయతీ శివారు గిరిజను గ్రామమైన జమ్మదేవిపేటలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం పేరుతో నిధులు దుర్వినియోగం అయ్యాయని అందిన ఫిర్యాదు పై ఎంపీడీవో మెహెర్‌రోజ్ ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో విచారణ నిర్వహించారు. 2019 ముందే గ్రామస్తులంతా సహకరించుకొని ఆలయం ఎదుట కమ్యూనిటీ భవనం నిర్మాణానికి పునాదులు పిల్లర్స్ నిర్మాణం చేసుకున్నారు. అనంతరం 2021లో ప్రస్తుత సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి కమ్యూనిటీ హాల్ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. ఇందు గాను పంచాయతీ తీర్మానంతో ఇంజనీరింగ్ అధికారుల ద్వారా కొత్త భవనం నిర్మాణానికి ఇస్టిమేట్ వేయించి స్లాబ్ లెవెల్ భవనానికి పునాదులు నుండే నిర్మాణం జరిగినట్లుగా నిధులు ఖర్చు చూపారని తెలిపారు. ఇదంతా జరిగినట్లుగా గ్రామంలో గాని పంచాయతీ పాలకవర్గంలో గాని చర్చ జరగకుండా రెండు లక్షల 94000 నిధులు చెల్లింపు జరిపారని విచారణలో వెల్లడయింది. ఈ అంశంపై గురువారం నిర్వహించిన విచారణలో కాంట్రాక్టర్ గా వ్యవహరించిన సర్పంచ్ భర్త నాగిరెడ్డి రామకృష్ణ నాయుడు నిధులు మార్చాలని ఎంపీడీవో తెలిపారు. గ్రామస్తులు నిర్మించుకున్న కమ్యూనిటీ భవన పునాదులు, పిల్లర్స్ కు కూడా నిధులు మార్చడంపై గ్రామస్తులు అధికారుల ముందు వివరాలను వెల్లడించారు. అప్పటి పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి దీక్షిత్ గ్రామానికి రాకుండానే కొత్త ఇస్టిమేట్ తయారు చేసి కొత్త భవనం నిర్మించినట్లుగా ఎం బుక్ నమోదు చేసి నిధులు చెల్లింపుకు సిఫార్సు చేయించారని విచారణలో వెల్లడైంది. విచారణకు అధికారి హాజరు పోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పటి పంచాయతీ ఇంజనీరింగ్ అధికారి ఉన్న రఘురాం ఇంజనీరింగ్ అధికారి నమోదు చేసిన ఎం బుక్ ప్రకారం చెల్లించామని కార్యదర్శి తెలిపారు. తదుపరి ఇంజనీరింగ్ అధికారికి నోటీస్ ఇచ్చి అనంతర విచారం చేస్తామని ఎంపీడీవో గ్రామస్తులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, మాజీ కార్యదర్శి టీవీ రమణ, ప్రస్తుత కార్యదర్శి శ్యామ్ కుమార్, తోపాటు మాజీ సర్పంచులు సర్పంచులు కొండలరావు, గొట్టెటి రాజు, పెద్దిరెడ్డి మల్లేశ్వరరావు, పంచాద జమీలు, శ్రీను గ్రామ పెద్దలు మహిళలు, పంచాయతీ గ్రామాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జిమ్‌సర్ ఆధ్వర్యంలో కుష్టువ్యాధి నివారణ వారోత్సవం

**విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త:**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) డివిఎల్ విభాగం ఆధ్వర్యంలో కుష్టువ్యాధి నివారణ వారోత్సవాలను గురువారం జరిగింది ఈ కార్యక్రమానికి జిమ్‌సర్ ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గీతం డెర్మటాలజీ విభాగం అధిపతి డాక్టర్ బి.వి.రామచంద్ర మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏటా కొత్తగా 2 లక్షల మంది కుష్టువ్యాధి బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ముందుగా వ్యాధి లక్షణాలను గుర్తిస్తే సరైన చికిత్స ద్వారా ఈ వ్యాధిని నివారించడం సాధ్యపడుతుందన్నారు. జిమ్‌సర్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఉచిత చర్మవ్యాధుల పరీక్షా శిబిరాలను నిర్వహిస్తున్నామని, భీమిలిలోని గీతం ఆరోగ్య కేంద్రంలో సమీపంలోని స్థానికులు ఈ శిబిరానికి హాజరు కావచ్చునన్నారు. కార్యక్రమంలో డివిఎల్ విభాగం వైద్య నిపుణుడు డాక్టర్ రాహుల్‌తో తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, సమాజం వెన్నంటి ఉంటే కుష్టు వ్యాధి నివారించడం పూర్తిగా సాధ్యపడుతుందని వారు పేర్కొన్నారు.

## రిసర్ జెన్స్ పార్కును ప్రారంభించిన కేంద్ర మంత్రి కుమారస్వామి

**గాజువాక,జనవరి 30,ప్రభాతవార్త:**

విశాఖఉక్కుకర్మాగారాన్ని గురువారం సందర్శించిన అనంతరం విశాఖ ఉక్కు కర్మాగారం బ్లాస్ట్ ఫర్నేస్-2 వద్ద ఏర్పాటుచేసిన రిసర్ జెన్స్ పార్కును కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్ డి కుమారస్వామి ప్రారంభించారు.

## విశాఖ ఉక్కును కాపాడుకుందాం....

(మొదటి పేజీ నుంచి)

మంత్రి కుమారస్వామి,సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కృషిని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్,విశాఖ ఎం పి భరత్ విశాఖ ఉక్కు పరిరక్షణ కు ఎనలేని కృషి చేసారని వాళ్ళని ఉక్కు కార్మికులు తరపున అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. కార్మికులు ఆర్థిక్యం పడవలసిన అవసరం లేదని త్వరలోనే సమస్యలు అన్నీ కొలిక్కి వస్తాయని అన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరించబోం..

(మొదటి పేజీ నుంచి)

కొనియాడారు. అనేకమంది ఆత్మ బలిదానాల వలన ఈ ప్లాంట్ సాధించుకున్నారన్న విషయం తెలిసి తాను గర్వపడ్డాను అని కుమారస్వామి వెల్లడించారు. 2013 వరకు స్టీల్ ప్లాంట్ గణనీయమైన ఉత్పత్తిని సాధించిందని, ఆ సమయంలో ప్లాంట్ ఉత్పత్తి విస్తరణకు ప్రతిపాదించినప్పటి నుంచి సమస్యలు మొదలయ్యాయని ఆయన తెలియజేశారు. ప్లాంటు సమస్యల్లో ఉండడం, నష్టాల బాట పట్టడంతో ఈ కర్మగారని ప్రైవేటుపరం చేయాలని ఆలోచన గతంలో వచ్చిన మాట వాస్తవమేనని అన్నారు. అయితే తాను జూలైలో ప్లాంట్ సందర్శించినప్పుడు, దీనిని ప్రైవేటుపరం చేయకూడదని, ఈ కర్మాగారాన్ని మళ్లీ నిలబెట్టుకోవాలన్న ఆలోచనకు వచ్చామని కుమారస్వామి స్పష్టం చేశారు. ఈ అంశాన్ని ప్రధాని, ఆర్థిక మంత్రితో చర్చించానని, ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పదం చేయొద్దు అంటూ పలుసార్లు చేసిన విజ్ఞప్తులను కూడా పరిగణలోకి తీసుకుందామని మంత్రి వెల్లడించారు. తన విశాఖపట్నంలో భాగంగా స్టీల్ ప్లాంట్ కార్మికులతో మాట్లాడానని, ప్లాంట్ ను ఉన్నతంగా నిర్ణయానికి వచ్చామని కుమారస్వామి వివరించారు. ఆంధ్ర ప్రజల మనోభావాలకు అనుగుణంగా కార్మికుల కోరికలకు అనుగుణంగా నడుచుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి ఉక్కు యాజమాన్యంతో మాట్లాడేందుకు విశాఖ వచ్చామని చెప్పారు. కేంద్రం ఇచ్చిన నిధులతో ప్లాంట్ ను ఏ విధంగా ముందుకు తీసుకు వెళ్ళాలి అన్న అంశాన్ని చర్చిస్తున్నామని తెలిపారు. ఇక్కడ ఉన్న పరిస్థితిని ప్రధానికి వివరిస్తామని చెప్పారు. 2030 నాటికి స్టీల్ ఉత్పత్తిని 2000 టన్నులకు తీసుకు వెళ్లాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక పర్యాయాలు ఢిల్లీ వచ్చి ప్రధానమంత్రి, ఆర్థిక మంత్రి తో చర్చలు జరిపారని, అందువలన ప్లాంట్ కు మంచి జరిగిందని శ్రీనివాస వర్మ తెలిపారు.

## రారండోయ్.. అరకు చలి ఉత్సవాలు.. చూసొద్దాం...

(మొదటి పేజీ నుంచి)

గిరిజన సంస్కృతి ఉట్టి పడేలా స్థానిక గిరిజన కళ కారులతో పాటు.. పచ్చటికొండల్లో నుంచి రైలు దుసుకుంటూరావటం..ప్రకృతి ప్రసాదించే అందాలు..గలగల పారే సెలయేరుల అందాలు మధ్య.. అలాగే వివిధ రాష్ట్రాల్లో ఉన్న గిరిజనులతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అరకు చలి ఉత్సవాలు - 2025 పేరిట ఈ నెల 31 వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించడానికి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో పూర్తి చేసారు. ఈ ముడు రోజుల అరకు చలి ఉత్సవాలు ఘనంగా ఎన్నడూ లేని విధంగా నిర్వహించాలనే లక్ష్యంతో ఏర్పాటుల్లో ఎక్కడా తగ్గకుండా ఉత్సవాలు నిర్వహించడానికి ఈ మూడు రోజులు పండగ వాతావరణం సంతరించుకోనుంది. అరకు చలి ఉత్సవాల్లో అన్నీ ప్రత్యేకతలే. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలో ఉన్న పలు రాష్ట్రాల నుంచి పర్యాటకులు వచ్చే విధంగా ఆకర్షణీయమైన కార్యక్రమాలు జిల్లా యంత్రాంగం రూపొందించి. ఈ ఉత్సవాలు మూడురోజుల పాటు హెలికాప్టర్ లో అరకు అందాలను తిలకించేలా హెలికాప్టర్ ను ఏర్పాటు చేసారు. సుమారు ఏడు నిమిషాల్లో అరకు అందాలను ప్రజలు హెలికాప్టర్ లో తిలకించేలా టిక్కెట్ 4 వేల రూపాయలు నిర్ణయించగా ఆ హెలికాప్టర్ లో అరకు అందాలను తిలకించడానికి ముఖ్యంగా పర్యాటకులు పోటీ పడుతున్నారు. ఆన్లైన్ లో టిక్కెట్లను బుక్ చేసుకుంటున్నారు. గురువారం నుంచే హెలికాప్టర్ జాయ్ రైడ్ ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. అలాగే పారాచుట్,గ్యాస్ బెలూన్ తదితర రైడ్ లను ఏర్పాటు చేసారు. ముడు రోజులు అరకుచలి ఉత్సవాలు పర్యాటకులను..ప్రజలను..స్థానికులను ఆకాశించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. 31 వ తేదీ శుక్రవారం ఉదయం 7.30 నిమిషాలకు పద్మాపురం గార్డెన్ నుంచి డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభా వేదిక వరకూ మారథాన్ ర్యాలీలో ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. అలాగే పద్మస్పురం గార్డెన్ లో ఫ్లవర్ షో,మ్యూజియం వద్ద పెయింటింగ్ కాంపిటేషన్, స్టాల్స్, ఫుడ్ కోర్ట్ ప్రారంభించటం,అతిథులతో జెండా ఆవిష్కరణ,సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభం,ట్రైబల్ పర్ఫామెన్స్ బస్టర్ బ్యాండ్, తొడ డ్యాన్స్,గొండ్ ట్రైబల్ డ్యాన్స్,తప్పెట గుళ్ళు,కొమ్ము కోయ డ్యాన్స్ ఇలా అన్ని గిరిజన కళ నృత్య కళాకారులతో డ్యాన్స్ లు,అలాగే 1 వ తేదీన బొర్రా గుహలు వద్ద సైక్లింగ్, తదితర కార్యక్రమాలు 2 వ తేదీన ముగింపు రోజు సుంకర మెట్ట కాఫీ ప్లాంటేషన్,అరకు టౌన్ లో ముగ్గుల పోటీలు,పాటల పోటీలు,ఫ్యాషన్ షో,తదితర ఆకర్షణీయమైన కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలక నున్నారు. అరకు లోయలో ఉత్సవాలు ముడు రోజులు పండగ వాతావరణం తో కళ కళ లాడ నుంది. ఈ ఉత్సవాలకు వేలాది సంఖ్యలో పర్యాటకులు హాజరు కానుండటంతో అందుకు తగ్గట్టుగా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఐతే ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలు లో రావడంతో ప్రజా ప్రతినిధులు హాజరు అయ్యే అవకాశాలు లేవు. అయినా ముందుగా ఉత్సవాలు ఖరారు చేయడంతో అధికారులతో ఈ అరకు చలి ఉత్సవాలు జరగనున్నాయి.

## ఔటర్‌లో.. రైల్వే జోన్!..

(మొదటి పేజీ నుంచి)

ఏ మాత్రం పట్టించుకోని దాఖలాలు ఉండేవి. దీంతో ఈ ప్రాంతవాసులంతా విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ కావాలని డిమాండ్ చేయడం మొదలుపెట్టారు. సుమారు 40 సంవత్సరాలుగా ఈ పోరాటం సాగుతూనే ఉంది. ఎట్టకేలకు విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది. ఇదే సమయంలో భువనేశ్వర్ కేంద్రంగా మరొక రైల్వే జోన్ ఏర్పాటు చేయడానికి రైల్వే శాఖ పచ్చ జెండా ఊపింది. ఈనెల 6వ తేదీన భువనేశ్వర్ రైల్వే జోన్ కు, 8వ తేదీన విశాఖ రైల్వే జోన్ ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన సంగతి తెలిసిందే. విశాఖ జోన్ ను సైడ్ చేసి భువనేశ్వర్ జోన్ కు సిగ్నల్ ఇచ్చింది రైల్వే శాఖ. భువనేశ్వర్ కేంద్రంగా ఏర్పడిన కొత్త రైల్వే జోన్ లో సంబల్పూర్, రాయగడ డివిజన్ చేర్చారు. ఈ జోన్ కి సంబంధించిన డి.ఆర్.ఎం ను నియమించారు. జోన్ సరిహద్దులను కూడా నిర్ణయించారు. కొద్ది రోజుల నుంచి కార్యకలాపాలు ప్రారంభం కావడంతో భువనేశ్వర్ జోన్ వేగంగా దూసుకుపోతోంది. ఇదే సమయంలో శంకుస్థాపన జరిగిన విశాఖ రైల్వే జోన్ పరిస్థితి ఏమిటంటే... ఈ జోన్లో వాల్తేరు డివిజన్ ఉంటుందా? లేదా? అన్నది అధికారు స్పష్టత ఇవ్వడం లేదు. అసలు వాల్తేర్ డివిజన్ ని రద్దు చేస్తారని ప్రచారం కూడా జరుగుతోంది. . ఇది ఎంతవరకు సబవు? వాల్తేర్ డివిజన్ అనేది లేకపోతే ఈ ప్రాంతం రైల్వే పరంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉండదు. డివిజన్ ఉంటేనే ఇక్కడ ఒక జనరల్ మేనేజర్ ఉంటారు. ముఖ్యమంత్రి స్థాయిలో రైల్వే అంశంపై చర్చించాలంటే జిఎం స్థాయి అధికారి మాత్రమే ఆ చర్చల్లో పాల్గొనవలసి వస్తుంది. కాగా విశాఖకు జోన్ ఇచ్చి, డివిజన్ తీసేయటం సరికాదని స్థానికులు భావిస్తున్నారు. జోనల్ కార్యాలయం నిర్మించే వరకు రైల్వే స్టేషన్ కి అతి సమీపంలోనే ఐదంతస్తుల భవనాలు రెండు ఉన్నాయి. అందులో జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని స్థానిక నాయకులు సూచిస్తున్నారు .

## సనాతన ధర్మాన్ని ఆచరించాలి

(మొదటి పేజీ నుంచి)

ఇనుమడింప జేస్తున్నారని ప్రశంసించారు. 200 ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ట పూర్తి చేయడం సామాన్యమైన విషయం కాదన్నారు. నిండు మనస్సుతో ప్రార్థిస్తే ఆ దేవ దేవుడు సాక్షాత్కరిస్తాడని గజేంద్ర మోక్షం మనకు తెలియజేస్తుందని చెప్పారు. హైందవ ధర్మాన్ని ప్రపంచం నలు చెరుగులకు వ్యాప్తి చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్రమంలో సచ్చిదానంద సరస్వతి మహాస్వామి, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ బాబు, ఎమ్మెల్యేలు బగ్గు రమణమూర్తి, సుందరపు విజయ్ కుమార్, శ్రీకాకుళం జెడ్పీ చైర్మన్ పిరియ విజయ సాయిరాజ్, మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్, గణేష్, భీమ శంకరశాస్త్రి, దత్తాత్రేయ ఘనాపాటి, నిమ్మల దాసు, వెంకటేశ్వర ఘనాపాటి తదితరులు పాల్గొన్నారు. రమేష్ శర్మను అతిథులు ఘనంగా సన్మానించారు.

## కాన్వాయ్‌లో ప్రమాదం

(మొదటి పేజీ నుంచి)

విశాఖ స్టీల్ ప్లాంట్కు కేంద్రప్రభుత్వం రూ. 11,440 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. అయితే ప్లాంట్ ప్రైవేటీకరణపై జరిగిన ప్రచారంతో కార్మికులు, ఉద్యోగులల్లో ఇంకా గందరగోళం నెలకొని ఉంది. దీంతో ప్లాంట్ను సందర్శించి కార్మికులు, ఉద్యోగ సంఘాల్లో ఉన్న అపోహలను తొలగించే బాధ్యతలను కేంద్రమంత్రి కుమారస్వామి, భూపతిరాజు శ్రీనివాస్ వర్మకు కేంద్రం అప్పగించింది. ఇందులో భాగంగా ఇద్దరు మంత్రులు విశాఖ ఉక్కు పరిశ్రమకు వచ్చారు. ఈ క్రమంలో విశాఖ ఎయిర్ పోర్టుకు వచ్చిన మంత్రులను కూటమి నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్టీల్ ప్లాంటు బయల్దేరిన నేపథ్యంలో అనుకోని ఘటన ఎదురైంది. ఒక్కసారిగా కాన్వాయి ప్రమాదం జరిగింది. రోడ్డుపై స్పీడుగా వెళ్తున్న క్రమంలో ఓ కారు డ్రైవర్ సడెన్ బ్రేక్ వేసే ప్రయత్నం చేశారు. అయితే వెనుకున్న కారు అదుపు తప్పింది. ముందున్న కారును ఢీకొట్టింది. ఇలా ఒకదానినొకటి బలంగా ఢీకొట్టుకున్నాయి. దింతో స్థానికంగా కొంత గందరగోళం నెలకొంది. అయితే ప్రమాదం నుంచి కేంద్రమంత్రులు కుమారస్వామి, భూపతిరాజు శ్రీనివాస్ వర్మ సురక్షితంగా బయటపడ్డారు. దీంతో కూటమి నేతలు ఊపిరిపీల్చుకున్నారు.

## మహాత్ముని జీవిత చరిత్ర స్ఫూర్తిదాయకం

### గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

**విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త:**



మహాత్మా గాంధీజీ జీవిత చరిత్ర భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. అహింసా మార్గంతో స్వాతంత్ర్య సాధనలో అమోఘమైన పాత్ర పోషించారని కొనియాడారు. మహాత్ముని ప్రస్తావన లేకుండా దేశ చరిత్ర ఉండదని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గాన్ని అందరూ అనుసరించడమే నిజమైన నివాళిగా కలెక్టర్ అభివర్ణించారు. గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి మహాత్ముడు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయనతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, ఏవో ఈశ్వరరావు, వివిధ విభాగాల అధికారులు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు.

# లౌకిక వాదానికి తూట్లు..

### గాంధీ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి

### మహాత్మాగాంధీ వర్ధంతిలో సీపీఐ జాతీయ కార్యదర్శి డి రాజా

**విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త:**




కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ లౌకికవాదానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని విచ్చిన్నం చేస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి డి రాజా ఆరోపించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం జీవీఎంసీ గాంధీ విగ్రహాన్నికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ అన్నీ తరాలవారికి ఆదర్శమని, అన్నీ మతలవారిని ఏకతాటిపైకి తెచ్చిన ఘనత గాంధీ కి చెందుతుందన్నారు. గాంధీనీ చంపిన గాడ్సేకు నేడు బీజేపీ, ఆర్ ఎస్ ఎస్ వాదులు దండలు వేసి నివాలు అర్పిస్తున్నారంటే లౌకిక వాదం, ప్రజాస్వామ్యం పట్ల వీరికి ఏమాత్రం గౌరవం ఉందొ అర్ధం చెశుకోవాలన్నారు. గాంధీ గారి స్ఫూర్తితో ప్రజహక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణకు సీపీఐ పోరాటం చేస్తుందని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. గాంధీ కలలు కన్న ఆశయాల సాధనకు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినవరమౌతామని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు అనిరాజా,అమర్జిత్ కౌర్, బాలచందర్ కాంగో, పశ్య పద్మా,సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి,జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు,మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభం అయినా మాఘ మాసం పూజలు

### ఫిబ్రవరి 8న లీలా మాధవస్వామి వార్షికళ్యాణం

### ఆలయ వంశ పారం పర్యార్చికులు సనపల. రవీంద్ర కుమార్

**మాధవధారు ప్రభాతవార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రం మాధవ దారలో వెలసిన శ్రీ లీలా మాధవ స్వామి ఆలయంలో గురువారం ఉదయం నుంచి మాఘమాసం పూజలు ప్రారంభం అయినవి అని స్వామివారి వంశపారంపర్య అర్చకులు సనపల. రవీంద్ర కుమార్ తెలిపారు. గురువారం ఆలయ ఆవరణలో ఆయన మాట్లాడుతూ నేటి నుంచి ఫిబ్రవరి 28 వరకు మాఘమాసం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించబడును అని తెలిపారు. ఫిబ్రవరి 8వ తారీఖున భీష్మ ఏకాదశి సందర్భంగా స్వామివారి వార్షి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించబడును తెలిపారు. కళ్యాణ అనంతరం సాయంత్రం స్వామివారిని మాధవధార పురవీధుల్లో అత్యంత వైభవంగా తిరువీధి జరుగునని పేర్కొన్నారు. 12వ తేదీన మాఘ పౌర్ణమి, 16వ తేదీన ఆదివారం పరస నిర్వహించబడునని పేర్కొన్నారు. ఈ మాసంలో భక్తులు వేల సంఖ్యలో జలదారుల స్నాన మాచరించడం విశేషమని తెలిపారు. కళ్యాణ మహోత్సవం లో ఆలయ అర్చకులు అందరూ పాల్గొంటారని పేర్కొన్నారు.

## హోరాహోరీగా సాగుతున్న 18వ సిఎం ఆర్ అయిస్ట టెన్నిస్ టోర్నమెంట్

**విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త:**



18వ సీఎం రిజిస్టర్ టోర్నమెంట్ పోటీలు సాగుతున్నాయి. ఈరోజు జరిగిన మ్యాచ్లో ముఖ్యంగా తమిళనాడు చెందిన 35 ప్లస్ కేటగిరి లో కన్నన్ సేతు, విజయనగరం చెందిన దీపు చంద్ర, పై 9-2 స్కోర్ తో ఇంకొక తమిళనాడు చెందిన 45 ప్లస్ క్యాటగిరి క్రీడాకారుడు కె వి యన్ మూర్తి, 9-6 స్కోర్ తో విశాఖపట్నం చెందిన వి రామకృష్ణ పై గెలుపొందారు 75 ప్లస్ డబుల్స్ మ్యాచ్ లో డి ఎస్ ఎన్ రాజు, ఎన్ ఎస్ రాజు జోడి 9-6 స్కోరుతో విజయవాడకు చెందిన డీ జీ రెడ్డి, మల్లికార్జున్ నాయుడు పై గెలుపొందారు. అలాగే ఈరోజు మహిళల టోర్నమెంట్ కూడా ప్రారంభమైంది ఇందులో కవిత, శైలజ, రజనీకుమారి, ప్రియదర్శిని తదితరులతో మ్యాచులు విజయం సాధించారు అని టోర్నమెంట సెక్రటరీ డి ఎస్ ఎన్ రాజు టోర్నమెంట్ డైరెక్టర్ సతీష్ తెలిపారు. మరియు రేపు ఉదయం 8 గంటలకు చిల్డ్రన్ టోర్నమెంట్ ఆంధ్ర యూనివర్సిటీ టెన్నిస్ గ్రౌండ్లో ప్రారంభమవుతాయని చిల్డ్రన్ టోర్నమెంట్ ఆర్గనైజర్ నడింపల్లి కృష్ణంరాజు తెలిపారు కార్యక్రమంలో అయిస్ట్ వైస్ ప్రెసిడెంట్ ప్రేమ్ చంద్, సేల్ రాజు తదితరులు పాల్గొన్నారు

## హీరో మోటోకార్ప్ డెస్టినీ




**విశాఖపట్నం, జనవరి 30, ప్రభాతవార్త:**

ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ హీరో మోటోకార్ప్ నూతనంగా రూపొందించిన సరికొత్త డిస్టిడి 125 మోడల్ కు చెందిన 3 వాహనాలను మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం రీజనల్ డైరెక్టర్ వరా రవీంద్ర ప్రారంభించారు.

ఈ కార్యక్రమం లో హీరో మోటో కార్ప్ ప్రోడక్ట్ స్ట్రాటజీ సీనియర్ మేనేజర్ రాజీవ్ రంజన్, టెస్టింగ్ సేల్స్ మేనేజర్ రామరాజు, ఫైనాన్స్ మేనేజర్ సుదర్శన్ రావు, శ్రీ హర్ష మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ టీ.వీ.ఎస్.ఎన్.రాజు తో పాటు షో రూమ్ ఉద్యోగులు వినియోగదారులు పాల్గొన్నారు.

## సింహాద్రినాధుని సన్నిధిలో ఇంచార్జ్

### దేవాదాయ శాఖ కమిషనర్

**సింహాచలం ప్రభాతవార్త జనవరి 30...**



రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్చార్జ్ కమిషనర్ కే రామచంద్ర మోహన్ గురువారం సింహాచలం దేవస్థానం పర్యటించారు సింహాచలం ఇవ్వగా ఆరేళ్లు పైగా ఈవోగా విధులు నిర్వహించడం తెలిసిందే. దేవస్థానం సిబ్బంది తో పాటు జిల్లాలోని దేవాదాయ శాఖ అధికారులు అభినందనలు తెలిపారు. స్థానాచార్యులు టి పి రాజగోపాల్ , ప్రధాన అర్చకులు గొడవర్తి శ్రీనివాసచార్యులు ఇంచార్జ్ కమిషనర్ కి సాలువాతో సత్కరించి ఆశీర్వచనం చేశారు. ఈవో త్రినాధ రావు, విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ సుజాత, రాధ, రామతీర్థం ఈవో ఇజ్రోతు శ్రీనివాసరావు, సింహాచలం దేవస్థానం ఏ ఈ ఓ లు ఆనంద్ కుమార్, సూపర్డెంట్ పాలూరి నర్సింగరావు, కమిషనర్ కు పుష్పగుచ్చాలు, చిత్రపటాలు అందించి అభినందనలు తెలియజేశారు.

## మహాత్మునికి గంటా నివాళులు



**విశాఖపట్నం, జనవరి 30:**

మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సత్యం, అహింస ఆయుధాలుగా దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన ఆ మహానుభావుడిని ప్రతీ ఒక్కరూ స్మరించుకోవాలని గంటా పేర్కొన్నారు. మహాత్ముడు చూపించిన బాటలో నేటి తరం నడవాలని పిలుపునిచ్చారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఆరిలోవ, జనవరి 30, ప్రభాతవార్త**

విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు లో 33/11 కె వి పైనాపిల్ కాలనీ ఎస్ ఎస్ లో 11 కెవి పైనాపిల్ కాలనీ ఫీడర్ పైన మరియు చెట్లు కొమ్మలు నరకడం తో పాటు మరమ్మత్తులు పని చేపడుతున్నందున శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు శ్రీకృష్ణాపురం రామకృష్ణాపురం, ఎస్ఎస్ఎన్ నగర్ , కామాక్షి నగర్ , సీ ఐ డి ఆఫీస్, జే ఎన్ యు ఆర్ ఎం బ్లాక్, గల్ఫ్ క్లబ్, ఇండస్ హాస్పిటల్స్ తదితర పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేటర్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన చోడవరం డిగ్రీ కళాశాల విద్యార్థిని సవరాల

చోడవరం, జనవరి 30, ప్రభాతవార్త




సమైక్యత శిబిరానికి చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థిని సవరాల వెంకటలక్ష్మి ఎంపిక అయ్యారు ఈమె చోడవరం డిగ్రీ కళాశాలలో బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువు తున్నది జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపిక అయి నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి కిరణ్ కుమార్ ధ్రువపత్రాన్ని అందజేశారు ఈ శిబిరం ఫిబ్రవరి 4వ తేదీ నుండి వారం రోజులపాటు చండీగర్ యూనివర్సిటీ పంజాబ్లో జరుగునని తెలియజేశారు. వివిధ రాష్ట్రాల నుండి ఎంపికైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ శిబిరంలో పాల్గొని వారి సంస్కృతి సాంప్రదాయాలపై ప్రదర్శనలు చేస్తారు. ఈ కార్యక్రమానికి చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని వెంకట్ లక్ష్మిని ఎంపిక చేసినందుకు ఆంధ్ర యూనివర్సిటీ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్ హరినాథ్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ భాగ్యలక్ష్మిలకు చోడవరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చోడవరం ప్రభుత్వ కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపిక అయినా వెంకట్ లక్ష్మి కు ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్ ఉపాధ్యాయులు విరత్నభారతి, బి పిచ్చమ్మ, బి మాల్యాద్రి విద్యార్థులు విద్యార్థినిలు అభినందనలు తెలియజేశారు.

## ఇస్రో శాస్త్రవేత్తల సేవలు దేశానికి గర్వకారణం

అనకాపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో ) అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రాకెట్ల ప్రయోగం దిగ్విజయం కావడం భారతదేశానికి మంచి పేరు తీసుకు వచ్చినందుకు శాస్త్రవేత్తల కు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు, శ్రీ భోగలింగేశ్వర దేవస్థాన చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ అభినందనలు తెలిపారు. 2250 కిలోలు బరువు ఉన్న ఈ ఉపగ్రహం అంతరిక్షం నుంచి జిపిఎస్ సేవలు అందించడం, భూ జల, వాయు మార్గాల్లో వాహన శోధకులకు ఉపయోగపడడం, ఈ ప్రయోగ చైర్మన్ వి.నారాయన్ ముమ్మాటికి అభినందనీయమని అన్నారు. ఇందులో రెండు మానవ రహిత, ఒకటి మానవ సహిత ప్రయోగమని షార్ నుంచి జరిపిన వందల రాకెట్ల ప్రయోగం దేశానికే గర్వకారణం అని అన్నారు. అంతరిక్షంలో భారత్ ను నాలుగవ దేశం గా నిలిపిందని, 1979లో ఎస్ఎల్వి 3 రాకెట్ ప్రయోగం విజయంతో ఇస్రో విజయాల పరంపర ప్రారంభించిందని, 4 కోట్లు ఈ ప్రయోగాలకు అందజేసిన భారత ప్రధానమంత్రి శాస్త్రవేత్తల మీద నమ్మకంతో ఇచ్చినందుకు ప్రధాని నమ్మకం ఒమ్ము కాకుండా దేశాన్ని ప్రపంచ స్థాయిలో శాస్త్రవేత్తలు నిలిపారని అన్నారు. ఒకప్పుడు నాసా భారత శాస్త్రవేత్తలను చిన్న చూపు చూసే వారిని నేడు నాసాతో పోటీ పడే స్థాయిలో శాస్త్రవేత్తలు ఉన్నారని, ప్రపంచ దేశాలు వారి ఉపగ్రహాలను ఇస్రో శాస్త్రవేత్తల ద్వారా అంతరిక్షంలోకి ప్రయోగాలకు భారతదేశం ద్వారా పంపిస్తున్నారని అంతటి ఖ్యాతిని సంపాదించిన ఇస్రో శాస్త్రవేత్తల కృషి దేశానికే గర్వకారణం అని అన్నారు.

## ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన దొడ్డి

అనకాపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు. సచివాల యంలో మర్యాద పూర్వక కలిసారు. మండ లంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతో పాటు కూటమి పార్టీల మధ్య సఖ్యతను కూడా వివరించారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను పార్టీ వర్గాల ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చంద్రబాబు సూచించారు.

## గీత కులాల వారికి 50 శాతం లైసెన్స్ ఫీజు రాయితీ

అనకాపల్లి, జనవరి 30, ప్రభాతవార్త

దరఖాస్తు రుసుములు పై రాష్ట్ర ప్రభుత్వం గీత కులాల వారికి లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీ కల్పించిందని జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి వి.సుధీర్ తెలిపారు. దరఖాస్తు రుసుం 2 లక్షలు కాగా లైసెన్స్ ఫీజు సాధారణ ఫాలసీతో పోలిస్తే సగం లైసెన్స్ ఫీజు మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. రోలు గుంట, ఎలమంచిలి రూరల్, చీడికాడ మండలాలకు 2024 -25 కు మిగిలిన 8 నెలలకు 18,33,334 , 2025 - 26 కు గానూ 30,25,000 చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. అలాగే అనకాపల్లి రూరల్, మునగపాక, కోటవురట్ల, మాకవరపాలెం, నాతవరం, రాంబిల్లి, దేవరాపల్లి, బుచ్చెయ్యపేట, పాయకరావుపేట, నక్కపల్లి, వి.మాడుగుల, రావికమతం మండలాలకు 2024 - 25 కు మిగిలిన 8 నెలలకు 21, 66, 667 , 2025-26 కు 35,75,009 చెల్లించాలని అన్నారు. దరఖాస్తులు ఫిబ్రవరి 5 వ తేదీ సాయంత్రం 5 గంటలవరకూ స్వీకరించడం జరుగుతుందని, గీత కులాల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బ్రాండిక్స్ పరిశ్రమలో పెంచిన పని సమయాన్ని వెంటనే తగ్గించాలి.. ఎంపీపీ బోదుపు గోవింద్

ఎలమంచిలి, జనవరి 30, ప్రభాతవార్త



అచ్చుతాపురంలోని ఎస్సీ జెడ్ బ్రాండిక్స్ పరిశ్రమలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు పని సమయాన్ని అరగంటకు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని నియోజవర్గ యువనేత ఎంపీపీ గోవింద్ అన్నారు. పరిశ్రమలోనే మహిళా కార్మికులు అధికంగా పనిచేస్తున్నారని మీరు చాలా దూర ప్రాంతాల నుండి పనికి వెళ్తున్నారని అలాంటి వారికి మరొక అరగంట పెంచడం ఎంతవరకు న్యాయమని పరిశ్రమల యజమాన్యాన్ని ప్రశ్నించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏర్పాటు చేసిన ఈ బ్రాండ్ ఎక్స్ పరిశ్రమ కేవలం మహిళలకు ఉపాధి కల్పనా జేయాలని ఏర్పాటు చేశారని ఇప్పుడు అరగంట సమయాన్ని పెంచడం ఎంతవరకు సమంజసమని అన్నారు వెంటనే పెంచిన సమయాన్ని వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మరణేశ్వరరావు, సంతోష్ పాల్గొన్నారు.

## పట్టణంలోని తూనిక కొలతల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు

### అనుమతులు లేకుండా ప్యాకింగ్‌తో విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు

ఎలమంచిలి, జనవరి 30, ప్రభాతవార్త



పట్టణంలోని తూనికల కొలతల శాఖ అధికారి డి.అనురాధ గురువారం ఆకస్మికంగా దుకాణాలను తనిఖీ చేశారు. మొబైల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించి మూడు దుకాణాలపై కేసును నమోదు చేసినట్లు అధికారులు తెలి యజేశారు. మొబైల్ దుకాణాల్లోని నాణ్యమైన వస్తువులను విక్రయించాలని వీటికి అనుమతులు ఉన్న వాటినే విక్రయించాలని సూచించారు. బ్రాండ్ వస్తువులు మాత్రమే, ఎమ్మార్పీ ధరలు ఉన్నవాటినే విక్రయించాలని అన్నారు. కిరాణా షాపుల్లోనే అనధికారంగా ప్యాకింగ్ చేస్తున్న సరుకులు వైకల్యం నిర్వహించి కేసులు నమోదు చేశామని తెలిపారు. పట్టణంలోని కిరాణా షాపుల్లో అనధికారిక గా ప్యాకింగ్ చేయడం నేరమని అనుమతులు తప్పకుండా తీసుకున్నాక ప్యాకింగ్ చేసి విక్రయించాలని అధికారులు తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య కేసులో నలుగురు నిందితులు అరెస్టు రిమాండ్ కి తరలింపు : డి.ఎస్.పి శ్రావణి

అనకాపల్లి, జనవరి 30, ప్రభాతవార్త



కశింకోట మండలం వెదురు పర్తిలో సంచలనం కలిగించిన వివాహిత సుమ ఆత్మహత్య కేసులో ఆమె తల్లి మిరియాల వెంకయ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి తెలిపారు. కశింకోట పోలీస్ స్టేషన్లో వివాహిత ఆత్మహత్యపై డీఎస్పీ శ్రావణి గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు మండలం కాపవరం గ్రామానికి చెందిన మిరియాల సుమకు అనకాపల్లి జిల్లా కశింకోట మండలం వెదురుపర్తి గ్రామానికి చెందిన పలివెల కృష్ణ సాగర్ కు 2019వ సంవత్సరంలో వివాహం జరిగిందన్నారు. వివాహ సమయంలో లక్ష రూపాయల కట్నం మరొక లక్ష రూపాయలు ఇతర లాంచనాలు, ఆడపడుచు కట్నంగా 30,000 ఇచ్చారని ఫిర్యాదులో సుమ తల్లి తెలిపిందన్నారు. ఈ దంపతులకు నాలుగేళ్లు, రెండేళ్లు గల ఇద్దరు కుమార్తెలు ఉన్నారు అని అన్నారు. కొంతకాలం సజావుగా సాగిన ఈ సంసారంలో అదనపు కట్నం కోసం అత్త, మామ, భర్త, ఆడపడుచుల వేధింపులు ఎక్కువ అవ్వటంతో దపదపాలుగా డబ్బులు ఇచ్చామన్నారు. ఈ మధ్యకాలంలో కూడా పదివేల రూపాయలు వారికి ఇచ్చామని తల్లి ఫిర్యాదులో తెలిపారు అని అన్నారు. భర్త, అత్త మామ ఆడపడు చులు వ్యక్తిగత వేధింపులు ఎక్కువ అవ్వటంతో మనస్తాపానికి గురై రెండు రోజుల క్రితం దాబా మీద ఉన్న ఇంట్లో కిటికీ గల ఐరన్ పైపుకు చీర కట్టి ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకుందని అది గమ నించి కుటుంబ సభ్యులు బయటికి తీసేసరికి శ్వాస విడిచిందని, ఈ ఆత్మహత్య పై మృతురాలు తల్లి మిరియాల వెంకయమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి భర్త పలివెల కృష్ణ సాగర్, మామ అప్పారావు, అత్త పార్వతి, ఆడపడుచు అల్లూరు వసంత అలియాస్ మేరి లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని అన్నారు. ఈ మీడియా సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు, ఎస్సైల లక్ష్మణరావు, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ

నక్కపల్లి జనవరి 30, ప్రభాతవార్త



నెహ్రూ యువ కేంద్రం విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు (వాలీబాల్,త్రో బాలు, అథ్లెటిక్స్) ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.శివయ్య చేతుల మీదుగా బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కోచ్లు రాంబాబు, చిరంజీవి, ఫిజికల్ డైరెక్టర్ కే.దుర్గారావు పాల్గొన్నారు.

## రవి వర్మను సత్కరించిన బోడపాటి

నక్కపల్లి జనవరి 30, ప్రభాతవార్త



రాష్ట్ర పారా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా తుని ప్రాంతంలో జరిగిన దివ్యాంగుల వాలీబాల్ పోటీలకు సహకరించిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి, పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన ఇందుకూరి రవివర్మను రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్తు ఘనంగా సత్కరించారు. అంగ వైకల్యాన్ని ఓడించి ప్రజాభిమానాన్ని గెలుచుకున్న దివ్యాంగులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ రవి వర్మ వారందరినీ అభినందించారు. ఈ సందర్భంగా పోటీలకు సహకరించి చేయూతనందించిన రవి వర్మకు బోడపాటి శివ దత్తు అభినందనలు తెలిపారు. రవివర్మ సేవలను కొనియాడారు.

## అల్లాడ రాముకు ఘన నివాళులు.!

నక్కపల్లి జనవరి 30, ప్రభాతవార్త



టిడిపి మాజీ పట్టణ దేశం అధ్యక్షులు సీనియర్ పార్టీ నాయకులు అల్లాడ రాము కు కుటుంబ సభ్యులు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి ఆవిర్భావం నుంచి రాము ఒక మంచి కార్యకర్తగా నాయకుడిగా పట్టణంలో అందరితో మంచిగా పని చేసిన వ్యక్తిని సంతాపం సందర్భంగా పేర్కొన్నారు. ఆయనకు నివాళులర్పించిన వారిలో రాష్ట్రస్థాయి కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, తోపాటు అల్లాడ కొండబాబు సన్యాసిరావు, తాతారావు, ముద్ద శ్రీనివాసరావు, హాకీ క్లబ్ ప్రధాన కార్యదర్శి కోల్నాటి తాతాజీ తదితరులు ఉన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత..!

నక్కపల్లి జనవరి 30, ప్రభాతవార్త

ఉపమాక సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 33 /11 కేవీ నందు శుక్రవారంనాడు ఉదయం ఉపమాక ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు సబ్ స్టేషన్ 11 కెవి పరిధిలో గల రూరల్ ఫీడర్ నందు చెట్టుకొమ్మలు తొలగించుట నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపి నిలిపి వేస్తున్నట్లు డిఈ ఆదేశాల మేరకు ఏఈ కృష్ణ గురువారం ప్రకటనలో తెలిపారు. కావున ఈ క్రింది తెలిపిన గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును అని చెప్పారు. దీని దృష్టిలో ఉంచుకొని ఈ క్రింది గ్రామాల వినియోగదారులు సహ కరించవలసిందిగా కోరారు. విద్యుత్ సరఫరా నిలిపి వేయబడు గ్రామాలు వివరాలను తెలియజేశారు. పెద్ద తీనార్ల, చిన్న తినార్ల, జానకయ్య పేట, సిహెచ్ ఎల్ పురం, కాగిత, న్యాయంపూడి, చందనాడ, ఉప్మాక, ఉన్నాయన్నారు.

## మహాత్మా గాంధీకి ఘన నివాళులు.!

నక్కపల్లి జనవరి 30, ప్రభాతవార్త



మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా మండల పరిషత్ కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి ఎండిఓ దెందుకూరు సీతా రామరాజు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారతదేశానికి మహాత్మా గాంధీ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఈవో పిఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శులు పివిపి రాజశేఖర్, మూర్తి, నర్సింగరావు, జూనియర్ అసిస్టెంట్ మూర్తి, పలువురు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## జగన్ విధానాలతో వైకాపా ఖాళీ ఖాయం

ఎలమంచిలి, జనవరి 30, ప్రభాతవార్త



అచ్చుతాపురంలోని ఎస్టిబిఎల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కిలాడి చిన్న, నాయకులు, ఆధ్వర్యంలో కొత్త మోసాయిపేట గ్రామానికి వైకాపా చెందిన చిట్టి తాతారావు, స్కూల్ చైర్మన్, కృష్ణ విజయ్, నాని, రాము, శివ, శ్రీను, సింహాద్రి, సింహాద్రి,15 మంది నాయకులు జన సేన పార్టీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు దెబ్బతీసినా జగన్, వైకాపా నాయకుల మాటతీరు మారలేదన్నారు. వైకాపా ఖాళీకావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రఘువర్మ విస్తృత పర్యటన..!

నక్కపల్లి జనవరి 30, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘు వర్మ నక్కపల్లి మండలంలో గల వివిధ ఉన్నత పాఠశాలలో గురువారం పెద్ద ఎత్తున ఉపాధ్యాయులను కలిశారు. ఈ సందర్భంగా కేజీబీవీ ,రెసిడెన్షియల్ పాఠశాల ను సందర్శించి రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మరోసారి శాసనమండలికి పంపించాలని పిలుపునిచ్చారు. ముందుగా తను ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్నానని గతంలో మీ అందరూ అందించిన సహకారమే ఉపాధ్యాయుల సమస్యలపై నీతిగా నిజాయితీగా పనిచేసే అవకాశం కల్పించారని భవిష్యత్తులో కూడా అటువంటి బాటలో నడుస్తూ చివరి శ్వాస ఉన్నంతవరకు ఉపాధ్యాయుల సమస్యలపై పని చేస్తానని ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ ప్రచార కార్యక్రమంలో జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షులు కేకేఎల్ఎన్ ధర్మారావు, రాష్ట్ర కౌన్సిలర్ కొండలరావు జిల్లా నాయకులు కర్రీ వీర భద్ర రావు, ఎస్.రాయవరం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.శ్రీనివాసరావు, జి.సునీల్, నక్కపల్లి మండల శాఖ అధ్యక్షులు వై.కృష్ణ, ప్రధాన కార్యదర్శి సిహెచ్. అప్పలరాజు, గౌరవ అధ్యక్షులు ఫల్గుణరావు, ఉపాధ్యక్షులు డి.నరసింహమూర్తి, బి.సింహాచలం, లక్ష్మణరావు, కిల్లాడ శ్రీనివాసరావు, ఏ.ఏసు దేవుడు, కే రంగబాబు, బి.శ్రీనివాసరావు, కే.రాజేష్, ఎం.కళ్యాణ్ నాయుడు, నాగరాజు, జి సురేష్, .కిరణ్ కుమార్, కే.జగదీష్, ఎస్.శ్రీను, సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల కోసం పనిచేయడమే నా ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్సీ పాకలపాటి

నక్కపల్లి జనవరి 30, ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యల కోసం ఒక ఉపాధ్యాయుడిగా శాసన మండలిలో గళం విప్పడమే నా ప్రధాన లక్ష్యమని ఆ విధంగా ప్రస్తుతం పనిచేశానని, మరో అవకాశం కల్పిస్తే చివరి శ్వాస ఉన్నంతవరకు ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల సమస్యలపై పని చేస్తానని ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ చెప్పారు. పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఏపీటీఎఫ్ తరఫున బరిలో ఉన్న ఆయన పలు పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. రాజకీయాలకతీతంగా ప్రభుత్వం దృష్టికి ఉపాధ్యాయుల సమస్యలు తీసుకు వెళ్ళేటట్లు ఆ సమస్యలు పరిష్కార దిశగా పనిచేయడమే రఘు వర్మ లక్ష్యమని అన్నారు. ఉపాధ్యాయులు అండతో గెలిచి రాజకీయ పార్టీలతో కలిసిపోయి ఉపాధ్యాయ సమస్యలను పక్కన పెట్టే పద్ధతి తనది కాదని అన్నారు. నీతిగా నిజాయితీగా ఉపాధ్యాయులందరి కోసం పని చేస్తానని నిరంతరం మీ మధ్యనే ఉంటానని మరో అవకాశం కల్పించాలని ఇప్పటికే అనేకమైన జీవోలను తీసుకొచ్చిన ఘనత ఎపిటిఎఫ్ దేనని అన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో ఆలోచించి విజయానికి చేయి చేయి కలపాలని రఘువర్మ ఎటువంటి వ్యక్తి అనేది మీ అందరికీ తెలుసని చెప్పవలసిన అవసరం లేదని అన్నారు. జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షులు కేకేఎల్ఎన్ ధర్మారావు, రాష్ట్ర కౌన్సిలర్ కొండలరావు, జిల్లా నాయకులు కర్రీ వీరభద్ర రావు, ఎస్.రాయవరం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే.శ్రీనివాసరావు, జి.సునీల్, నక్కపల్లి మండల శాఖ అధ్యక్షులు వై.కృష్ణ, ప్రధాన కార్యదర్శి సిహెచ్.అప్పలరాజు, గౌరవ అధ్యక్షులు ఫల్గుణ రావు, ఉపాధ్యక్షులు డి.నరసింహమూర్తి, బి.సింహాచలం, లక్ష్మణరావు, కిల్లాడ శ్రీనివాసరావు, ఏ.ఏసు దేవుడు, కే రంగబాబు, బి.శ్రీనివాసరావు, కే.రాజేష్, ఎం.కళ్యాణ్ నాయుడు, నాగరాజు, జి.సురేష్, కిరణ్ కుమార్, కే.జగదీష్, ఎస్.శ్రీను, సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## గుల్లిపాడు వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి భూములు పరిశీలన.!

నక్కపల్లి జనవరి 30, ప్రభాతవార్త



గుల్లిపాడు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ విషయమై ఆర్డిఓ వివి రమణ సర్వే అడిషనల్ డైరెక్టర్ గోపాల రాజులు కలసి గురువారం పరిశీలన చేశారు దీనికి సం బంధించిన మ్యాపుల పరిశీలించి సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడారు. ఈ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంకి సంబంధించి పూర్తిస్థాయి వివ రాలను రైల్వే అధికారులకు తెలియజేసి మరోసారి పరిశీలన చేసిన అనంతరం నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని ఆర్డీవో వివి రమణ తెలిపారు. ఆయనతోపాటు తాసిల్దార్ ఆర్.నరసింహమూర్తి ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగభూషణం ఉన్నారు.

## కాలుష్యం నుంచి సముద్ర జలాలను కాపాడుకుంటాం: బొలిశెట్టి

నక్కపల్లి జనవరి 30, ప్రభాతవార్త



పరిశ్రమల కారణంగా కలుషితమవుతున్న సముద్రపు జలాలను కలుషితం కాకుండా కాపాడుకుంటామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ తెలిపారు. గురువారం మండలంలోని రాజయ్యపేట సముద్రతీరంలో జల కాలుష్యం సందర్భంగా మృత్యువాత పడుతున్న సముద్రపు తాబేలు విషయాన్ని తెలుసుకున్న ఆయన వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా ప్రతినిధి రాజేంద్ర సింగ్‌తో పాటు పాయకరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జితో కలిసి పరిశీలించారు. పలువురు మత్స్యకారులు సముద్ర జలాలు కలుషితం పైన ఆయనకు వివరించారు. తరచూ తాబేలు చనిపోతున్నాయని చెబుతూ ప్రధానంగా కాలుష్య పరిశ్రమల కారణంగా ఇటువంటి పరిస్థితి వస్తుందని తెలియజేశారు. బొలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కలుషితం పైన పూర్తిస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు తెలియ చేస్తామని, కాలుష్య నియంత్రణ మండలి కలుస్తామని తాబేలు మృత్యువాత పడకుండా కాపాడుకుంటామని తెలిపారు. జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగా సుధాకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు పిక్కి కోదండరావ్ తదితరులు ఉన్నారు.

## 3వ వార్డులో జరిగిన అల్లర్లలో మూడు కేసులు నమోదు : నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు

నర్సీపట్నం, జనవరి 30,ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ 3వ వార్డులో 28వ తేదీ రాత్రి జరిగిన అల్లర్లలో మూడు కేసులు నమోదు చేసినట్లు నర్సీపట్నం డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. పాత రౌడీషీటర్ రౌతు మల్లేష్, తన ఇద్దరు కుమారులతో కలిసి విధ్వంసాలకు పాల్పడ్డారన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహంను ధ్వంసం చేయగా ఒక వ్యక్తి ప్రశ్నించగా ఆయనపై దాడి చేశారన్నారు. అంతటితో ఆగకుండా ఆయన ఇంటికి వెళ్లి ఆ ఇంటి ముందు ఉన్న రెండు ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేశారని, ఆ ఇంట్లోక్ వెళ్లి మంచంను దగ్ధం చేశారన్నారు. అదే విధంగా వార్డులో విద్యుత్ పనులు చేస్తున్న సిబ్బంది విధులకు ఆటంకం కలిగి వారిని కూడా కొట్టడం జరిగిందన్నారు. అలాగే ప్రైవేటు అంబులెన్స్, ఆటోను ధ్వంసం చేశారని చెప్పారు. ప్రత్యేక టీమ్లో నిందితుల కోసం గాలిస్తున్నామని, త్వరలోనే పట్టుకున్నామన్నారు. రౌడీయిజం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ గోవిందరావు ఉన్నారు.

## జూనియర్ కళాశాలలో నైతిక మానవియ్య వెలుగులపై పరీక్షలు.!

నక్కపల్లి జనవరి 30, ప్రభాతవార్త



ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నైతిక మానవీయ విలువలపై ఫిబ్రవరి ఒకటో తేదిన, 3వ తేదీన పర్యావరణ విద్య పై పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి. శ్రీదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలకు 211 మంది విద్యార్థులు హాజరు అవుతున్నారని ప్రతి విద్యార్థి సమయపాలన పాటిస్తూ ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు సహకరించాలని పేర్కొన్నారు.

## ఆకట్టుకున్న లేగ దూడల ప్రదర్శన.!

నక్కపల్లి జనవరి 30, ప్రభాతవార్త



రాష్ట్ర పశు సమర్ధక శాఖ ఘనాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో గురువారం మండలంలోని చందనాడ గ్రామంలో రాష్ట్రీయ గోకుల మిషన్ నిర్వహించిన లేగ దూడల ప్రదర్శన విశేషంగా పాడి రైతులను ఆకట్టుకుంది. జిల్లా పశు గణాభివృద్ధి అధికారిని డాక్టర్ సౌజన్య ఆధ్వర్యంలో మూడు ఉత్తమ లేగ దూడలను ఎంపిక చేశారు. ఎంపిక చేసిన వాటికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడి డాక్టర్ వీర్రాజు మాట్లాడుతూ చెయ్యను లేకపోతే కదా లేగ దూడ తో మురిపాలు ఏ విధంగా త్రాగించాలి అనేదానిపైన పశువుల పెంపకం పైన పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శనకు మండలం నుంచి 45 దూడలు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆర్ కృపావతి, పలు పశువైద్య సిబ్బంది ఉన్నారు.

## గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజాధనం వృథా, అప్పుల ఊబిలోకి నెట్టిన గత వైసీపీ సర్కార్

### రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,జనవరి 30,ప్రభాతవార్త



గత వైసీపీ జగన్ ప్రభుత్వంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి పడేశారని అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలి పరిపాలించారని ఆర్భాటాలు.. విలాసాలు.. జల్సాలకు మాత్రమే జగన్ ప్రాధాన్యత ఇచ్చారని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. అల్లూరి జిల్లా పాడేరు కేంద్రంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గత వైసీపీ జగన్ ప్రభుత్వంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి పడేశారని అభివృద్ధి సంక్షేమం గాలి కి వదిలి పరిపాలించారని ఆర్భాటాలు.. విలాసాలు.. జల్సాలకు మాత్రమే జగన్ ప్రాధాన్యత ఇచ్చారని అభివృధి పై దృష్టి పెట్టలేదని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. పది లక్షల కోట్లు అప్పు తెచ్చారు అని ఏడాదికి డెబ్బై ఒకటి వేల కోట్లు అసలు లక్షా నలభై వేల కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం అని గడిచిన ఏడు నెలలలో ఆరోగ్య శ్రీ, ధాన్యం, ఫీ రియంబర్సిమెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిల కు ఇప్పటికే ఈ ఏడు నెలలలో ఇరవై రెండు వేల కోట్లు చంద్ర బాబు ప్రభుత్వం చెల్లించింది అని ఏడాదికి డెబ్బై ఒకటి వేల కోట్లు అసలు వడ్డీ చెల్లించే విధంగా వచ్చింది అని జగన్ ప్రభుత్వంలో అన్ని స్కాం లే తప్ప అభివృద్ధి ఎక్కడ లేదు అని డిగ్రీ ఫీ రియంబర్సిమెంట్ 2.832 కోట్లు బకాయి ఉంది అని 1800 కోట్లు ఆరోగ్య శ్రీ బకాయి ఉంది అని 19000 కోట్లు ఇరిగేషన్ కాంట్రాక్టర్ ల బకాయి ఉంది అని ఉపాధి హామీ బకాయి 2100కోట్లు ఉంది అని జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయిలు 1.40 లక్షల కోట్లు ఉన్నాయి అని ఈ స్థాయిలో గత ప్రభుత్వాలు ఎవ్వరు బకాయిలు పెట్టలేదు అని అప్పు తెచ్చినప్పుడు ఆదాయం పెంచే దిశగా ఉండాలి అని కానీ జగన్ జల్సాలకు ఖర్చుపెట్టారు అని అన్నారు. సచివాలయాలు కు వైసీపీ రంగులు వేసి 3000 కోట్లు వృథా చేశారని సెంటు పట్టా పేరుతో 7000 కోట్లు తాడేపల్లి ప్యాలెస్ లో పెన్నులు పేపర్ కోసం 9.82 కోట్లు ఖర్చు పెట్టారు అని జగన్ ఫ్యామిలీ పర్సనల్ టూర్ ఖర్చు 22.52 లక్షలు చేశారు అని విశాఖ భూములు కుంభకోణ 40000 కోట్లు జరిగాయి అని రేషన్ బియ్యం కుంభకోణం 7000 కోట్లు జరిగాయి అని ఇసుక దోపిడీ 6000 కోట్లు జరిగాయి అని ఎర్ర చందనం కుంభకోణం 25000 కోట్లు జరిగింది అని జగన్ ఐదేళ్ల అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎనిమిది లక్షల కోట్లు ప్రజాధనాన్ని కొల్లకొట్టారు అని భూ కేటాయింపులు గనులు తవ్వకాలు సోలార్‌కు అనుమతులు ఇలా ప్రతి దాంట్లో లక్షల కోట్లు సంపాదించారు అని చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కిలు కోడిగుడ్లు వంటి వాటిలో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు అని ఇలా జగన్ రెడ్డి కుటుంబ లూటీ 8లక్షల కోట్లు అని ఇది గత వైసీపీ ప్రభుత్వం అవినీతి బండారం అని జగన్ ప్రభుత్వంలో చేసిన జల్సాలకు విలాసాలకు ప్రజాధనం చేసిన అప్పులకు నేడు కూటమి ప్రభుత్వం వడ్డీ కడుతూ అప్పులు తీరుస్తూ కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ప్రజలకు అభివృధి సంక్షేమం అందిస్తున్నాం అని వైసీపీ ప్రభుత్వంలో ఘోరంగా ప్రజాధనం దుర్వినియోగం జరిగింది కాబట్టే వైసీపీ కి ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఇవ్వలేదు అని కూటమి ప్రజా ప్రభుత్వంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలోబాకురు సర్పంచ్ వెంకట రమణ రాజు దారేల సర్పంచ్ పాండు రంగ స్వామి, శోబకోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు ,జిసిసీ డైరెక్టర్ నాగరాజు ,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి తిరుపతి రావు, క్లస్టర్ ఇంచార్జీ లు మురళి, త్రినాథ్ ,హుకుంపేట ఎంపీటీసి కొమ్మ రమా, హుకుంపేట మండల ప్రధాన కార్యదర్శి సూర్యకాంతం, టీడీపీ నాయకులు అచ్చి బాబు, వీరరాజ్ తదితరులు ఉన్నారు.

## నేటి మీకోసం రద్దు : జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్

పాడేరు,జనవరి 30,ప్రభాతవార్త

ఈనెల 31వ తేదీ శుక్రవారం జరగనున్న మీ కోసం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 31వ తేదీ శుక్రవారం నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు అరకు చలి ఉత్స వాలు జరుగుతున్న సందర్బంగా మీ కోసం కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు వివరించారు. ఫిర్యాదుదారులు గమనించి మీకోసం కార్యక్రమంలో ఫిర్యాదులు అందజేయడానికి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఫారం-18, 19 క్లెయిమ్‌లను స్వీకరించడానికి నేడు చివరి తేది : జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్

పాడేరు, జనవరి30, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏలూరుతో తూర్పు-పశ్చిమ గోదావరి పట్టభద్రుల నియోజకవర్గం, శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయుల నియోజకవర్గం కోసం ఫారం-18, 19 క్లెయిమ్‌లను స్వీకరించడానికి 31 జనవరి చివరి తేదీ అని కలెక్టర్ స్పష్టం చేశారు.

## కాఫీ రైతులకు రూ.50లక్షలు బోనస్ : ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ వెల్లడి

పాడేరు,జనవరి30, ప్రభాతవార్త



చింతపల్లి ఎకోపల్పింగ్ యూనిట్కు కాఫీ పళ్ల సరఫరా చేసిన రైతులకు రూ.50 లక్షల మేరకు బోనస్ చెల్లిస్తున్నామని ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ స్పష్టం చేశారు. గురువారం ఆయన కార్యాలయంలో మాక్స్ సంస్థ ప్రెసిడెంట్, సెక్రటరీ, డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లా డుతూ ముందుగా రైతులకు కిలోకు రూ.44 లు చెల్లించడం జరిగిందన్నారు. ఇప్పుడు కేజీకి అదనంగా మరో ఎనిమిది రూపాయలు బోనస్‌గా చెల్లి స్తున్నామన్నారు. గత ఏడాది చెల్లించిన బోనస్ కంటే రెట్టింపు బోనస్‌ను రైతులకు అందిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 621 మెట్రిక్ టన్నుల పార్చ్‌మెంట్ కాఫీని ఐటిసి సంస్థకు విక్రయించామన్నారు. ప్రతీ రైతుకు బోనసు పారదర్శకంగా చెల్లిస్తామన్నారు. ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వి.ఎస్. ప్రభాకరరావు, ఎం. వేంకటేశ్వర రావు, మాక్స్ అధ్యక్షులు, కార్యదర్శి, బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

## అరకువైయస్సార్ పార్టీ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలుగా పూర్ణిమ

హుకుంపేట, జనవరి 30, ప్రభాతవార్త



అరకు వేలి అసెంబ్లీ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా కుమారి సమిద వెంకట పూర్ణిమ ఎన్నిక య్యారు. ఈ పదవికి ఎన్నికైన పూర్ణిమను అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం తన క్యాంపు కార్యాలయంలో అభినందనలు తెలుపుతూ సాలువ కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుంద న్నారు. పార్టీ అభివృద్ధి కార్యక్రమాల కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ గౌరవిస్తుందనడంలో ఇదే ఉదాహరణ అని తెలిపారు. పార్టీ బలోపేత కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు. ముంచింగి పుట్టు మండల వైసిపి అధ్యక్షుడు పాంగి పద్మారావు, వైసీపీ నాయకులు బాలరాజు, అనిల్, సూరిబాబు, గోవిందు, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## 'కోడ్' కూసింది...ఫ్లెక్సీ తొలగింది..!

కొయ్యూరు,జనవరి 30, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదలవనున్న నేపథ్యంలో గురువారం నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అధికారులు ఆ దిశగా చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గురువారం మండల కేంద్రంలోని వివిధ రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను రెవెన్యూ అధికా రులు, గ్రామ సచివాలయ సిబ్బంది తొలగిం చారు. ఎన్నికల నియమావళిని అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని మండల అధికారులు హెచ్చరిస్తు న్నారు. మండలంలోని 23 గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో రాజకీయ నేతల ఫ్లెక్సీలను స్థానిక గ్రామ సచివాలయాల సిబ్బంది తొలగిస్తున్నారు. కాగా ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడు దల చేసి, పదో తేదీ వరకు నామినేషన్లు స్వీకరించి, 11న పరిశీలించి, 13న ఉపసంహరణకు అవకాశం ఇచ్చి, 27న పోలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి : అరుకు మాజీ ఎమ్మెల్యే పాల్గున

డుంబ్రిగుడ రూరల్, జనవరి 30, ప్రభాతవార్త



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలో పేతమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి పాల్గున అన్నారు. అమెరికా పర్యటన ముగించుకుని భారతదేశానికి మూడు నెలల తర్వాత రావడంతో అరకు నియో జకవర్గం వైసిపి అనంతగిరి, అర కులోయ, డుంబ్రిగూడ, హుకుం పేట, పెదబయలు, ముంచంగి పుట్టు మండలాల నాయకులు, ఎంపీపీ, జెడ్పిటిసిలు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు కలసి విశాఖపట్నం విమానాశ్రయంలో గురువారం ఘన స్వాగతం పలికారు. అనంతరం గజమాలతో సత్కరించారు. జై పాల్గున, జై జై జగన్ అంటూ నినాదాలు చేశారు. విశాఖపట్నం నుండి పెద్ద సంఖ్యలో వాహనాలతో పాడేరు చేరుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం శ్రమించి పనిచేసే బలోపేతం చేయడానికి అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. వైస్ ఎంపీపీ శెట్టి ఆనందరావు, సర్పంచ్‌లు నాగేశ్వరావు, వెంకటరావు, లచ్చు, నాయకులు బాకా సింహాచలం, అశోక్ కుమార్, నాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీరాములు, కృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, పాల్గొన్నారు.

## మావోయిస్టు అరెస్టు.....

ఎటపాక, జనవరి 30, ప్రభాతవార్త



మండల పరిధిలోని విస్సాపురం పంచాయతీ చెరువు గుంపు గ్రామ శివార్లలో మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు సోడి పొజ్జాఅలియాస్ లలిత్‌ను స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. పాడేరు జిల్లా ఎస్పీ అమిత్ భర్దార్ గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. చత్తీస్ ఘడ్ రాష్ట్రం సుక్మా జిల్లా గొంది గుడ గ్రామానికి చెందిన సోడి పొజ్జా అలియాస్ లలిత్ కుంబింగ్ చేస్తున్న భద్రతా బలగాలను మందుపాతర పెట్టి హతమార్చాలనే ఉద్దేశ్యంతో మందుపాతర తరలిస్తుండగా భద్రతాదళాలకు పట్టుబడ్డాడు అని అన్నారు.10 సంవత్సరాల వయసులో పొజ్జా మావోయిస్టు పార్టీలో చేరాడు అని 2015లో చత్తీస్ ఘడ్ రాష్ట్రములోని పిడిమేల్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో పాల్గొన్నాడు అని పేర్కొన్నారు.ఈ ఎదురు కాల్పుల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారు అని అలాగే 2017,2019 లో జరిగిన ఎదురు కాల్పుల్లో పాల్గొన్నాడు అని అన్నారు.జనవరి 2019 లో మూర్గూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో బులెట్ గాయం అయింది అని .2024 లో ఏ.సి.యం. సభ్యుడిగా మావోయిస్టు పార్టీలో పదోన్నతి పొందాడు అని అన్నారు. అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలవాలి అని లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తుంది అని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కే. ధీరజ్ అడిషనల్ ఎస్పీ పాడేరు,జగదీష్ అడపాల్లి ఓ.ఎస్డి రంపచోడవరం, చౌరాసియా ఇన్స్పెక్టర్, డి 141 బి.ఎన్ బెటాలియన్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అరకు చలి ఉత్సవాలను అడ్డుకుంటాం: పాడేరు, అరకు ఎమ్మెల్యేలు హెచ్చరిక

పాడేరు,జనవరి30, ప్రభాతవార్త

ఈ నెల 31 వ తేదీ నుంచి 2వ తేదీ వరకు జరగ నున్న అరకు చలి ఉత్సవాలను అడ్డుకుంటా మని పాడేరు ఎమ్మెల్యే, వైఎస్ ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు మత్స్య రాస విశ్వేశ్వరరాజు, అరకు ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం తెలిపారు. గురువారం సాయంత్రం ఆయన పాడేరు క్యాంప్ కార్యాల యంలో మీడి సమావేశమ య్యారు. టూరిజం అభివృద్ధి చెందాలంటే 1/70చట్టాన్ని సవరించాలని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. గిరిజన హక్కులు చట్టాలను తూట్లు పొడిచే విధంగా మాట్లాడిన వ్యక్తులు గిరిజన ప్రాంతంలో అడుగుపెట్టే అర్హత లేదన్నారు. గిరిజన ప్రాంతంలో రాకుండా వారిని అడ్డుకుంటామని స్పష్టం చేశారు.

## ఫీడర్ అంబులెన్స్‌లో గర్భిణి ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం..

ముంచంగిపుట్టు జనవరి 30, ప్రభాతవార్త



108 అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో ఫీడర్ అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో గర్భిణీ ప్రసవించిన సంఘటన ముంచంగిపుట్టు మండలంలో చోటుచేసుకుంది. అందుకు సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం వనసబ్బులు పంచాయితీ చిల్లిపుట్టు గ్రామానికి చెందిన కిరసాని. సుభద్రకు నెలలు నిండి పురిటి నొప్పులు రావడంతో బుధవారం సాయంత్రం సుభద్ర భర్త మోహన్ దాసు 108 కు ఫోన్ చెయ్యగా ప్రస్తుతం 108 వాహనం అందుబాటులో లేదని రావడానికి గంట సమయం పడుతుందని సంబంధిత కాల్ సెంటర్ వాళ్లు తెలపడంతో వెంటనే లబ్బూరు ఫీడర్ అంబులెన్స్ ను సంప్రదించి విషయం తెలపడంతో వెంటనే స్పందించిన ఫీడర్ అంబులెన్స్ ఈఎంటి మర్రి. సుబ్బారావు హుటా హుటిన చిల్లిపుట్టు గ్రామానికి చేరుకొని ఫీడర్ అంబులెన్స్ లో పురిటి నొప్పులతో బాధపడుతున్న సుభద్రను ఎక్కించుకుని దగ్గరలో ఉన్న లబ్బూరు పీహెచ్సీకి తరలిస్తుండగా మార్గమధ్యలో పోలిపుట్టు జంక్షన్ వద్దకు వచ్చేసరికి సుభద్ర కు పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో చేసేది లేక ఫీడర్ అంబులెన్సు ఈఎంటి మర్రి సుబ్బారావు ఎంతో చాకచక్యంగా గర్భిణీ సుభద్ర తల్లి సహకారంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రసవం చేశారు. అనంతరం తల్లి బిడ్డ ఇద్దరిని దగ్గరలో ఉన్న లబ్బూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రస్తుతం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని సుభద్ర భర్త మోహన్ దాసు తెలిపారు. ఫీడర్ అంబులెన్స్ ఈఎంటి సుబ్బారావు చూపిన చొరవ పై చిల్లిపుట్టు గ్రామస్తులు, సుభద్ర బంధువులు ప్రశంసించారు.

## వైయస్ జగన్‌తో మండల వైసీపీ నేతలు భేటీ

కొయ్యూరు,జనవరి30, ప్రభాతవార్త



తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత జగన్ తో మండల వైసీపీ నేతలు బండి సుధాకర్, మాజీ సర్పంచ్ నీలాపు సూరిబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మండలం లోనూ, అలాగే నియో జకవర్గంలోనూ పార్టీ పరిస్థితిని అధినేత జగన్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు నేతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కష్టించి పని చేస్తే మరలా భవిష్యత్తు మనదేనని అధినేత భరోసానిచ్చినట్లు నేతలు వివరించారు.

## వైకాపా వాణిజ్య విభాగం అధ్యక్షులుగా వనపల రాజేష్ నియామకం

గూడెంకొత్తవీధి జనవరి 30 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అసెంబ్లీ వైసిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడిగా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయితీ వీరవరం గ్రామానికి చెందిన వనపల రాజేష్ ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నియమిం చింది. వనపల రాజేష్ నమీమణి వనపల కాసులమ్మ వంచుల పంచాయితీ సర్పంచ్‌గా ఉన్నారు. మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వనపల రాజేష్ క్రియాశీల కంగా వ్యవహరిస్తున్నారు. ఆయన పార్టీకి చేసిన సేవలను గుర్తించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం వనపల రాజేష్‌ను వాణిజ్య విభాగం అధ్యక్షునిగా నియమించింది. వనపల రాజేష్ ఎమ్మెల్సీ విశ్వేశ్వర రాజుకు, వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## చలి అరకు ఉత్సవానికి సర్వం సిద్ధం చేయండి .. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

అరకులోయ, జనవరి 30, ప్రభాతవార్త

అరకు చలి ఉత్సవం 2025 ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ గురువారం డిగ్రీ కళాశాల మైదానం ఉత్సవ వేదిక వద్ద అధికా రుల తో సమీక్షించారు. జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీ లలో చలి అరకు ఉత్సవం ఏర్పాట్లపై అధికారు లను అడిగితెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ చలి అరకు ఉత్సవానికి సర్వం సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అరకు చలి ఉత్సవంలో గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గిరిజన వంటకాలు, కాఫీ రుచులను పర్యాటకులకు రుచి చూపించాలని చెప్పారు. ట్రాఫిక్‌కు ఏర్పాట్లకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ప్రదర్శన స్టాల్స్, సౌండ్ సిస్టం, మారథాన్ ర్యాలీ, వాహనాల పార్కింగ్ ఇబ్బందులు లేకుండా తగిన ఏర్పాటు చేయాలని చెప్పారు. ఉత్సవం మూడు రోజులు మెరుగైన పారిశుద్యం పనులు చేపట్టాలని పంచా యితీ విభాగం అధికారులకు చెప్పారు. అంతరాయం లేని విద్యుత్తు సరఫరా చేయాలని ట్రాన్స్కో అధికారులకు సూచించారు. ఫెయింటింగ్ పోటీలు నిర్వహించాలని చెప్పారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గిరిజన వంటకాలు ఏర్పాటు చేసి విక్రయించాలని సూచించారు. మొబైల్ సిగ్నల్ ఇబ్బందులు లేకుండా వీల్స్ ఆన్ సెల్యూలర్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. 31న ఉదయం 7.00 గంటలకు డిగ్రీ కళాశాల నుండి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వరకు తిరిగి డిగ్రీ కళాశాల వరకు మారథాన్ నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.ఎంజె అభిషేక్ గౌడ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, సబ్ కలెక్టర్ శౌర్య మన్ పటేల్, అదనపు ఎస్పీ ధీరజ్, గిరిజన సంక్షేమ శాఖ ఈఈలు కె వేణుగోపాల్, డి.డేవిడ్ రాజు,డిఆర్డిఏ పిడి వి. మురళి, గిరిజన మ్యూజియం క్యూరేటర్ మురళి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ బి ఎస్ నంద, జిల్లా ఉద్యానవనాధికారి రమేష్ కుమార్ రావు, డిపిఆర్ఓ వి.గోవిందరాజులు, తాహసిల్దార్లు, ఎంపీడీవోలు ఈవెంట్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన నిరుద్యోగ యువత ఉపాధి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి : ఏ.ఎస్.పి.నవ జ్యోతి మిశ్రా

చింతపల్లి, జనవరి 30, ప్రభాతవార్త




గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు పోలీసు శాఖ వివిధ ప్రైవేట్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని స్థానిక అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ నవజ్యోతి మిశ్రా అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో రెండో విడత ప్రేరణ కార్యక్రమంలో భాగంగా మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేశారు. ఈ జాబ్ మేళాకు చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాల నుంచి సుమారు 415 మంది గిరిజన యువతి యువకులు హాజరయ్యారు, 395మంది ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో పది, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ ,డిప్లమో పూర్తి చేసిన యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లేక ఖాళీగా ఉంటున్నారని పోలీసు శాఖ గుర్తించిందన్నారు. ఈ మేరకు జిల్లా పోలీస్ శాఖ ప్రేరణ కార్యక్రమం ద్వారా గిరిజన నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది అన్నారు. జాబ్ మేళాకు హాజరైన యువతి యువకులకు ఎన్నోవ స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు ఇంటర్వ్యూ చేసి అర్హతల ఆధారంగా ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపికైన గిరిజన యువత బెంగళూరు, హైదరాబాదు, చెన్నై తదితర ప్రాంతాల్లో నెలకు రూ 18 వేల వేతనం చెల్లించడంతో పాటు భోజన వసతి వశతి సదుపాయం కంపెనీ కల్పిస్తుంది అన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లడానికి ఆసక్తి చూపని నిరుద్యోగ యువతకు విశాఖపట్నం హైదరాబాద్ నగరాల్లో 15వేల రూపాయల వేతనంతో బ్యాంకింగ్, లీలింగ్ క్రెడిట్ కార్డ్ సంస్థల్లో ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు లేనందున గిరి యువత సుదూర ప్రాంతా లకు వెళ్ళాల్సి వస్తున్నందున్నారు. ఉద్యోగం ఒక గుర్తింపును, తల్లిదండ్రులకు కుటుంబానికి భరోసా కల్పిస్తుంది అన్నారు. దీంతో ఆర్థికంగా భరోసా కలుగుతుందన్నారు. ప్రతి ఉద్యోగి ఓర్పు సహనం సంయమనం పాటించగలిగితే ఉద్యోగాల్లో రాణించవచ్చున్నారు. సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ డి. వినీత మాట్లాడుతూ ఉద్యోగా లు పొందిన నిరుద్యోగ యువత మద్యంలో గృహాలకు వచ్చేయడం మంచిది కాదన్నారు. తాను మధ్యప్రదేశ్ ప్రాంతానికి చెందిన మహిళను అయినప్పటికీ ఉద్యోగరీత్యా ఆంధ్రప్రదేశ్ కు వచ్చానని తన కుటుంబం దూర ప్రాంతంలో ఉన్నప్పటికీ సమర్థవంతంగా చింతపల్లిలో ఉద్యోగ నిర్వహణ చేస్తున్నారు తెలిపారు. చేరిన ఉద్యోగం చిన్నదైనప్పటికీ ఉన్నత స్థానానికి ఎదగాలని ప్రయత్నాలు చేయాలన్నారు. ప్రతి ఒక్క గిరిజన యువతి యువకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. చింతపల్లి, కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎం. వినోద్ బాబు, పీవీ రమణ, ఎస్సైలు వి .వెంకటేశ్వరరావు, వీరబాబు మరియు ఇన్నోవా స్పోర్ట్స్ ప్రైవేట్ కంపెనీ హెచ్ఆర్ ప్రవీణ్ కుమార్ ,మేనేజర్ ఉన్నికృష్ణ పాల్గొన్నారు.

## ఎన్ని ప్రభుత్వాలు మారినా.. ఎంతమంది ప్రజా నాయకులు మారినా.. గిరిజనులకు తప్పని డోలి కష్టాలు

### ఇది ఎక్కడో మారుమూల ప్రాంతం కాదు మండల కేంద్రానికి కూతవేటు దూరంలోనే..

ముంచంగిపుట్టు, జనవరి 30, ప్రభాతవార్త



ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎంతమంది నాయకులు మారినా గిరిజనులకు మాత్రం డోలి కష్టాలు తప్పడం లేదు. అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండలం జర్రెల పంచాయితీ చెరువువీధి గ్రామానికి చెందిన కిల్లో వనిత కు గురువారం ఉదయం 9 గంటల సమయంలో పురిటి నొప్పులు రావడంతో గ్రామానికి సరైన రోడ్డు సదుపాయం లేక కిలోమీటర్ డోలి కట్టి భుజాలపై గ్రామం వరకు గ్రామస్తులు డోలీలో మోసుకుంటూ అంబులెన్స్ ఎక్కించి సమీపంలో ఉన్న ముంచంగిపుట్టు సిహెచ్సికి తరలించారు. అయితే కరిముక్కిపుట్టు జంక్షన్ నుండి చెరువు వీధి వరకు 30 సంవత్సరాల క్రితం నిర్మించిన మూడు కిలోమీటర్లు ఉన్నప్పటికీ, భూ తగాదాల విషయమై ఐదు సంవత్సరాల క్రితం రోడ్డు మధ్యలో గుంత తవ్వడంతో రాకపోకలకు ఐదు సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులు గ్రామస్తులు పడుతున్నారు. ఈ విషయమై అధికారులకు పలుమార్లు తెలియజేసినప్పటికీ అధికారులు తూతు మంత్రంగా గ్రామానికి సందర్శించి చేతులు దులుపుకోవడంతో గ్రామస్తులకు రోడ్డు కష్టాలు మొదలయ్యాయి. దీంతో ఎవరైనా అనారోగ్యానికి గురైన, గర్భిణీ స్త్రీలకు పురిటి నొప్పులు వచ్చిన గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతూ కిలోమీటర్ మేర డోలిలోనే తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అల్లూరి జిల్లా కలెక్టర్ స్పందించి తమ గ్రామానికి రోడ్డు సదుపాయం కల్పించాలని కిల్లో వనిత భర్త మోహన్ రావు, గ్రామస్తులు వంతల జీవబంధు పీసా కమిటీ సెక్రటరీ, వంతల రఘునాథ్, శదర ప్రభాత్, శదర నాగేశ్వరరావు, పలాసి ఈశ్వరరావు, మారం భాస్కరరావు, పాంగి నోయిన, వంతల కుమారి, సవర పార్వతి కోరుతున్నారు.

## అరకులోయలో నేటి నుండి అరకు చలి ఉత్సవం.. శరవేగంగా ఏర్పాట్లు

### హెలికాప్టర్ జాయ్ రైడ్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

అరకులోయ, జనవరి 30, ప్రభాతవార్త



అందాల అరకులోయలో నేటి నుండి మూడు రోజులపాటు అరకు చలి ఉత్సవం ఘనంగా జరగనుంది. ఈ మేరకు జిల్లా అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేశారు. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా, పర్యాటకులను మరింత ఆకర్షించేలా రాష్ట్ర ప్రభుత్వం జనవరి 31, ఫిబ్రవరి 1, 2 తేదీల్లో అరకు చలి ఉత్సవం పేరు తో మూడు రోజులపాటు నిర్వహిస్తుంది. అరకులోయ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఈ మేరకు ఏర్పాట్లు ముమ్మరంగా జరిగాయి.ఈ ఉత్సవంలో హెలీ టూరిజం, పారా గ్లైడింగ్, హాట్ ఎయిర్ బెలూన్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఇప్పటివరకు అరుకు అందాలను తిలకించిన పర్యాటకులు ఉత్సవం సందర్బంగా మధురానుభూతులను పొందనున్నారు. ఏపీ ప్రభుత్వం పాడేరు ఐటిడిఎ ఆధ్వర్యంలో అరకు చలి ఉత్సవం ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు దాదాపుగా పూర్తి చేసుకుంది. మూ డు రోజులపాటు జరగే అరకు చలి ఉత్సవం ప్రాంగణంలో ప్రదర్శన స్టాల్స్, సౌండ్ సిస్టం వంటివి ఏర్పా టు చేస్తున్నారు. కాగా అరకు చలి ఉత్సవంలో భాగంగా హెలికాప్టర్ జాయ్ రైడ్‌ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రారంభించారు. హెలికాప్టర్‌లో విహరించి అరకులోయ అందాలను తిలకించి ఓ మధురాను భూతినిచ్చిందని పర్యాటకులు పేర్కొన్నారు. అరుకు అందాలు ఒక ఎత్తు అయితే ఉత్సవం మరొక ఎత్తని, దీనికి తోడు అరకు అందాలను హెలికాప్టర్ ద్వారా తిలకించడం మరువలేని మధురాను భూతిని అందించిందని సందర్శకులు ఆనందంగా చెబుతున్నారు. ఇదిలా ఉండగా అరకు చలి ఉత్సవం మొదటి రోజు డిగ్రీ కళాశాల నుండి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ కూడలి వరకు తిరిగి డిగ్రీ కళాశాల వరకు మారా‌థాన్ ర్యాలీ నిర్వహించనున్నారు. అరకు ఉత్సవానికి 7వేల నుండి పదివేల మంది పర్యాటకులు, ప్రజ లు సందర్శించనున్నారని, ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని, అందరి అధికారుల సమన్వయంతో వేడుకను విజయవంతం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు.

## రెండు పంచాయితీల్లో పాఠశాలలు తనిఖీలు



రాజవొమ్మంగి, జనవరి 30, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు గురువారం వాతంగి, లోదొడ్డి పంచాయితీల్లో గల పాఠశాలలను ఎంపిడిఓ లోకుల యాద గిరీశ్వరరావు ఆకస్మిక తనిఖీలు చేశారు. పాకవెల్లి, ఓకుర్తి,, కొమ రాపురం, బట్ట వారివీధి గ్రామాల్లో పాఠశాలలను తనిఖీల్లో విద్యా ర్థుల సంఖ్య, హాజరును పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని చూశారు. రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. ఎంపిడిఓ యాదగిరేశ్వర రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి మండలంలో 6, 315 మందికి రూ. 2 కోట్ల 59 లక్షల 86 వేలు పింఛన్ల సొమ్ములు ఒకటో తేదీన పంపిణీ జరుగుతుందని తెలిపారు.

## ప్రాజెక్టు లక్ష్య 2.0 పేరిట ఉచిత సివిల్స్ కోచింగ్: ఐటిడిఏ పి.ఓ వి.అభిషేక్ వెల్లడి

పాడేరు,జనవరి30, ప్రభాతవార్త



విద్యావంతులైన నిరుద్యోగ గిరిజన యువతకు ప్రాజెక్టు లక్ష్య 2.0 పేరిట సివిల్స్ ఉచిత కోచింగ్ అందిస్తున్నామని ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి తెలియజేసారు. 2025 2. గురువారం అభి షేక్ సంవత్సరంలో ఒక ప్రకటనలో ఉచిత సివిల్స్ కోచింగ్ అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేసిందన్నారు. గత రెండు ఉచిత సంవత్సరాలు ఐటిడిఏ నుండి సివిల్స్ కోచింగ్ అందిం చామన్నారు. ఫిబ్రవరి 5వ తేదీ నుండి దరఖాస్తులు ఐటిడి ఏ కార్యాలయంలో స్వీకరిస్తామన్నారు. గతంలో మాదిరిగా ఇంటర్వ్యూ నిర్వహించి అభ్యర్థులను సివిల్స్ రాత పరీక్ష, ఉచిత కోచింగ్‌ను ఎంపి చేస్తామన్నారు. సివిల్స్ కోచింగ్ తోపాటు గ్రూపు -1, గ్రూపు-2 పరీక్షలకు సిద్ధం చేస్తామన్నారు. నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని పీఓ కోరారు.


వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

I, RAHIMA KOUSAR W/O MOHAMMAD HIDAYATULLAH, previously called RAHIMUNNISA R/O 58-14-17/1/9, F.NO.301, HINA HOMES, VUDALAYOUT, MARRIPALEM, VIZAG now changed my name from RAHIMUNNISA to RAHIMA KOUSAR Henceforth I will be called as RAHIMA KOUSAR for all purposes. (Ro.No.40723)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినటువంటి క్షుణ్ణంగా విచారించుకోవలసినదిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఎం.వి.పి.కాలనీ-3 బ్రాంచ్, విశాఖపట్నం-530017. ఫోన్: 8639682834.

బంగారు నగల వేలం ప్రకటన

| ఖాతా నెంబరు | ఖాతాదారు పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 077126540000266 | [illegible] | 87.80 గ్రాములు |

తేది: 31.01.2025 సం/- బ్రాంచ్ మేనేజర్, ఫోన్: 8639682834

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
గోపాలపట్నం బ్రాంచ్, విశాఖపట్నం-530027. ఫోన్: 9137552300.

బంగారు నగల వేలం ప్రకటన

| ఖాతా నెంబరు | ఖాతాదారు పేరు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|
| 523006540000960 | [illegible] - 530008. | 62.700 గ్రాములు |

తేది: 31.01.2025 సం/- బ్రాంచ్ మేనేజర్, ఫోన్: 9137552300



## ఉపాధి పనులు పరిశీలన

కంచిలి, జనవరి 30 ప్రభాతవార్త

గురువారం ఎంపీడీఓ వి.తిరుమలరావు ఉపాధి పనులు జరుగుతున్న బొడ్డ చెరువు, పోలేరు పంచాయతీ నందు ఉపాధి పనులు పరిశీలించి రోజువారి వేతనం రూ.300 వచ్చే విధంగా తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ ధనుంజయరావు, ఎఫ్ఎ సరోజిని పాల్గొనడం జరిగింది.

## కేశరపడలో పశు ఆరోగ్య శిబిరం

కంచిలి, జనవరి 30 ప్రభాతవార్త



మండలం కేశరపడ గ్రామంలో గురువారం మండల పశువైద్యాధికారి డాక్టర్ టి.శిరీష ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాడి పశువుల పోషణలో మెళకువల గురించి రైతులకు వివరించడం జరిగింది. 42 దూడలకు ఏలిక పాముల నివారణ మందులు, 14 శువులకు గర్భకోశ వ్యాధుల చికిత్సలు, సుమారు 130 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామపెద్దలు, సిబ్బంది రాజేష్, వినోద్, రబియా, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసచివాలయాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ



కంచిలి, జనవరి 30 ప్రభాతవార్త

మండలంలో గల పోలేరు, డీజీపురం, ఎంఎస్‌పల్లి గ్రామ సచివాలయాలను ఎంపీడీఓ వి.తిరుమలరావు ఆకస్మిక తనిఖీ చేశారు. హాజరు పట్టికలను పరిశీలించారు. అందరు ఉద్యోగులు సమయపాలన పాటించాలని పౌర సేవలను జాప్యం లేకుండా అందించాలని తెలిపారు. అనంతరం డీజీపురం హైస్కూల్ నందు డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పరిశీలించారు.

## రైతులతో సమావేశం ఏర్పాటు చేసిన ఉద్యాన విస్తరణాధికారి

కంచిలి, జనవరి 30 ప్రభాతవార్త



కంచిలి మండలం మకరాంపురం మరియు పెద్దశ్రీరాంపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంనకు ఉద్యాన విస్తరణ అధికారి బాలరాజు హాజరయ్యారు. రైతులను ఉద్దేశించి ఉద్యానశాఖకు సంబంధించి వివిధ పథకాలు గురించి వివరించడం జరిగింది. అలాగే కొబ్బరికి సంబంధించి బీమాను వివరించడం జరిగింది. కొబ్బరి బీమాకు సంబంధించి రైతులు తమ యొక్క తోటలో ఉన్నటువంటి 4 నుంచి 15 సంవత్సరాలు మరియు 16 నుంచి 60 సంవత్సరాల్లోపు ఉన్న ఆరోగ్యకరమైన కొబ్బరి చెట్లుకు 1/2/3 సంవత్సరంనకు ఇన్సురెన్స్ చేసుకోవచ్చని వివరించడం జరిగింది. రైతుల నుంచి కావల్సిన డాక్యుమెంట్లు పత్రాలు, డిడి వంటి వివరాలు ఒక్కొక్క చెట్టుకు వయసును బట్టి చెల్లించవల్సిన ప్రీమియం మరియు ఇన్సురెన్స్ వివరాలు వివరించడం జరిగింది. ఉద్యానశాఖ ద్వారా ప్రస్తుతం అమలవుతున్న పథకాల గురించి రైతులతో చర్చించడం జరిగింది. కార్యక్రమంలో మఖరాంపురం మరియు పెద్దశ్రీరాంపురం గ్రామస్తులు, రైతులు, గ్రామ ఉద్యాన సహాయకులు శాంతమ్మ, గంగరాజు మరియు ఎంపీఈఓ లలిత తదితరులు పాల్గొన్నారు.

## నివగాం ఆర్టీసీ కాంప్లెక్స్ లీజు రద్దు విషయంలో ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలి

కొత్తూరు, జనవరి 30 ప్రభాతవార్త




మండలంలోని వంశధార నదీ తీర గ్రామం నివగాం ఆర్టీసీ కాంప్లెక్స్ లీజు రద్దు చేసేవరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్లప్రసాద్ అన్నారు. గురువారం నివగాం కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులకు ప్రయాణీకులు ముఖ్యమా? ప్రైవేట్ వ్యక్తుల లాభాలు ముఖ్యమా? అని సిర్ల ప్రసాద్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. కాంప్లెక్స్ లీజు విషయంలో స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. నివగాం గ్రామ పంచాయతీ కేంద్రంలో ప్రజలు, ప్రయాణీకులు సౌకర్యార్థం 1995 సంవత్సరంలో నిర్మించిన ఏపీఎస్ ఆర్టీసీ కాంప్లెక్స్‌ను 4.5.2024 నుంచి 3.5.2034 వరకు అనగా పదేళ్ల ప్రైవేటు వ్యక్తులకు ఆర్టీసీ అధికారులు లీజు మంజూరు చేయడం అన్యాయమని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆంధ్రా-ఒరిస్సా రాష్ట్రాలకు సరిహద్దు గ్రామంలో ప్రజలకు, ప్రయాణీకులకు నిలువ నీడ లేకుండా చేయడం చాలా దుర్మార్గమని సిర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తూరు నుంచి పలాస, పలాస నుంచి మాతల ఏపీఎస్ ఆర్టీసీ బస్సులు నడుపుతున్నారని, ప్రైవేటు బస్సులు, ఓఆర్ఎస్ ఆర్టీసీ బస్సులు వస్తుంటాయని, ప్రతిరోజు వందలాది మంది ప్రయాణీకులు వేచి ఉండే ప్రభుత్వ ఆర్టీసీ కాంప్లెక్స్‌ను శ్రీకాకుళం జిల్లా ఆర్టీసీ అధికారులు పది సంవత్సరాలు లీజుకు ఇవ్వడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఆర్టీసీ కాంప్లెక్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అభివృద్ధి చేయాలని కోరారు. నివగాం పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉపయోగపడే కాంప్లెక్స్ విషయంలో స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకుని ప్రజలు, ప్రయాణీకులు సౌకర్యార్థం అధికారులు ఇచ్చిన లీజు రద్దు చేసి నివగాం ఆర్టీసీ కాంప్లెక్స్‌ను అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలు మద్ధతుతో ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఆలవెల్లి రాంబాబు, పూర్ణచంద్ర పట్నాయక్, బి.చిన్నారావు, బూరాడ ధర్మారావు, సాన గోపాల్, ఉగాది తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వం రద్దు అవుతాదనే మండల సమావేశం

సీతంపేట, జనవరి 30 ప్రభాతవార్త




మండలంలో ఉన్న ఎంపీటీసీలు, సర్పంచ్‌ల సభ్యత్వం రద్దు అవుతాదనే ఉద్దేశ్యంతో మండల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీఓ గీతాంజలి స్పష్టం చేశారు. స్థానిక వైటీసీలో బుధవారం ఎంపీపీ బిడ్డిక ఆదినారాయణ అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌కు ముందుగానే సమావేశం ఏర్పాటుకు సభ్యులకు నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ తరుణంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. గత మండల సమావేశానికి ఈ సమావేశానికి 90 రోజులు కాలవ్యవధి ఉండాలనే జనవరి 30 నాటికి 90 రోజులు పూర్తి కావడం వలనే సభ్యుల సభ్యత్వం రద్దు కాకుండా ఉండాలని ఉద్దేశంతోనే ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే సభ్యులు తన దృష్టికి రాతపూర్వకంగా తీసుకు రావాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ కుండంగి సరస్వతి మాట్లాడుతూ మండలంలో ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరిగినా తమకు తెలియజేయడం లేదని ఆరోపించారు. దోనుబాయి సర్పంచ్ వెంకనాయుడు మాట్లాడుతూ మండల సమావేశంకు సంబంధించి సర్పంచ్‌లకు సమాచారం ఒక రోజు ముందుగానే అందజేస్తున్నారని దీని వలన పంచాయతీ సమస్యలు సభ దృష్టికి తీసుకు రాని పరిస్థితి ఉందన్నారు. మండలంలో అధికారులు ప్రోటోకాల్ ఉల్లంఘిస్తున్నారని ఏ అభివృద్ధి పనులైన సంబంధిత సర్పంచ్, ఎంపీటీసీలు తెలియజేయడం లేదని పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఆరోపించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సవర లక్ష్మి, ఎంపీటీసీ కోటేశ్వరరావు, సీడీపీఓ రంగలక్ష్మి, వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్ శంకరరావు, దోనుభాయి వైద్యాధికారి డాక్టర్ భాను ప్రతాప్, ట్రాన్స్‌కో ఏఈ నీలిమ, మండల వ్యవసాయ అధికారి ప్రియ శ్రీదేవి, ఏటిడబ్ల్యు మంగవేణి, ఎంఈఓ 2 చంద్రమౌళి పాల్గొన్నారు.

## గాంధీ ఆశయాలు చిరస్మరణీయం

### -మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి

ఆముదాలవలస, జనవరి 30 ప్రభాతవార్త:



మహాత్మాగాంధీ ఆశయాలు చిరస్మరణీయమని, గాంధీ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఆముదాలవలస పట్టణంలోని వన్‌వే జంక్షన్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్ఫూర్తి ఆశయాల వల్లనే నాడు మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. నేటి యువత ఆయన ఆశయాలకు అనుగుణంగా సాగాలని ఆకాంక్షించారు. శాంతి, అహింస ఆయుధాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్ర్యం అందించిన మహానీయుడు గాంధీ అని కొనియాడారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సనపల అన్నాజీరావు వన్ వే జంక్షన్ వద్ద నున్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లఖినేని సాయిరాం, అప్పారావు, దాలయ్య, గురుగుబెల్లి కృష్ణమూర్తి, పప్పల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 100 శాతం సబ్సిడీతో పామాయిల్ ప్లాంటేషన్



### ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి

సీతంపేట, జనవరి 30 ప్రభాతవార్త

ఐటీడీఏ పరిధిలో ఉన్న గిరిజన రైతులకు 100 శాతం సబ్సిడీతో పామాయిల్ మొక్కల పెంపకానికి ప్రోత్సహించడం జరుగుతుందని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం చిన్నబగ్గ గ్రామంలో పామాయిల్ ప్లాంటేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన రైతుకు ఎకరాకి 50 మొక్కలు చొప్పున రెండు ఎకరాల్లో 100 మొక్కలను అందజేయడం జరుగుతుందన్నారు. చిన్నబగ్గలోని మినీ అంగన్వాడీ కేంద్రాన్ని పీఓ పరిశీలించారు. చిన్నారులకు అర్థమయ్యేలా పాఠాలు చెప్పాలని అంగన్వాడీ కార్యకర్తకు సూచించారు. చిన్నారులకు ఆటపాటలతో విద్య నేర్పించాలని అన్నారు. మర్రిపాడు పిహెచ్‌సిని పరిశీలించారు. ఆసుపత్రిలో మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రి నిర్వహణ బాగుందని అన్నారు. పూతికవలస ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఓ వెంకట గణేష్, తహశీల్దార్ అప్పలరాజు, ఆర్ఐ వెంకటేష్, హెచ్‌ఓ జయశ్రీ, డాక్టర్ తిరుపతిరావు, డాక్టర్ చాందిని తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సూపర్‌స్టార్స్, ఢిల్లీ దిల్‌వాలేపై విజయం

టెక్కలి, జనవరి 30 ప్రభాతవార్త

ప్రపంచ పికిల్‌బాల్ లీగ్‌లో హైదరాబాద్ సూపర్‌స్టార్స్ 4-1 తేడాతో ఢిల్లీ దిల్‌వాలేపై తిరుగులేని విజయం సాధించింది. ఎద్వర్డ్ ఇరిజారీ పురుషుల సింగిల్స్‌లో మెరుపు ఆరంభాన్ని అందించారు. మాక్స్ ఫ్రీమాన్‌పై 24-9తో విజయం సాధించి వెనక్కి తిరిగి చూసుకోలేదు. మహిళల డబుల్స్‌లో సూపర్‌స్టార్లు ఎదురుదెబ్బ కొట్టారు. ఇక్కడ కరోలినా ఓవ్‌జారెక్‌తో కలిసి లుడోవికా స్కియాకి అరంగేట్రం చేసింది. హైదరాబాద్‌కు తక్కువ స్కోరింగ్ అయినా 14-7 విజయాన్ని సాధించింది. పురుషుల డబుల్స్ హోరాహోరీ పోరులో హైదరాబాద్ తన ఆధిక్యాన్ని ప్రదర్శించింది.

## మహాశివరాత్రి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు

పాలకొండ, జనవరి 30 ప్రభాతవార్త



మహాశివరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు ప్రారంభించారు. పాలకొండ పట్టణంలో కోమటిపేట సమీపంలో ఉన్న శ్రీసనారీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కొన్ని దశాబ్దాలు కాలంగా మహాశివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 26వతేదీన మహాశివరాత్రి సందర్భంగా ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ (విశ్వబ్రాహ్మణ సంఘం) సభ్యులు గురువారం పల్లా కొండలరావుకు ఆహ్వానపత్రాన్ని అందజేశారు. శివరాత్రి సందర్భంగా మహా అన్నసమారాధానికి భక్తులందరూ విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు కోరారు.

## జిల్లా అధ్యక్షులు ధర్మానను ఘనంగా సన్మానించిన క్రియాశీల కార్యదర్శి

కొత్తూరు, జనవరి 30 ప్రభాతవార్త



పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ కమిటీలు ప్రకటించిన సందర్భంలో పాతపట్నం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతమ్మ కృషితో కొత్తూరు మండలం ఓండ్రుజోల సర్పంచ్ ప్రతినిధి గందవరపు నాగేంద్రకి జిల్లా పార్టీలో క్రియాశీల కార్యదర్శి పదవిని ప్రకటించిన విషయం అందరికీ తెల్సిందే. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసును గురువారం ఆయన నివాసం వద్ద డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు జిల్లా క్రియాశీల కార్యదర్శి గందవరపు నాగేంద్ర కొత్తూరు మాజీ పీఏసీఎస్ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, మెట్టూరు బిట్ 2 సర్పంచ్ యర్లంకి ధర్మారావు, మాజీ ఎంపీటీసీ నిమ్మగడ్డ కృష్ణమూర్తి మండల కార్యదర్శి సుంకు వరహాలింగంలు గౌరవప్రదంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు క్రియాశీల కార్యదర్శి నాగేంద్ర మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు పార్టీ ఎల్లప్పుడూ అండదండగా ఉంటుందని సాధారణ కార్యకర్తలకు కూడా ఉన్నత స్థానాలలో పదవులు కల్పించే పార్టీ ఒక్క వైఎస్సార్‌సీపీ పార్టీకే సాధ్యం అన్నారు. ఒక సాధారణ కార్యకర్తగా ఉన్న తనను పార్టీలో గుర్తింపు ఇచ్చి ఉన్నతమైన పదవి కల్పించినందుకు క్రియాశీల కార్యదర్శి గందవరపు నాగేంద్ర, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, కొత్తూరు పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణలకు అభినందనలు తెలిపారు.

## గాంధీజీ మార్గం అనుసరణీయం

పాలకొండ, జనవరి 30 ప్రభాతవార్త



జాతిపిత మహాత్మాగాంధీజీ నిర్దేశించిన మార్గం అనుసరణీయమని హెచ్ఎం మీసాల సూర్యనారాయణ అన్నారు. మహాత్మాయగాంధీ 78వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు గాంధీజీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం

### యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గొండు నారాయణరావు

కోటబొమ్మాళి, జనవరి 30 ప్రభాతవార్త



త్వరలో జరగనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో యుటిఎఫ్ బలపర్చిన పిడిఎఫ్ అభ్యర్థి కోరెడ్ల విజయ గౌరీని మన మంతా కలిసి గెలిపించుకుందామని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గొండ నారాయణరావు అన్నారు. గురువారం ఆయన యుటిఎఫ్ బృందంతో కలిసి మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను, జిజెసి, కెజీబీవీ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడడానికి ఉపాధ్యాయ ఉద్యమాలకు అండగా నిలబడడానికి యుటిఎఫ్ బలపర్చిన పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కోరెడ్ల విజయగౌరి పోటీ చేస్తున్నారని, ఆమెకు మనందరి ప్రతినిధిగా శాసనమండలికి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల నాయకులు బోడల ఆనందరావు, పంగ సింహాచలం, మెండ గోవిందరావు, నాళ్ల హరివరరావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రత్యేకాధికారి ఆకస్మిక తనిఖీ

రేగిడి, జనవరి 30 ప్రభాతవార్త



మండలం చిన్న సిర్లాం గ్రామంలో రేగిడి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఎం.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ పశువైద్య శిబిరాన్ని జిల్లా ప్రత్యేకాధికారి, సంయుక్త సంచాలకులు ఆర్.చిన్నయ్య, జిల్లా సంయుక్త సంచాలకులు వై.వి.రమణ, రాజాం సహాయ సంచాలకులు బి.జయప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పశువైద్యాధికారి దుర్గాప్రసాద్ అందిస్తున్న సేవలపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అధికారులు మాట్లాడుతూ నిర్వహిస్తున్న పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బూరాడ గ్రామంలో దళితులపై కుల వివక్ష



రాజాం/రేగిడి, జనవరి 30 ప్రభాతవార్త

రేగిడి మండలం బూరాడ గ్రామంలో ఎస్సీలపై కుల వివక్ష కొనసాగుతుందని మండల దళిత జేఏసీ అధ్యక్షులు తెగల మోహనరావు ఆరోపించారు. గురువారం గ్రామంలో హరిజనవీధిలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శాసపు రేవతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో దళితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె దృష్టికి తెచ్చారు. గ్రామంలో హరిజన, గిరిజనులకు సంబంధించి ఉపాధి హామీ జరుగుతున్న పనులు వద్ద బీసీలు మాపై కుల వివక్ష చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమావేశంలో దళిత జేఏసీ అధ్యక్షులు మోహనరావు మాట్లాడుతూ చాలా ఏళ్లుగా మా గ్రామంలో స్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్నామని, ఈ విషయంలో చాలా సార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా కనీసం ఫలితం లేదని చెప్పారు. అలాగే సామాజిక భవనం శిథిలావస్థకు చేరిందని, దాన్ని పరిశీలించి నూతన భవనాన్ని మంజూరు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వీఆర్వో, దళిత పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## వేతనదారులకు 100 రోజులు పని కల్పించేదవెక్కడా?

### -అధికారుల మాటల్లోనే 100 రోజులు... పని కల్పనలో మాత్రం 60 రోజులే

కోటబొమ్మాళి, జనవరి 30 ప్రభాతవార్త



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ధీనజనుల ఆకలి మంటలను చల్లార్చాలన్న ఉద్దేశ్యంతో అప్పటి ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకు వచ్చి దీని ప్రతి కుటుంబానికి 100 రోజులు పనులు కల్పించాలని నిర్ణయించింది. అయితే కోటబొమ్మాళి మండలంలో ఏ పంచాయతీలోను ఏ ఒక్క కుటుంబానికి 100 రోజులు పనులు కల్పించిన దాఖలాలు లేవు. దీనిపై వేతనదారులు సంబంధిత ఫీల్డ్ అసిస్టెంట్లుకు అడుగగా ఈ చెరువుకు డబ్బులు లేవు. ఆ చెరువులో నీరు ఎక్కువగా ఉంది అంటూ తదితర సమస్యలు చెప్పి సంవత్సరానికి 7 వారాలు పనులు కల్పించి ఇక కొత్త పనులు వచ్చే వరకు మన గ్రామంలో ఉపాధిపనులు వేయమని చెప్పడంతో వేతనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే ఇంటికి ఒక్కరు ఉపాధి పనికి వెళితే వారికి సంవత్సరానికి 40 రోజులకు మించి పనులు కల్పించిన దాఖలాలు లేవని పలువురు వాపోతున్నారు. ఉపాధిహామీ అధికారులు మాత్రం గ్రామంలో సమావేశాలు నిర్వహించినప్పుడు ప్రతి కుటుంబానికి 100 రోజులు పనులు కల్పించడం జరుగుతుందని వేతనదారులు వినియోగించుకోవాలని పదేపదే బాకాలు కొట్టడం తప్ప ఆచరణలో మాత్రం శూన్యమని చెప్పక తప్పదు. ఇప్పటికైనా పీడీ దీనిపై స్పందించి ప్రతి కుటుంబానికి 100 రోజులు పనులు కల్పించాలని వేతనదారులు కోరుతున్నారు.

## అంబులెన్స్ సిబ్బందికి శిక్షణ తరగతులు

పాలకొండ, జనవరి 30 ప్రభాతవార్త



పాలకొండ ఏరియా హాస్పిటల్ ఆవరణలో గురువారం 108 అంబులెన్స్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. 108 అంబులెన్స్‌లో పని చేస్తున్న మెడికల్ టెక్నీషియన్‌లకు ఇతర సిబ్బందికి జిల్లా మేనేజర్ ఎస్.మన్మధనాయుడు పర్యవేక్షణలో ఓజేటి ఆలబిల్లి శ్రీనివాసరావు శిక్షణను అందజేశారు. ఈ సందర్భంగా ఎవరికైనా ఆపస్మారక మరియు గుండె ఆగిపోయే స్థితిలో ఉన్నవారికి సిపిఆర్ విధానంతో ప్రాణాపాయం నుంచి రక్షణ కల్పించేందుకు మరియు మానవ శరీర అంతర నిర్మాణాలు విధి విధానాలపై అంగాహన కల్పించారు. ఈ శిక్షణ తరగతులు పాలకొండ డివిజన్ ఓయి వాను విజయ్‌కుమార్‌తో పాటు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్మశానవాటికలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వండి



### ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

వీరఘట్టం, జనవరి 30 ప్రభాతవార్త

పాలకొండ నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో స్మశాన వాటికల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని ఆయన స్వగ్రామమైన ఎం.రాజపురంలో ఆయన స్వయంగా స్మశాన వాటికకు వెళ్లి అక్కడ అభివృద్ధికి ఏమేమి అవసరమో అధికారులతో చర్చించి 50 లక్షల రూపాయల వ్యయంతో స్మశాన వాటికను అపురూపంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళికను ఏర్పాటు చేశారు. స్మశాన వాటిక అభివృద్ధితో పాటు ప్రహరీగోడ, రహదారి నిర్మాణానికి రంగం సిద్ధం చేశారు. ఇదే విధంగా అన్ని గ్రామాల్లో ఉపాధిహామీ పథకం ద్వారా స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ముందుగా తమ గ్రామం స్మశాన వాటికను అభివృద్ధి చేసి అన్ని గ్రామాలకు ఒక మోడల్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జయకృష్ణ సోదరుడు తోటపల్లి ప్రాజెక్టు మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు గొర్లె గౌరీనాయుడు, గ్రామపెద్దలు సంకరావుపు భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిఐ యాక్ట్ మీడియా 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

వీరఘట్టం, జనవరి 30 ప్రభాతవార్త



ఆర్టీఐ యాక్ట్ మీడియా 2025 క్యాలెండర్‌ను గురువారం తహశీల్దార్ చందక సత్యనారాయణ, ఎంపీడీఓ బి.వెంకటరమణలు వేర్వేరుగా ఆవిష్కరించారు. పార్వతీపురం మన్యం జిల్లా సమాచారహక్కు చట్టం 2005 ప్రచారకమిటీ అధ్యక్షులు ముద్ద వెంకటరమణ సమక్షంలో ఈ క్యాలెండర్‌ను ఎంతో అట్టహాసంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే ఆర్టీఐ క్యాలెండర్‌ను ఆవిష్కరించడం తమకెంతో ఆనందాన్ని ఇచ్చిందని వారన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ఉదయాన శ్రీనివాసరావుతో పాటు స్థానిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు నగదు బహుమతి


ఆముదాలవలస, జనవరి 30 ప్రభాతవార్త



ఆముదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బైపీసీ చదువుతున్న విద్యార్థిని తాన్ని పూర్ణకు శ్రీకాకుళంలో బుధవారం జరిగిన బేటి బచావో-బేటి పడావో కార్యక్రమంలో ప్రతిభ సాధించినందుకు రూ.2500 నగదు బహుమతి, జ్ఞాపికను అందుకుంది. ఈ విద్యార్థిని ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 434 మార్కులు సాధించినందున ఈ బహుమతిని సొంతం చేసుకుందని కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్యామ్‌సుందర్ చెప్పారు. పూర్ణను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

## గాంధీ బాటలో నడుద్దాం

కవిటి, జనవరి 30 ప్రభాతవార్త



విద్యార్థి దశ నుంచే గాంధీ బాటలో నడుస్తూ గాంధీ ఆశయాలు కొనసాగిస్తూ మంచి పౌరులుగా తయారవ్వాలని ఉపాధ్యాయులు సంతోష్ అన్నారు. కవి కళ్యాణి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో గురువారం ఉదయం పాఠశాల ఆవరణలో గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటం వద్ద ఉపాధ్యాయిని సరస్వతి జ్యోతి వెలిగించగా శ్రీదేవి, శ్రావ్య పూలమాలతో అలంకరణ చేశారు. అనంతరం ఉపాధ్యాయులు గాంధీ స్వతంత్ర ఉద్యమ ఘట్టాలు సత్యాగ్రహాలు అన్ని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం ఆయన సిద్ధాంతాలు నచ్చక నాథూరామ్ గాడ్సే అతనికి చేసిన హత్య గూర్చి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **KARANAM SHOBHA RANI W/o. KARANAM NOBLE SATYA VARA PRASAD**, Hindu, Aged 56 years, residing at D.No. 2-3/2-1/1(1), Gandhi Nagar, Sana Veedhi, Srikakulam Municipal Corporation, Srikakulam District, Andhra Pradesh-532001. Have Change my name **KARANAM SOBHA RANI** (Old Name) to **KARANAM SHOBHA RANI** (New Name) shall henceforth be known as **KARANAM SHOBHA RANI.**

**CHANGE OF NAME**

I, **KARANAM HARIKA D/o. KARANAM NOBLE SATYA VARA PRASAD**, Hindu, Aged 29 years, residing at D.No. 2-3/2-1/1(1), Gandhi Nagar, Sana Veedhi, Srikakulam Municipal Corporation, Srikakulam District, Andhra Pradesh-532001. Have Change my name **KARNAM HARIKA** (Old Name) to **KARANAM HARIKA** (New Name) shall henceforth be known as **KARANAM HARIKA.**

## ఫిర్యాదులు త్వరితగతిన పరిష్కరించాలి : సబ్ కలెక్టర్



సాలూరు, జనవరి 30 ప్రభాతవార్త

సాలూరు పట్టణ తహశీల్దార్ కార్యాలయంలో గురువారం ఉదయం జిల్లా డివిజన్ సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాత్సవ మూడు మండలాల తహశీల్దార్ ఇంకా రెవెన్యూ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా మండల సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు అలాగే గ్రామ సర్వే సహకులతో రీ సర్వే వివరాలపై ఆరా తీశారు. అంతేకాకుండా రీ సర్వే ఇంకా రెవెన్యూ సదస్సులలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి పిటిషనర్లకు తగు న్యాయం చేయాలని సబ్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సాలూరు తహశీల్దార్ ఎస్.వి.రమణ, మక్కువ తహశీల్దార్ ఇబ్రహీం, పాచిపెంట తహశీల్దార్ డి.రవికుమార్, సర్వేయర్లు, విఆర్ఒలు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యం చేయడానికి మొదటి మెట్టు నవధాన్యాలు



పాచిపెంట, జనవరి 29 ప్రభాతవార్త :

ప్రకృతి సేద్యం చేయాలంటే నవధాన్యాలు కలియదున్నటమే మొదటి మెట్టని దీనివల్ల భూమిలో భూసారంగా పిలవబడి సేంద్రీ కార్బన్ శాతం పెరిగి రసాయన ఎరువుల అవశ్యకత, వినియోగం తరుగుతుందని ప్రకృతి వ్యవసాయ ప్రాంతీయ శిక్షణ మేనేజర్ ప్రకాష్ అన్నారు. మండలంలో గురువారం కర్రివలస, అమ్మవలస గ్రామంలో అమలవుతున్న ప్రకృతి సేద్య కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. అలసత్వం వహించిన వాళ్లను తొలగిస్తామని తెలిపారు. 365 రోజులు నేలను కప్పి ఉంచాలంటే పిఎండిఎస్ పద్ధతిలో నవధాన్యాలను సాగు చేసుకోవాలని తెలిపారు. రబీ సీజన్లో నవధాన్యాలను సాగు చేసుకుంటే ఖరీఫ్ సీజన్ ఈ విత్తనాలు ఉపయోగపడే విధంగా విత్తన బ్యాంకును రైతులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం పి.కోనవలస రైతు లీలాప్రసాద్ తన నాలుగు ఎకరాల కొబ్బరితోటలో 24 రకాల విత్తనాలతో వేసిన పిఎండిఎస్ నవధాన్య సాగును పరిశీలించారు. అలాగే మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ సేంద్రీయ కర్బన శాతం భూమిలో పెరుగుతుందన్నారు. పలు పంటలు వేర్ల వ్యవస్థలు ఉండటం వల్ల పంటకు కావాల్సిన అనేక రకాలా పోషకాలు అందుతాయన్నారు. జీవ వైవిద్యం పెరగడం వల్ల మిత్ర పురుగులు సంఖ్య అభివృద్ధి చెందుతుందన్నారు. పసిఎండిఎస్ నవధాన్య సాగువల్ల మొండి కలుపుగా భావించే తుంగ గరిక, వయ్యారిబామ వంటి కలుపు అదుపులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్య శిబిరాలు



మెరకముడిదాం, జనవరి 30 ప్రభాతవార్త

మండలంలోని శ్యామయవలస, బీమవరం గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించామని మండల పశువైద్యాధికారిణి హైమావతి తెలియజేశారు. ఈ పశు ఆరోగ్య శిబిరాల్లో శ్యామయవలస, బీమవరం గ్రామాల్లో కలిపి 1082 పశువులు, దూడలకు నట్టల నివారణ మందులు ఇవ్వడం జరిగింది. 2708 సన్న జీవాలకు నట్టల మందులు పట్టడం జరిగిందన్నారు. 62 పశువులకు గాను చూడి పరీక్షలు నిర్వహించడం జరిగింది. 92 పశువులకు ఎదకు రాని చూలు కట్టని గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి తగు వైద్యం అందించడం జరిగింది. 600 సన్న జీవాలకు టీకాలు వేయటం జరిగింది. 800 కోళ్లకు టీకాలు వేశామని పశుపోషకులకు పశు పోషణలో శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించారు. =ప్రజాప్రతినిధులు, రైతులు మండల పశు వైద్య సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## జాతిపితకు వర్ధంతి నివాళులు అర్పించిన ప్రముఖులు



గరివిడి, జనవరి 30 ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ 78వ వర్ధంతి సందర్భంగా స్థానిక వాసవి ఆలయం వద్ద గల మహాత్ముని విగ్రహానికి పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి వర్ధంతి నివాళులు అర్పించారు. జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు వి.వి.ఎస్.ఎస్.ఎస్ గుప్తా, స్థానిక ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు ఎస్.వెంకటరాజు, అమరా, సతీష్, బొర్రా కోటి, సత్యారావు, అప్పలరాజు తదితరులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. గాంధీ దేశానికి అందించిన సేవలను మననం చేసుకున్నారు. సత్యగ్రహంతో సాధించిన స్వాతంత్య్రం కోసం మహాత్ముని త్యాగాన్ని వారు గుర్తు చేసుకున్నారు.

## రామలింగాపురంలో జంతు సంక్షేమ ర్యాలీ



చీపురుపల్లి, జనవరి 30 ప్రభాతవార్త

ఉచిత పశువైద్య శిబిరాల నిర్వమనలో భాగంగా గురువారం నాడు చీపురుపల్లి మండల రామలింగాపురం గ్రామంలో పశు వైద్యాధికారుల పర్యవేక్షణలో పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. చీపురుపల్లి పశు వైద్యాశాల అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్. శారద పర్యవేక్షణలో జంతు సంక్షేమ పక్షోత్సవాలు భాగంగా పాఠశాల విద్యార్థులతో ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు గొర్లె పద్మ, మిరియాల అప్పారావు, పశువైద్య సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో జంతు సంక్షేమంపై విద్యార్థులకు అవగాన కల్పించి పాఠశాలలు 7,8 తరగతిలో చదువుతున్న విద్యార్థులకు వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను పశు వైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్. శారద చేతుల మీదుగా అందజేశారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో సుమారు 600 పశువులకు ఉచితంగా చికిత్సలు నిర్వహించి నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాల సిబ్బంది ఎల్.వాసుదేవరావు, పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

కురుపాం, జనవరి 30 ప్రభాతవార్త



జాతీయ రహదారి భద్రత మసోత్సవాలలో భాగంగా కురుపాం నుంచి గుమ్మ గ్రామం వరకు అదికారులు రోడ్డు పరిశీలన చేశారు. గురువారం అసిస్టెంట్ మోటారు ఇన్స్పెక్టర్ జి.సత్యనారాయణ ఆధ్వర్యంలో కురుపాం సబ్ ఇన్స్పెక్టర్ పి.నారాయణ రావు రోడ్డు భద్రత ఇన్స్పెక్టర్ నారాయణరావు కలిసి మండలంలో కురుపాం నుంచి గుమ్మ గ్రామం వరకు వెళ్ళి రోడ్డును పరిశీలించారు. అనంతరం గుమ్మ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనాల్లో ప్రయాణీకులకు ఎక్కువ మందిని ఎక్కించడం వల్ల ప్రమాదాఉల జరిగే అవకాశం ఉందని అన్నారు. అంతేకాకుండా రోడ్డు భద్ర రూట్స్‌లను ప్రతి ఒక్కరూ పాటించాలని వారనానరు. డ్రైవింగ్ చేసేటప్పుడు లైసెన్స్‌లు అలాగే వాహన అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలని లేనియోడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోటారు వెహికల్ అసిస్టెంట్ ఇన్సె ్పక్టర్ జి.సత్యనారాయణ, కురుపాం ఎస్.ఐ నారాయణరావు, పోలీస్ సిబ్బంది రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయ్‌చంద్రకు ఘనస్వాగతం

పార్వతీపురం, జనవరి 30 ప్రభాతవార్త :



దావోస్ పర్యటన ముగించుకుని నియోజక వర్గానికి చేరుకున్న ఎమ్మెల్యే విజయ్‌చంద్రకు పార్టీ శ్రేణులు, అభిమానులు ఘనస్వాగతం పలికారు. సీతానగరం మండలం నియోజక వర్గ ప్రారంభం వద్ద శ్రేణులు ఎమ్మెల్యేకు హారతులు ఇచ్చి పూలదండలు వేసి కుంకుమ దిద్ది జిల్లా కేంద్రానికి తోడకుని వచ్చారు. అడుగడుగునా ప్రతి సెంటర్ వద్ద మహిళలు, కార్యకర్తలు, చిన్నారులు పెద్దలు ఎమ్మెల్యేకు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దావోస్ వెళ్ళడం పార్వతీపురం ప్రాం పేరు అక్కడ ప్రస్తావించే అవకాశం రావడం జీవితంలో మరిచిపోలేని అనుభూతన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ వివిధ కంపెనీలతో మాట్లాడి రండి చూడండి ఇష్టమైతే అనుకూలంగా ఉంటే పెట్టుబడులు పెట్టండని కొత్త విధానం చేసిన ప్రయత్నం మంచి ఫలితాన్ని ఇచ్చిందని ఎమ్మెల్యే వివరించారు. ప్రాంతం చూపించే మీకు అనకూలంగా ఉంటే పరిశ్రమల ఏర్పాటు చేయండని చెప్పిన విధానానికి ఎంతో మంది పెట్టుబడిదారులు ఆసుక్తుఐ మందుకు వచ్చారని ఎమ్మెల్యే అన్నారు. అదే తరుణంలో ఎక్కడికెళ్ళినా దావోస్‌లో ఏ సందర్భంలో మాట్లాడిన పార్వతీపురం యోజకవర్గం ఎమ్మెల్యేని ప్రస్తావించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ అమలు చేయకుండా చంద్రబాబు సరికొత్త నాటకం



గజపతినగరం, జనవరి 30 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్‌సిక్స్ హామీలు అమలు చేయకుండా తప్పించుకునేందుకు మరో సరికొత్త నాటకానికి తెర తీశారని మాజీ ఎమ్మెల్యే వైకాపా నేత బొత్స అప్పలనర్సయ్య విమర్శించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదంటూ ఈ పరిస్థితుల్లో సూపర్ సిక్స్ అమలు చేయలేమంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులెత్తేయడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చినప్పుడు చంద్రబాబునాయుడుకు ఇవేవీ గుర్తుకు రాలేదా? అంటూ ప్రశ్నించారు. అధిఆరంలోనికి రావడం కోసం మరోసారి రాష్ట్ర ప్రజలను చంద్రబాబునాయుడు నయవంచనకు గురిచేశారని దుయ్యబట్టారు. చంద్రబాబునాయుడుకు ఇవేమీ కొత్తకాదని, ప్రజలను మోసం చేయడంలో సిద్ధహస్తుడన్నారు. సూపర్‌సిక్స్ హామీలన్నీ అమలు చేసే వరకు తమ పార్టీ ప్రజల పక్షాన మద్దతుగా పోరాటాలు సాగిస్తుంటుందన్నారు. ఈ ప్రభుత్వం మెడలు వచ్చి హామీలన్నీ అమలయ్యేలా ఉద్యమాల చేస్తామన్నారు. చంద్రబాబులా జగన్మోహన్‌రెడ్డి ప్రజలను మభ్యపెట్టే హామీలు ఇచ్చి ఉంటే, తామే అధికారంలో ఉండేవాళ్ళమన్నారు. తమ నాయకుడు జగన్మోహన్‌రెడ్డికి ఆచరణ సాధ్యమైన హామీ ఇవ్వడం మాత్రమే తెలుసనన్నారు. గత తమ ఐదు పాలనలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి చూపమన్నారు. తాను దేశంలోనే సీనియర్ ముఖ్యమంత్రిని, సంపద సృష్టిస్తామని ప్రగల్భాలు, పలికిన చంద్రబాబు ఇప్పుడు చేతులెత్తేయడం విడ్డూరంగా ఉందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకం చేసిన డిఎస్సీ నోటిఫికేషన్‌కి అతిగతి లేకుండా పోయిందన్నారు. నిరుద్యోగులను నట్టేట ముంచాడన్నారు. కూటమి ప్రభుత్వంలో బాగస్వాములైన జనసేన, బిజెపి ఇప్పుడు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. జడ్పీటీసీ తవుడు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకట్రావు, మాజీ ఎంపిపి కంది తిరుపతినాయుడు, వైకాపా నాయకులు బెల్లాన త్రినాథరావు, మండల సురేష్, కరణం ఆదినారాయణ, పిఎసిఎస్ మూర్తి, రేగ సురేష్, శీర రమణ, కర్రి రామునాయుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు

మక్కువ, జనవరి 30 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రదాన రహదారిలో గురువారం సాయంత్రం ఎ.ఎస్.ఐ శ్రీనివాస రావు తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. వాహన చోదకులకు రికార్డులు తనిఖీ చేసి సరైన చిత్రలు లేని వాహన చోదకులకు మోటారు వెహికల్ విదించారు. సాయంత్రం రద్దీగా ఉండటంతో ట్రాఫిక్‌ను నియంత్రణ చేశారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్‌ను ధరించాలని వాళ్లు సూచించారు.

## మహాత్మగాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

నెల్లిమర్ల, జనవరి 30 ప్రభాతవార్త



జాతిపిత మహాత్మగాంధీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మండలంలోని తంగుడుబిల్లి ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్.ఎం కోల వెంకటలక్ష్మి (చిన్ని) అన్నారు. ఆ పాఠశాలలో గురువారం మహాత్మగాంధీ వర్ధంతి కార్యక్రమం, అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తొలుత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు రెండు నిముషాలు మౌనం పాటించారు. వెంకటలక్ష్మి మాట్లాడుతూ మహాత్మగాంధీ జీవిత చరిత్ర ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. గాంధీ సూచించిన అహింసా వాదాన్ని ప్రతీ ఒక్కరూ అనుసరించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు బంగారయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గాంధీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో నడవాలన్నారు. ప్రతీ ఒక్కరూ సైనికుల్లా తయారు కావాలని అలాగే విద్యార్థులందరూ దేశభక్తి కలిగి ఉండాలన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాలను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొటియా రోడ్డు సేఫ్టీపై అవగాహన

సాలూరు, జనవరి 30 ప్రభాతవార్త



జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ అలాగే రహదారి అధికారి ఆదేశాల మేరకు గురువారం ఉదయం మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ జి.వి.ఎస్.ఎస్.ఎస్ ప్రసాద్ ఆధ్వర్యంలో కొటియా ప్రాంతంలో ఉన్న గిరిజనులకు అలాగే జీప్ డ్రైవర్లకు రోడ్డు సేఫ్టీపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ వాహనాలలో ప్రయాణీకులను ఎక్కువ మందిని ఎక్కిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ ఉందన్నారు. అంతేకాకుండా డ్రైవింగ్ లైసెన్స్ అలాగే వాహన అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ బి.కాశీరాంనాయక్, రవాణాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేస్తాం : ఏఎస్పీ

లక్కవరపుకోట, జనవరి 30 ప్రభాతవార్త

జిల్లాలో గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఏఎస్పీ జి.నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఎస్.కోట రూరల్ సర్కిల్ పరిధిలో 2022 నుంచి అన్ని పోలీస్టేషన్ల పరిధిలో పట్టుబడిన గంజాయిని ఎల్.కోట పోలీస్టేషన్‌లో ఏఎస్పీ అలాగే విజయనగరం డిఎస్పీలు ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఏఎస్పీ జి.నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ విజయనగరం పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా దొంగతనాలు జరగకుండా ప్రత్యక దృషి పెడుతున్నామని పోలీసు సిబ్బందికి అధిక డ్యూటీల కారణంగా మాన్ పవర్ లేని చోట దొంగతనాలు జరుగుతున్నాయని వీటిని నిరోదించేందుకు ప్రయత్నిస్తున్నామని ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రూరల్ సర్కిల్ పరిధిలో ఎల్.కోట పోలీసులకు 186కేజీలు వేపాడ పోలీసులకు 3.6 కేసులు, జామి పోలీసులకు రెండు కేజీలు గంజాయి పట్టుబడిందని దీని ప్రభుత్వ ధర కేజీ ఐదు వేల కాగా అది ఒక ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి రవాణా చేసి అధికరేట్లకు గిరిజన ప్రాంతాల నుంచి స్మగ్లర్లు అక్రమ రవాణా చేసి అమ్ముతూ యువతకు మత్తుకు బానిసలుగా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎల .అప్పలనాయుడు, ఎ.ఎస్.ఐ శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి : భోగాపురం రూరల్ సిఐ రామకృష్ణ

నెల్లిమర్ల, జనవరి 30 ప్రభాతవార్త

ర్యాగింగ్ చట్టాలపై ప్రతీ విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ అన్నారు. స్థానిక మిమ్స్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు గురువారం జరిగింది. ఈ సదస్సులో సిఐ రామకృష్ణ మాట్లాడుతూ ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థుల జీవితం నాశనమవుతుందని ఈ విషయాన్ని ప్రతీ విద్యార్థి తెలుసుకోవాలన్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉండాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడినట్లు నిర్ధారణ జరిగితే చట్టపరంగా కఠిన చర్యలు ఎదుర్కొవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ బి.గణేష్, మిమ్స్ డీన్ డాక్టర్ లక్ష్మికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్ చేసిన అప్పులే రాష్ట్రానికి ముప్పు : ఎమ్మెల్యే అదితి



విజయనగరం, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి

మాజీ సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి రాజు విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో ఆమె మాట్లాడుతూ జగన్ తన పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారని ఆక్షేపించారు. ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీ ఎంబర్స్‌మెంట్ తదితరాలకు జగన్ ప్రభుత్వం చేసిన బకాయిలు రూ.22 వేల కోట్లు అని ఆమె చెబుతూ వీటిని గడచిన ఏడు నెలల్లో చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం చెల్లించిందని వివరించారు. జగన్ నిర్వాకం వలన అప్పులు కూడా పుట్టని స్థితి ఏర్పడిందని ఆమె అన్నారు. ఏడాదికి అసలు, వడ్డీ కలిపి71 వేల కోట్లు చెల్లించాలని,ఇది రాష్ట్ర ప్రభుత్వానికి గుదిబండాల పరిణమించిందని అన్నారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి, చేసిన అప్పులతో జగన్ విలాసాలు, దుబారా ఖర్చు చేశారే గాని రాష్ట్రాభివృద్ధికి వినియోగించలేదన్నారు. ఈ విధంగా జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి రూ.1.40 లక్షలు కోట్లు ఉన్నాయన్నారు. ఈ స్థాయిలో గతంలో ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదన్నారు. వీటితో పాటు అయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రూ. ఎనిమిది లక్షల కోట్ల ప్రజా ధనాన్ని కొల్లగొట్టారని, భూ కేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలారు అనుమతులతో పాటు ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారని అదితి ఆరోపించారు. ఈ విధమైన జగన్మోహన్‌రెడ్డి అరాచక పాలన వలన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని, నేటి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా తయారై ప్రజల పాలిట శాపంగా మారిందని విమర్శించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## కుష్టువ్యాధి రహిత సమాజమే లక్ష్యం

నెల్లిమర్ల, జనవరి 30 ప్రభాతవార్త :



దిలెప్రసీ మిషన్ ట్రస్టు ఇండియా ఆధ్వర్యంలో మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నగర పంచాయతీలో గల ఆదిత్య విద్యాలయంలో కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్.ఐ బి.గణేష్ మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలపై ప్రజల్లో అవగాహన జరగాలన్నారు. ఆ లక్షణాలు కనిపించిన వ్యక్తులు తక్షణమే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలన్నారు. హీల్ ప్రాజెక్టు మేనేజర్ కిస్మత్ నంద మాట్లాడుతూ కుష్టు వ్యాధి బారిన పడిన ప్రజల సంరక్షణ కోసం మహాత్మగాంధీ చేసిన కృషికి నిదర్శనంగా మహాత్మగాంధీ వర్ధంతి రోజును కుష్టువ్యాధి నివారణ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజని, పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సూరిబాబు, హెచ్ఎం వి.అమృత, ప్రాజెక్టు ప్రతినిధులు డాక్టర్ తాలాడ దీప్తి, సిడివో వంశీ, అనిల్‌మనోజ్, మెహతార్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం

లక్కవరపుకోట, జనవరి 30 ప్రభాతవార్త



మండలంలో కుష్టువ్యాధి నివారణ పక్షత్సోవాలు స్పర్శలో భాగంగా జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. శుక్రవారం పిహెచ్‌సిలో స్పర్శ కార్యక్రమాన్ని ప్రారంభించి గోడ పత్రికను ఆయన ఆవిష్కరించారు. కుష్టువ్యాధి నిర్మూలనకు సంబందించిన ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పర్శలేని మచ్చ కుష్టువ్యాధి కావోచ్చని ఈ వ్యాధి లక్షణాలు ప్రతి ఒక్కరూ తెలుసుకుంటే అనుకోకుండా ఈ వ్యాధి సోకితే ముందుగా తెలుసుకుని పూర్తిగా నయం చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వమే ఉచిత మందులు పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మతసామరస్యాన్ని కోరుకున్న జాతిపిత

చీపురుపల్లి, జనవరి 30 ప్రభాతవార్త



దేశంలో మతసామరస్యం వెలగాలని కోరుకుని మతోన్మాదులు చేతుల్లో బలైన మహాత్ముడు జాతిపిత గాంధీజీ అని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సి.హెచ్ వెంకటేష్ అన్నారు. గాంధీ 77వ వర్ధంతి సందర్భంగా చీపురుపల్లిలో బ్లడ్ డొనేషన్ క్యాంపు గురువారం నిర్వహించి సుమారు 60 మందికి పైగా రక్తదాతలు రక్తాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ స్వాతంత్య్రం అనంతరం బారతదేశంలో మత ఘర్షణలు ఆగాలని మతసామరస్యం వెలగాలని కోరుకొని మతోన్మాది అయిన గాడ్సే చేతిలో హత్య గావింపబడ్డ మహాత్ముడికి మనం ఎల్లప్పుడూ నివాళులు అర్పిస్తూనే ఉండాలన్నారు. ఈ రక్తదాన శిబిరంలో మొత్తం 60 మంది విద్యార్థులు రక్తదానం చేశారని తెలిపారు. ఈ కార్యక్మంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జె.రవికుమార, ఎం.వెంకి, జిల్లా సహాయ కార్యదర్శి ఇ.వంశీ, జిల్లా కమిటీ సభ్యుడు రమణ, రూప, నాయకులు మధు, జగదీష్, నాని, తేజ, పవన్, సాయి, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆగ్రహంతో పనులు వేగవంతం

బొబ్బిలి,జనవరి 30 ప్రభాతవార్త



జిల్లా లో కొంతమంది అధికార్లు నిర క్ష్యంగా పనులు చేడుతున్నారని కలెక ్టర్ బిఆర్‌అంబేద్కర్ ఆగ్రహంతో పనులలో అధికార్లు వేగవంతం పెంచారు. బొబ్బిలి పల్లెపండుగుకు111పనులు మంజూరి కాగా సిసిరోడ్లు, డ్రైన్లు 7కోట్లు రూపాయులు జంమూరి కాగా ,89పనులు పూర్తిచేసినట్లు అధికార్లు చూపించారు. 2కోట్లు 39లక్షల8వేలరూపాయులు బిల్లు పెండింగ్‌ఉన్నాయి.ఇంకా22 పనులు చేపట్టవలసి ఉంది.9వర్కులు స్థలవివాదంతో పూర్తిచేయలేమని అంటున్నారు.ఈపనులు పిబ్రవరి 15లోగా పూర్తిచేయాలని అన్నారు.గోశాలలు 52 పనులు మంజూరిచేయగా ఇంతవరు 42పనులు పూర్తిచేయవలసి ఉందని తెలియజేసారు.25లక్షల 72వేల 466రూపాయులు బిల్లు చెల్లించవలసిఉందని అన్నారు.9లక్షల రూపాయులు మంజూరి చేయవలసిఉందని అన్నారు. జిల్లాలో బొబ్బిలి మండలం పల్లెపండగపనులలో ప్రథమ స్థానంలో ఉందని ఎంపిడిఓ పి రవికుమార్ తెలియజేసారు.ఇంకా ఉన్నపనులు పూరి ్త చేయడానికి ప్రజా ప్రతినిధులను, అధికార్లును సమన్వయం చేసి పూర్తిచేస్తామని అన్నారు.

## ప్రజలను మోసం చేసి గద్దెఎక్కారు-మాజీ ఎమ్మెల్యే

బొబ్బిలి, జనవరి 30 ప్రభాతవార్త



అన్నీ ఉచితాలేఅని చెప్పి తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చి 8నెలలు కాస్తుంది .ఇంకా ఎన్నికలలో ఉచ్చిన హామీలు నెరవేర్చలేరా అని బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు విమర్శించారు.సచివాలయాలతో చక్కగా పరిపాలసాగిస్తుంటే శిబ్బందిని తగ్గించే ఉద్దేశంతో వారిని ఇబ్బందికి గురి చేస్తున్నారని అన్నారు. ఉపాద్యాయులు పోష్టులు తీస్తామని నిరుద్యోగులను మోసం చేసారని అన్నారు.సూపర్ సిక్స్‌పేరుతో వచ్చి ఒక్క హామీ కూడ నెరవేర్చలేని ప్రభుత్వం ఇది అన్నారు. ప్రజలు తమపార్టీనాయకులే చీదరించుకొంటున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు శంబంగి వేనుగోపాల నాయుడు, మున్సిపల్ చర్మన్ సావు వెంక మురళీ కృష్ణారావు, మండల పార్టీ నాయకులు తమ్మిరెడ్డి దామోదరరావు, సబ్బాన రామారావు, తదితరులు పాల్గోన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
Union Bank of India
ఎమ్ ఎస్ ఎన్ కాలనీ బ్రాంచ్, విజయనగరం
100 ఫీట్ రింగ్ రోడ్డు, ధర్మపురి జంక్షన్ దగ్గర, విజయనగరం-535002. ఫోన్: 9885183029

వాహనం వేలం ప్రకటన

ఈ దిగువ ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనము కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యము పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలు సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనమును స్వాధీనం చేసుకొని వాహనము లోన్ ఖాతాకు బకాయి సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై యథాతథ స్థితి లో వేలము ద్వారా అమ్ముటకు నిర్ణయించినారు.

| ఖాతాదారుల పేరు మరియు చిరునామా | రిజర్వు ధర | వేలం వేయబోవు వాహనముల వివరములు |
| --- | --- | --- |
| శ్రీ గోగుల శ్రీనివాస కాంతరావు లోన్ ఖాతా నెం. 245330100010776 | రూ. 8,07,000/- ఇఎమ్‌డి సొమ్ము: రూ. 80,700/- | MAHINDRA XUV 500 FWD W11 Reg No: AP 35 AQ 0726 Chassis No: MAIYU2WTUJ6G11226 Engine No: WTJ4G11748 |

EMD నగదును NEFT/RTGS/DD ద్వారా ఖాతా నెం. 610501980050000, IFSC CODE: UBIN0561053, ఖాతా పేరు: Inward RTGS Head కు చెల్లించవలెను.

వేలం తేది: 03.03.2025, సమయం ఉ॥ 11.00 గం.లకు,
స్థలము: ఎమ్ ఎస్ ఎన్ కాలనీ బ్రాంచ్, విజయనగరం
బిడ్లు సమర్పించుటకు ఆఖరి తేది & సమయం: 01.03.2025 సా॥ 04.00 గం.ల వరకు

నియమ నిబంధనలు: (1) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధర 15 రోజులలో చెల్లించవలెను, చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) ఇతర వివరములు కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎమ్ఎస్ఎన్ కాలనీ బ్రాంచ్, 100 ఫీట్ రింగ్ రోడ్డు, ధర్మపురి జంక్షన్ దగ్గర, విజయనగరం-535002. ఫోన్: 9885183029 నందు సంప్రదించవచ్చును.

తేది: 31.01.2025
స్థలం: విజయనగరం
సం/- బ్రాంచ్ మేనేజర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎమ్ఎస్ఎన్ కాలనీ బ్రాంచ్, విజయనగరం

తెర

# మేగోటి డైరెక్షన్‌లో 'వరలక్ష్మి శరత్‌కుమార్'

సీనియర్ నటుడు శరత్‌కుమార్ కూతురిగా వెండితెరకు పరిచయమైనా, తన వైవిధ్యమైన నటన, విలన్ పాత్రలతో ఆకట్టుకుంటోంది వరలక్ష్మి. నటిగా సౌతిండియా భాషల్లో తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుని దూసుకుపోతోంది. ఈ క్రమంలో ఆదిపర్వం మూవీ డైరెక్టర్ సంజీవ్ మేగోటి దర్శత్వంలో ఓ తెలుగు సినిమా చేయబోతున్నట్టు సమాచారం. సంజీవ్ మేగోటి రాసుకున్న సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ సబ్జెక్టు కోసం వరలక్ష్మి శరత్ కుమార్ ఓకే చెప్పినట్టు తెలుస్తోంది. ఇందులో వరలక్ష్మి శరత్ కుమార్ మెయిన్ లీడ్‌పాత్ర చేయనుంది. భారీ బడ్జెట్‌తో డైరెక్టర్ సంజీవ్ మేగోటి తెరకెక్కించనున్న ఈ సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులను



తీసుకోబోతున్నారట. వరలక్ష్మి శరత్‌కుమార్ మెయిన్ లీడ్‌గా సంజీవ్ మేగోటి తెరకెక్కించనున్న ఈ ప్రాజెక్టు ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. పూర్తి వివరాలు అతి త్వరలోనే ప్రకటించనున్నట్టు సమాచారం.

# టివి ఆర్టిస్టుల సంక్షేమం కోసమే 'జిఎస్ హరి ప్యానెల్'

తెలుగు టెలివిజన్ ఆర్టిస్టు అసోషియేషన్ కార్యవర్గం ఎన్నికలు ఈ నెల 31న జరగబోతున్నాయి. ఈ సందర్భంగా ఫిలించాంబర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమవేశంలో జీఎస్ హరి ప్యానెల్ సభ్యులు మేనిఫెస్టో విడుదల చేశారు. తమ జీఎస్ హరి ప్యానెల్ గెలిస్తే.. తెలుగు టెలివిజన్ ఆర్టిస్టులకు పలు ప్రయోజనాలు అమలు చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సీనియర్ టీవీ నటుడు విజయ్ యాదవ్ మాట్లాడుతూ, టెలివిజన్ కళాకారుల సంక్షేమమే ధ్యేయంగా వినోద్ బాల ఆధ్వర్యంలో 27 ఏళ్ల క్రితం మా తెలుగు టెలివిజన్ ఆర్టిస్టు అసోషియేషన్ అసోసియేషన్‌ను ప్రారంభించాము. ఇప్పటి వరకు ఎన్నో కార్యక్రమలు చేశామని ఘనంగా చెప్పగలుగుతున్నాం. మా అసోసియేషన్‌కు మాత్రమే సొంత బిల్డింగ్ ఉంది. వందలాది మంది ఆర్టిస్టుల సమస్యలు పరిష్కరించాం. మెడిక్లెయిమ్ చేయించాము. తెలుగు ఆర్టిస్టులకు మాత్రమే అవకాశాలు ఇవ్వాలనేదే మా ప్రయత్నం. సీరియల్ షూటింగ్ టైమింగ్ విషయాలపై మేము ఒకరికొకరు సపోర్ట్ చేసుకున్నాం. కరోనా సమయంలో చిరంజీవి ట్రస్ట్, అప్పటి మంత్రి శ్రీనివాస్ యాదవ్‌ల సహకారంతో ఆర్టిస్టులందరికి సహాయం చేశాం. పేద కళాకారులకు పెన్షన్ ఇచ్చాము. ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాం. సమర్థులైన జీఎస్ హరి ప్యానెల్ సభ్యులను భారీ మెజారిటీతో గెలిపించుకుంటే టెలివిజన్ కళాకారుల సమస్యలు తీర్చుతూ, సంక్షేమంపై దృష్టిపెడతాము. అని అన్నారు. జీఎస్ హరి ప్యానెల్ నుంచి అధ్యక్ష అభ్యర్థి జీఎస్ హరి మాట్లాడుతూ, నటుడుగా ఒక దశలో నా జీవితం అయిపోయింది అనుకున్న సమయంలో నన్ను ఆదుకుని నా నట జీవితాన్ని నిలబెట్టింది ఈ టెలివిజన్ రంగం. ఈరంగానికి పెద్ద దిక్కుగా మిత్రులు విజయ్ యాదవ్, వినోద్ బాల అందరికి సపోర్టుగా నిలుస్తున్నారు. అర్ధరాత్రి తలపు తట్టిన కూడా ఆదుకునే మంచి మనసున్న వారు. కరోనా సమయంలో పెద్దలు చిరంజీవి, తలసాని శ్రీనివాస్ సహకారంతో ఇంటింటికి నిత్యావసర వస్తువులు అందించే బాధ్యత తీసుకున్నది మన అసోషియేషన్‌ది. నిరంతరం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నామని గర్వంగా చెప్పగలను. విజయ్ యాదవ్, వినోద్ బాల ఆధ్వర్యంలో నా మీద నమ్మకంతో నాకు అధ్యక్ష అభ్యర్థిగా అవకాశం ఇచ్చారు.






# గుజరాత్ సిఎంతో మోహన్ బాబు, మంచు విష్ణు

లెజెండరీ నటుడు మోహన్ బాబు, డైనమిక్ స్టార్ విష్ణు మంచు ప్రస్తుతం 'కన్నప్ప' సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. ఈ క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్ట్ కన్నప్ప పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలతో పాటుగా ప్రమోషన్స్ కూడా సమాంతరంగా జరుగుతున్నాయి. ఈ ప్రమోషనల్ టూర్‌లో భాగంగా కన్నప్ప టీమ్ దేశవ్యాప్తంగా ద్వాదశ జ్యోతిర్లింగాలను సందర్శిస్తోంది. ఈ క్రమంలో మోహన్ బాబు, విష్ణు మంచు గుజరాత్ ముఖ్యమంత్రి గౌరవనీయులైన శ్రీ భూపేంద్ర పటేల్‌ని కలిశారు. ఈటూర్‌లో శరత్ కుమార్, ముఖేష్ రిషి, వినయ్ మహేశ్వరి కూడా సందడి చేశారు. ముఖ్యమంత్రి శ్రీ భూపేంద్ర పటేల్ అతిథి మర్యాదలకు, పలికిన సాదర స్వాగతాలకు కన్నప్పటీం హృదయపూర్వక కృతజ్ఞతలుతెలిపింది. ప్రముఖ తెలుగు కళాకారుడు రమేష్ గొరిజాల అందమైన పెయింటింగ్‌ను విష్ణు మంచు ముఖ్యమంత్రికి బహుకరించారు. కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోన్న సంగతి తెలిసిందే.

# యూవీ క్రియేషన్స్ విటి15 వర్కింగ్ టైటిల్

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా యంగ్ అండ్ టాలెటెడ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ ఓ సినిమా రూపొందిస్తున్న విషయం తెలిసిందే. వరుణ్ తేజ్ బర్త్ డే సందర్భంగా ఈ సినిమాను ప్రకటిస్తూ విడుదల చేసిన పోస్టర్ ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం ఇండోకొరియన్ హారర్ కామెడీ జానర్‌లో రానుంది. విటి15 వర్కింగ్ టైటిల్‌తో వరుణ్ తేజ్ 15 సినిమాగా రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ వర్క్ వియత్నాంలో శరవేగంగా జరుగుతోంది. హీరో వరుణ్ తేజ్, డైరెక్టర్ మేర్లపాక గాంధీతో పాటు నిర్మాతలు వియత్నాంలో అద్భుతమైన లొకేషన్స్ ను చూస్తున్నారు. అలాగే స్క్రిప్ట్ వర్క్ కూడా వేగంగా జరుగుతోంది. అన్ని కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేసి మార్చి మొదటి వారంలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని భావిస్తున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. వరుణ్ తేజ్‌తో చేయబోతున్న ఈ సినిమా కోసం డైరెక్టర్ మేర్లపాక గాంధీ యూనిక్ స్టోరీలైన్‌ను డిజైన్ చేశారు. సరికొత్త జానర్‌తో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సినిమా కోసం వరుణ్ తేజ్ ఇప్పటి వరకు కనిపించని సరికొత్త మేకోవర్‌తో స్క్రీన్ పై మెస్మరైజ్ చేయనున్నారు. ఇప్పటికే ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలకు అద్భుత మైన సంగీతం అందించిన ఎస్ఎస్ తమన్ ఈ సినిమాకు సంగీతం అందిం చనున్నారు. నటీనటులు, సాంకేతిక నిపుణులకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే ప్రకటించనున్నారు. తారాగణం: వరుణ్ తేజ్, సాంకేతిక బృందం: రచన, దర్శకత్వం: మేర్లపాక గాంధీ, నిర్మాతలు: యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్.






# 'కిల్లర్' మూడో షెడ్యూల్ పూర్తి

శుక్ర, మాటరాని మోనమిది ఏ మాస్టర్ పీస్ వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్‌ను ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ మరో సెన్సేషనల్ సైఫై యాక్షన్ థ్రిల్లర్ "కిల్లర్" సినిమాతో ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. ఈ చిత్రంలో పూర్వాజ్ హీరోగా నటిస్తుండగా, జ్యోతి పూర్వాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది. విశాల్ రాజ్, గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. థింక్ సినిమా బ్యానర్ పై ఏయు అండ్ ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థలతో కలిసి పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి నిర్మిస్తున్నారు. కిల్లర్ పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మూడో షెడ్యూల్ విజయవంతంగా పూర్తయింది.



 ప్రస్తుతం 50 శాతం షూటింగ్ కంప్లీట్ అయింది. ఈ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణం పాల్గొని, కీలకమైన యాక్షన్, రొమాంటిక్, థ్రిల్లింగ్ సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమా లవ్, రొమాన్స్, రివేంజ్, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, థ్రిల్లర్ అంశాలను అద్భుతంగా మిళితం చేస్తూ, ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించనుంది. సరికొత్త సైఫై యాక్షన్ థ్రిల్లర్‌గా "కిల్లర్" పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ సినిమా మెమొరబుల్ ఎక్స్పీరియన్స్ ఇవ్వనుంది. ఈ సినిమా తదుపరి షెడ్యూల్ కోసం టీమ్ త్వరలో రెడీ అవుతోంది. కిల్లర్‌కు సంబంధించి మరిన్ని అప్‌డేట్స్ త్వరలో వెల్లడించనున్నారు. నటీనటులు: జ్యోతి పూర్వాజ్, పూర్వాజ్, విశాల్ రాజ్, చందూ, గౌతమ్, తదితరులు.

# అందంలో తారలకి పోటీ డ్యాజ్లింగ్ దిశా..

దిశా పటాని ప్రధానంగా హిందీ చిత్రాలలో పని చేస్తున్నారు. పటాని తెలుగు చిత్రం లోఫర్‌తో సినీ రంగ ప్రవేశం చేసింది. బయోపిక్‌గా వచ్చిన ఎం.ఎస్ ధోనితో తన మొదటి హిందీ చిత్రం. ఇటీవల పాన్ వరల్డ్ బ్లాక్ బస్టర్ సినిమా కల్కి 2898 ఎడిలో ప్రభాస్ పక్కన నటించింది. ఆమె ఫోర్బ్స్ ఇండియా 2019 సెలబ్రిటీ 100 జాబితాలో కనిపించింది. తాజాగా కొన్ని సిజ్లింగ్ ఫొటోలతో కుర్రాళ్లను ఫిదా చేస్తుంది ఈ బ్యూటీ. 13 జూన్ 1992న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బరేలీలో హిందూ రాజపుత్ కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ దిశా పటాని. ఈ ముద్దుగుమ్మ తండ్రి జగదీష్ సింగ్ పటానీ పోలీసు అధికారిగా పని చేస్తున్నారు. తల్లి పద్మ పటాని హెల్త్ ఇన్‌స్పెక్టర్. 13 జూన్ 1992న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బరేలీలో హిందూ రాజ్‌పుత్ కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ దిశా పటాని. ఈ ముద్దుగుమ్మ తండ్రి జగదీష్ సింగ్ పటానీ పోలీసు అధికారిగా పని చేస్తున్నారు. తల్లి పద్మ పటాని హెల్త్ ఇన్‌స్పెక్టర్ ఈ వయ్యారి అక్క ఖుష్బూ పటానీ ఇండియన్ ఆర్మీలో లెఫ్టినెంట్. ఆమెకి సూర్యాంశ్ పటానీ అనే తమ్ముడు కూడా ఉన్నాడు. లక్నోలోని అమిటీ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చేస్తున్న సమయంలో సినిమా అవకాశం రావడంతో మధ్యలోనే వదిలేసింది. ఈ వయ్యారి అక్క ఖుష్బూ పటానీ ఇండియన్ ఆర్మీలో లెఫ్టినెంట్. ఆమెకి సూర్యాంశ్ పటానీ అనే తమ్ముడు కూడా ఉన్నాడు. లక్నోలోని అమిటీ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చేస్తున్న సమయంలో సినిమా అవకాశం రావడంతో మధ్యలోనే వదిలేసింది. 2013లో ఇండోర్ వేదికగా జరిగిన పాండ్స్ ఫెమినా మిస్ ఇండియా వేడుకలో మొదటి రన్నరప్‌గా నిలిచింది ఈ వయ్యారి. 2015లో మెగా హీరో వరుణ్ తేజ్ సరసన తెలుగు యాక్షన్ డ్రామా సినిమా లోఫర్‌తో చలనచిత్ర అరంగేట్రం ఈ వయ్యారి భామ. 2013లో ఇండోర్ వేదికగా జరిగిన పాండ్స్ ఫెమినా మిస్ ఇండియా వేడుకలో మొదటి రన్నరప్‌గా నిలిచింది ఈ



వయ్యారి. 2015లో మెగా హీరో వరుణ్ తేజ్ సరసన తెలుగు యాక్షన్ డ్రామా సినిమా లోఫర్‌తో చలనచిత్ర అరంగేట్రం ఈ వయ్యారి భామ. 2016లో సుశాంత్ సింగ్ హీరోగా ఎం.ఎస్. ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీలో ఓ కీలక పాత్రలో నటించింది ఈ అందాల తార. ఇటీవల తెలుగు ఇండియన్ ఎపిక్ సైన్స్ ఫిక్షన్ డిస్టోపియన్ చిత్రం కల్కి 2898 ఏడిలో ప్రభాస్ పక్కన ఆకట్టుకుంది. 2016లో సుశాంత్ సింగ్ హీరోగా ఎం.ఎస్. ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీలో ఓ కీలక పాత్రలో నటించింది ఈ అందాల తార. ఇటీవల తెలుగు ఇండియన్ ఎపిక్ సైన్స్ ఫిక్షన్ డిస్టోపియన్ చిత్రం కల్కి 2898 ఏడిలో ప్రభాస్ పక్కన ఆకట్టుకుంది. ప్రస్తుతం సూర్య హీరోగా తెరకెక్కుతున్న కంగువ అనే ఓ తమిళ సినిమాలో ఓ కీలక పాత్రలో నటిస్తుంది ఈ బ్యూటీ.

# ఒంపు సొంపుల్లో సొగసరి పాయల్ రాజ్‌పుత్ !

తన తల్లిదండ్రులతో కలిసి ముంబైలో నివసిస్తున్న ఈ బ్యూటీకి చిన్నతనం నుంచే నటనపై ఆశక్తితో గ్రాడ్యు యేషన్ తర్వాత చిత్రసీమలో అడుగు పెట్టింది. ముందుగా బుల్లితెరపై తన కెరీర్ మొదలుపెట్టింది ఈ వయ్యారి భామ. తన తల్లిదండ్రులతో కలిసి ముంబైలో నివసిస్తున్న ఈ బ్యూటీకి చిన్నతనం నుంచే నటనపై ఆశక్తితో గ్రాడ్యుయేషన్ తర్వాత చిత్రసీమలో అడుగు పెట్టింది. ముందుగా బుల్లితెరపై తన కెరీర్ మొదలుపెట్టింది ఈ వయ్యారి భామ. 2010లో సప్నోన్ సే భరే నైనా అనే ఓ హిందీ సీరియల్‌లో సోనాక్షిగా టెలివిజన్‌లో తన కెరీర్‌ని ప్రారంభించింది. ఆఖిర్ బహు భీ తో బేటీ హీ హై సీరియల్‌లో సియా అనే ప్రధాన పాత్రను పోషిం చింది. గుస్తాఖ్ దిల్, మహాకుంభ్: ఏక్ రహస్యా, ఏక్ కహానీ సీరియల్స్‌లో నటించింది.

అజయ్ భూపతి దర్శకత్వంలో తెరకెక్కిన ఆర్ఎక్స్ 100 సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయ్యింది పాయల్. రొమాంటిక్ ఎంటర్టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాలో పాయల్ తన నటనతో పాటు అందంతో కవ్వించింది. ఈ సినిమాలో రొమాంటిక్ సీన్స్‌లో రెచ్చిపోయి నటించింది. తొలి సినిమాలోనే ఈ అమ్మడు ఆ రేంజ్‌లో అందాలు ఆరబోయడం, రొమాంటిక్ సీన్స్‌లో రెచ్చిపోవడంతో కుర్రకారు ఫిదా అయ్యారు. 5 డిసెంబర్ 1992న దేశ రాజధాని ఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంపతులకు జన్మించింది పాయల్ రాజ్ పుత్. ఈ ముద్దుగుమ్మ యాక్టింగ్‌లో డిప్లొమా చేసింది. అలాగే ప్రముఖ కాలేజీలో గ్రాడ్యుయేట్ పట్టా పొందింది ఈ భామ. 5 డిసెంబర్ 1992న దేశ రాజధాని ఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంపతులకు జన్మించింది పాయల్ రాజ్ పుత్. ఈ ముద్దుగుమ్మ యాక్టింగ్‌లో డిప్లొమా చేసింది. అలాగే ప్రముఖ కాలేజీలో గ్రాడ్యుయేట్ పట్టా పొందింది ఈ భామ.



2010లో సప్నోన్ సే భరే నైనా అనే ఓ హిందీ సీరియల్‌లో సోనాక్షిగా టెలివిజన్‌లో తన కెరీర్‌ని ప్రారంభించింది. ఆఖిర్ బహు భీ తో బేటీ హీ హై సీరియల్‌లో సియా అనే ప్రధాన పాత్రను పోషించింది. గుస్తాఖ్ దిల్, మహాకుంభ్: ఏక్ రహస్యా, ఏక్ కహానీ సీరియల్స్‌లో నటించింది. 2017లో చన్నా మేరేయా అనే ఓ పంజాబి చిత్రంలో కథానాయకిగా ప్రధాన పాత్రలో సీని అరంగేట్రం చేసింది ఈ వయ్యారి భామ. 2018లో వీరేకి వెడ్డింగ్ అనే ఓహిందీ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయింది ఈ భామ. 2017లో చన్నా మేరేయా అనే ఓ పంజాబిచిత్రంలో కథానాయకిగా ప్రధానపాత్రలో సీని అరంగేట్రం చేసింది ఈ వయ్యారి భామ.

# 'మజాకా' బ్యాచ్‌లర్ యాంథమ్ రిలీజ్

ఎన్నో చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ కెరీర్‌లో మైల్‌స్టోన్ మూవీ (30వ సినిమా)గా రాబోతున్న చిత్రం 'మజాకా'. 'ధమాకా'తో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టి తన సత్తా చూపించిన డైరెక్టర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రానికి విజయవంతమైన చిత్రాల రచయిత బెజవాడ ప్రసన్నకుమార్ కథ, కథనం, మాటలు అందించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై రాజేష్ దండ, ఉమేష్ కేఆర్ బన్సల్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో రీతూవర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. సీనియర్ నటుడు రావురమేష్‌కు జోడీగా 'మన్మధుడు' ఫేం అన్షు నటిస్తున్న ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలు పెంచేసింది. ముఖ్యంగా రావు రమేష్, సందీప్ కిషన్ మధ్య వచ్చే సీన్స్ థియేటర్లలో ప్రేక్షకులకు పొట్టచెక్కలయ్యేలా ఉన్నాయి. ఫిబ్రవరి 21న రాబోతున్న ఈ సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా నుంచి మొదటి పాట బ్యాచ్‌లర్ యాంథమ్‌ను విడుదల చేశారు మేకర్స్. బ్యాచ్‌లర్స్ జీవితంలో ఉండే స్ట్రగుల్స్, జాయ్స్‌ను హైలైట్ చేసేలా ఉన్న ఈ సాంగ్ కుర్రాళ్లకు చార్ట్‌బస్టర్ కానుంది. పాపులర్ రైటర్ రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాట కుర్రాళ్లకు ఎవర్‌గ్రీన్ ఫేవరెట్ కానుంది. ఈ పాటలో బ్యాచ్‌లర్స్ తమ జీవితంలో పడే వంట కష్టాలు, సింగిల్ షాపింగ్ ట్రిప్స్ వంటి వాటిని చాలాబాగా ఎలివేట్ చేశారు. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను ధనుంజయ్ సీపాన ఎంతో హుషారుగా ఆలపించారు. కుర్రాళ్లందరికీ కనెక్ట్ అయ్యేలా తన గాత్రంతో కట్టిపడేశారు. లియోన్ జేమ్స్ అందించిన సంగీతం పాటకు మరింత ప్లస్ అయింది. రఘు మాస్టర్ అందించిన స్టెప్పులతో ఈ పాట సినిమాలో హైలైట్‌గా నిలవనుంది. ఈ పాటను సందీప్ కిషన్‌రావు రమేష్‌లపై వైజాగ్ బీచ్‌లో చిత్రీకరించారు. తండ్రీకొడుకుల బ్యాచ్‌లర్ జీవితంలో ఎత్తుపల్లాలను కళ్లకు కట్టినట్లు చూపించేలా తీశారు. వారిద్దరి ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను పడిపడినవ్వేలా చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌కు ఈ బ్యాచ్‌లర్ యాంథమ్ బ్లాక్‌బస్టర్ బిగినింగ్‌లా చెప్పొచ్చు. తారాగణం: సందీప్ కిషన్, రీతు వర్మ, రావు రామేష్, అన్షు. సాంకేతిక బృందం: దర్శకుడు: త్రినాధరావు నక్కిన, బ్యానర్స్: ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియో, నిర్మాతలు: రాజేష్ దండ, ఉమేష్ కేఆర్ బన్సల్, కథ, కథనం, డైలాగ్స్: ప్రసన్న కుమార్ బెజవాడ, సహ నిర్మాత: గుట్ట బాలాజీ, లైన్ ప్రొడ్యూసర్: పాపూరి కిరణ్, సంగీతం: లియోన్ జేమ్స్, సినిమాటో గ్రఫీ: నిజార్ షఫి, ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మకడలి, స్టంట్స్: పృధ్వీ, పీఆర్వో: వంశీ శేఖర్, డిజిటల్: హ్యాష్‌ట్యాగ్ మీడియా.



31-1pg10.qxdo/p:31-1pg10.qxd 1/1/02 6:57 AM Page 1



## అత్యంత చెత్త రికార్డు

### 2 రన్స్‌కే 6 వికెట్లు కోల్పోయిన మేఘాలయ

**ఢిల్లీ:** మేఘాలయ బ్యాటర్లు దారుణ ప్రదర్శన కనబరిచారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన మేఘాలయ తమ మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 86 పరుగులకే ఆలౌటైంది. ఆరంభంలోనే ముంబై స్టార్ ఆల్‌రౌండర్ శార్దూల్ ఠాకూర్ హ్యాట్రిక్ వికెట్లను పడగొట్టి దెబ్బతీశాడు. అతడి ధాటికి మేఘాలయ కేవలం 2 పరుగులకే 6 వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో మేఘాలయ అత్యంత చెత్త రికార్డును తమ పేరిట లిఖించుకుంది. 152 ఏళ్ల ఫస్ట్ క్లాస్ క్రికెట్ హిస్టరీ లోనే తొలి ఆరు వికెట్లకు అత్యల్ప స్కోర్ చేసిన రెండో జట్టుగా మేఘాలయ నిలిచింది. ఈ చెత్త రికార్డు సాధించిన జాబితాలో ఎంసీసీ క్రికెట్ క్లబ్ అగ్రస్థానంలో ఉంది. 1872లో లార్డ్స్‌లో సర్రేతో జరిగిన మ్యాచ్‌లో ఎంసీసీ ఖాతా తెరవకుండానే తొలి 6 వికెట్లను కోల్పోయింది. ఈ లిస్ట్‌లో ఎంసీసీ, మేఘాలయ తర్వాతి స్థానాల్లో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ (3-6), లీసెస్టర్‌షైర్ (4-6), నార్తాంప్టన్‌షైర్ (4-6) ఉన్నాయి. ఇక ఈ మ్యాచ్ శార్దూల్ ఠాకూర్ హ్యాట్రిక్ వికెట్లతో మెరిశాడు. మేఘాలయ ఇన్నింగ్స్ మూడో ఓవర్ వేసిన లార్డ్ శార్దూల్, బి అనిరుధ్, సుమిత్ కుమార్, జస్కిరత్‌లను వరుస బంతుల్లో ఔట్ చేశాడు. ఓవరాల్‌గా 11 ఓవర్లు బౌలింగ్ చేసిన ఠాకూర్, 43 పరుగులిచ్చి 4 వికెట్లను పడగొట్టాడు. అతడితో పాటు, మోహిత్ అవస్థి 3 వికెట్లు, సిల్వెస్టర్ డిసౌజా 2 వికెట్లు, షామ్స్ ములానీ 1 వికెట్‌ను సాధించారు. మేఘాలయ బ్యాటర్లలో టెయిలాండర్ హీమ్యాన్ 28 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.



## మాస్టర్స్ చెస్ టోర్నీలో.. ఆధిక్యంలో గుకేశ్



**ఢిల్లీ:** టాటా స్టీల్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో పదవ రౌండ్ తర్వాత భారత గ్రాండ్ మాస్టర్, ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ 7.5 పాయింట్లతో ఆధిక్యంలో ఉన్నాడు. నెదర్లాండ్స్‌కు చెందిన మాక్స్ వార్మెర్‌డామ్‌తో జరిగిన పదవ రౌండ్ గేమ్‌లో గుకేశ్ 34 ఎత్తుల్లో గెలిచాడు. ప్రపంచ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన తర్వాత గుకేశ్‌కు ఇదే మొదటి టోర్నమెంట్ కావడం గమనార్హం. మరోవైపు ఉజ్బెకిస్తాన్ గ్రాండ్ మాస్టర్ నోడిర్బెక్ అబ్దుసత్తొరోవ్ 7 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. రష్యాకు చెందిన అలెక్సీ సరానాను నోడిర్బెక్ ఓడించాడు. ఇక భారత్‌కే చెందిన గ్రాండ్ మాస్టర్లు ప్రజ్ఞానంద 6.5 పాయింట్లతో మూడో స్థానంలో, ఇరిగేశి అర్జున్ 3 పాయింట్లతో 13వ స్థానంలో ఉన్నారు. 14 మందిమేటి గ్రాండ్ మాస్టర్ల మధ్య 13 రౌండ్లపాటు ఈ టోర్నీ జరుగుతోంది.

## ఛాంపియన్స్ ట్రోఫీలో..
# అత్యధిక వికెట్ల హీరోలు

### టాప్ ప్లేస్‌లో కైల్ మిల్స్

**ఢిల్లీ;** క్రికెట్ ఫ్యాన్స్ ఎంతగానో ఎదురు చూస్తున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. ఈసారి ఛాంపియన్ ట్రోఫీకి పాకిస్థాన్, దుబాయ్ ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ట్రోఫీలో మొదటి మ్యాచ్ పాకిస్థాన్, న్యూజిలాండ్ మధ్య జరగనుంది. అయితే టీమిండియా ఫిబ్రవరి 20 నుంచి సమరంలోకి దిగుతోంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్ జట్టుతో టీమిండియా తలపడనుంది. ఇప్పటికే టీమిండియా స్క్వాడ్ ను బీసీసీఐ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఛాంపియన్స్ ట్రోఫీలో ఇప్పటివరకూ పలువురు బౌలర్లు అత్యధిక వికెట్లు సాధించి రికార్డు సృష్టించారు. అటువంటి వారిలో కైల్ మిల్స్(28) న్యూజీలాండ్ మాజీ పేసర్ ఈ లిస్ట్ లో టాప్ ప్లేస్ లో ఉన్నాడు. అతడు ఛాంపియన్స్ ట్రోఫీలో అతడు 17 మ్యాచ్‌లు ఆడి 28 వికెట్లు పడగొట్టాడు. అతడి బౌలింగ్ యావరేజ్ 17.25గా ఉంది. 4/30 తన బెస్ట్ పెర్ఫామెన్స్ గా ఉంది. 2013లో ఇంగ్లాండ్ తో జరిగిన మ్యాచ్ లో కైల్ మిల్స్ ఈ ఘనత సాధించాడు. అలాగే లసిత్ మలింగా(25) శ్రీలంక గ్రేటెస్ట్ బౌలర్లలో మలింగ ఒకరు. గత రెండు దశాబ్దాలుగా అతనే అత్యుత్తమ బౌలర్. యార్కర్స్ సంధించడంలో మలింగాకు మంచి పేరుంది. అతడు 16 మ్యాచ్‌ల్లో 25 వికెట్లు పడగొట్టాడు. అతడి అత్యుత్తమం 4/34. ఛాంపియన్స్ ట్రోఫీలో అతడి యావరేజ్ 19.09గా ఉంది. మలింగా 2009లో 4 వికెట్లు, 2013లో 7వికెట్లు, 2017లో 3 వికెట్లు రాబట్టాడు. దీంతో మలింగా ఇప్పటివరకు 25 వికెట్లు సాధించాడు. ఇక శ్రీలంక లెజెండరీ క్రికెటర్ ముత్తయ మురళీధరన్ ఐసీసీ ఛాంపియన్స్ టోర్నీలో ఇప్పటివరకు మొత్తం 17 మ్యాచ్‌లు ఆడి 24 వికెట్లు తీసుకున్నాడు. అంతేకాక మురళీధరన్ బెస్ట్ ఎకానమీ రేటును కలిగి ఉన్నాడు. అతని ఎకానమీ రేటు ఓవర్ కు 2.78 గా ఉంది. ఈ టోర్నమెంట్ లో ముత్తయ ప్రతి 15.10 బాల్స్ కు ఓ వికెట్ సాధించినట్లు గణాంకాలు చెబుతున్నాయి. చాంఫియన్స్ ట్రోఫీలో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్ల లిస్టులో మురళీధరన్ ఏకైక స్పిన్నర్ కావడం విశేషం. బ్రెట్ లీ (22) ఆస్ట్రేలియా ఫాస్టెస్ట్ బౌలర్ బ్రెట్ లీ కూడా ఈలిస్ట్ లో ఉన్నాడు. మొత్తం 4 టోర్నమెంట్స్ ఆడిన బ్రెట్ లీ మొత్తం 22 వికెట్లు పడగొట్టినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ టోర్నీలో అతడి బెస్ట్ బౌలింగ్ 3/38.. 2002లో న్యూజిలాండ్‌పై సాధించాడు. ఆస్ట్రేలియా లెజెండరీ బౌలర్ గ్లెన్ మెక్ గ్రాత్ (21). ఛాంపియన్స్ ట్రోఫీలో ఐదవ స్థానంలో ఉన్నారు. కేవలం 12 మ్యాచ్‌లు ఆడిన మెక్ గ్రాత్ 21 వికెట్లు పడగొట్టాడు. అతడి బెస్ట్ పెర్ఫామెన్స్ 5/37గా ఉంది. 2002 న్యూజిలాండ్ తో జరిగిన మ్యాచ్ లో మెక్ గ్రాత్ ఈ గణత సాధించాడు. అయితే ఈ ఐదుగురిలో అత్యధిక సార్లు 5 వికెట్లు పడగొట్టిన బౌలర్ గా మెక్ గ్రాత్ నిలిచాడు.
















## ఎటిపి టెన్నిస్ ఛాలెంజర్‌లో..
## క్వార్టర్ ఫైనల్స్‌కు అనిరుధ్ జోడీ



**ఢిల్లీ:** బ్రిస్బేన్ ఓపెన్ ఏటీపీ చాలెంజర్-75 టెన్నిస్ టోర్నీలో భారత్ ప్లేయర్ అనిరుధ్ చంద్రశేఖర్ పురుషుల డబుల్స్ విభాగంలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించాడు. ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ నగరంలో జరుగుతున్న ఈ టోర్నీల్ భాగంగా గురు వారం జరిగిన డబుల్స్ తొలిరౌండ్లో టాప్ సీడ్ అనిరుధ్ (భారత్)-చార్లెస్ బ్రూమ్ (బ్రిటన్) ద్వయం 6-4,6-3తోహేడెన్‌జోన్స్-పావ్లెమారిన్‌కోవ్ (ఆస్ట్రేలియా) జోడీపై విజయం సాధించింది. మరోవైపు ఫ్రాన్స్‌లో జరుగు తున్న

### సహజ, రష్మిక ఓటమి

మాంట్‌పెలి యర్ ఏటీపీ-250 టోరీలో యూకీ బాంబ్రీ (భారత్)- అల్బానో ఒలివెట్టి (ఫ్రాన్స్) ద్వయం క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. తొలి రౌండ్‌లో యూకీ- ఒలివెట్టి జంట 7-5, 3-6, 10-8తో జేకబ్ ష్నయిటర్-మార్క్ వాల్నర్ (జర్మనీ) ద్వయంపై గెలుపొందింది. మరో మ్యాచ్‌లో విజయ్ సుందర్ ప్రశాంత్-జీవన్ నెడుంజెళియన్ (భారత్) జోడీ 1-6, 5-7తో ఫ్లావియో కొల్లి (ఇటలీ)-జొనాథన్ ఎసెరిక్ (ఫ్రాన్స్) జంట చేతిలో ఓడిపోయింది. మరోవైపు అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ 75 మహిళల టోర్నమెంట్‌లో భారత నంబర్ వన్ యామలపల్లి సహజ, భారత మూడో ర్యాంకర్, భమిడిపాటి శ్రీవల్లి రష్మిక పోరాటం ముగిసింది.

## థాయ్‌లాండ్ మాస్టర్స్ బ్యాడ్మింటన్‌లో..
## శ్రీకాంత్ తొలి విజయం

### ముందంజలో రక్షిత





**ఢిల్లీ:** కొత్త ఏడాదిలో భారత స్టార్ షట్లర్, ప్రపంచ మాజీ నంబర్ వన్ కిడాంబి శ్రీకాంత్ తొలి విజయం అందుకున్నాడు. థాయ్‌లాండ్ మాస్టర్స్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీలో ప్రపంచ 47వర్యాంకర్ శ్రీకాంత్ శుభారంభం చేశాడు. బ్యాంకాక్‌లో జరిగిన పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో శ్రీకాంత్ 21-13, 21-18తో డానిల్ దుబోవెంకో (ఇజ్రాయెల్)పై గెలుపొంది ప్రిక్వా ర్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లాడు. 36 నిమిషాల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్ తొలిగేమ్ ఆరంభంలో వరుసగా 6పాయింట్లు గెలిచి 6-0 తో ఆధిక్యంలోకి వెళ్లాడు. ఆతర్వాత ఇదేజోరునుకొనసాగించి గేమును దక్కించుకున్నాడు. రెండో గేమ్‌లో శ్రీకాంత్‌కు ఒకింత ప్రతిఘటన ఎదురైంది.స్కోరు 15-15తో సమమైన దశలో శ్రీకాంత్ ఒక్కసారిగా విజృంభించి వరుసగా4పాయింట్లు నెగ్గి 19-15 తో ఆధిక్యంలోకి వచ్చాడు. ఆ తర్వాత 3పాయింట్లు కోల్పోయిన శ్రీకాంత్ 2పాయింట్లు గెలిచి గేమ్‌తో పాటు,మ్యాచ్‌ను హస్తగతం చేసుకున్నాడు. ఇతర తొలి రౌండ్ మ్యాచ్‌లో మరో ప్లేయర్ మన్నేపల్లి తరుణ్ 11-21, 15-21తో చికో వార్డోయో (ఇండోనేసియా) చేతిలో, ఆయుశ్ శెట్టి 15-21, 17-21తో జింగ్ హాంగ్ కోక్ (మలేసియా) చేతిలో,మిథున్ మంజునాథ్ 14-21, 13-21తో షోలే ఐదిల్ (మలేసియా) చేతిలో, సతీశ్ కుమార్ 15-21,18-21తో అల్వీఫర్హాన్ (ఇండోనేసియా) చేతిలో ఓడిపోయారు. మరో మ్యాచ్‌లో శంకర్ ముత్తుస్వామి సుబ్రమణియన్ (భారత్) 15-21, 21-15, 21-19తో జూన్ వె చీమ్ (మలేసియా)పై గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టాడు. కాగా మహిళల సింగిల్స్‌లో రక్షిత శ్రీ ముందంజ వేయగా, తాన్యా హేమంత్, తారా షా, వలిశెట్టి శ్రియాన్షి తొలి రౌండ్లో ఓడిపోయారు. రక్షిత శ్రీ 21-19, 21-16తో లుయో యువు (చైనా)పై గెలుపొందగా, తాన్యా 21-15, 11-21, 13-21తో కిసోనా సెల్వదురయ్ (మలేసియా) చేతిలో, తారా షా 15-21, 16-21తో థమనోవన్ నితిత్‌క్రాయ్ (థాయ్‌లాండ్) చేతిలో, శ్రియాన్షి 17-21, 13-21తో పిచమోన్ (థాయ్‌లాండ్) చేతిలో పరాజయం పాలయ్యారు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో గద్దె రుత్విక శివాని ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. తొలి రౌండ్‌లో రుత్విక శివాని-రోహన్ కపూర్ (భారత్) జంట 21-8, 21-16తో వీరాఫట్-సరారట్ (థాయ్‌లాండ్) జోడీపైవిజయం సాధించింది.

# బడ్జెట్‌పైనే ఆరోగ్య రంగం ఫోకస్

**న్యూఢిల్లీ, జనవరి 30:** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 8వ బడ్జెట్‌ను 1 ఫిబ్రవరి 2025న ప్రవేశపెట్టనున్నారు. నిజానికి బడ్జెట్‌పై ప్రతి రంగానికి అంచనాలు ఉంటాయి. అయితే ఈ సారి బడ్జెట్‌లో తమ డిమాండ్లను నెరవేర్చాలని ఆరోగ్య శాఖ కోరుతోంది. వీటిలో ఆరోగ్య సంరక్షణలో పన్ను సంస్కరణలతో పాటు ఆవిష్కరణలను ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ వినిపిస్తోంది. వాస్తవానికి హెల్త్ కేర్ ప్రొవైడర్స్ ఇంకా మెడ్-టెక్ వ్యాపారాలు ఈ రంగాన్ని పునర్నిర్మించగల అలాగే ఆవిష్కరణలు ఇంకా ఆరోగ్య సేవలకు యాక్సెస్ పరంగా దేశాన్ని ప్రపంచ లీడర్‌గా స్థాపించగల సంస్కరణల కోసం ఒత్తిడి చేస్తున్నాయి. వైద్య పరికరాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించడానికి, అధునాతన సాంకేతికతలో పరిశోధన అలాగే అభివృద్ధిలో ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని ఆరోగ్య సంరక్షణ రంగం అభ్యర్థిస్తోంది. అలాగే స్థానిక తయారీ, గ్రామీణ ఆరోగ్య సంరక్షణను ప్రోత్సహించే విధానాలు కోరుతుంది. జీరో డ్యూటీ మినహాయింపు నోటిఫికేషన్‌లను తొలగించాల్సిన అవసరం ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గత బడ్జెట్ ప్రసంగంలో హామీ ఇచ్చారని రాజీవ్ నాథ్ చెప్పారు. అందువల్ల ఎఐఎంఇడి రాయితీ డ్యూటీ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని కోరింది. ఇది సుంకాన్ని 0-7.5శాతానికి తగ్గిస్తుంది. అలాగే వైద్య పరికరాల దిగుమతులపై 5శాతం నుంచి 15శాతం సుంకాన్ని విధించాలని కోరింది.







## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 30:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా మూడో రోజు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపు ఒత్తిడికి లోనయ్యాయి. ఆ తర్వాత ఐటి షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించిన సూచీలు చివరికి లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఉదయం 76,598.84 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. కాసేపు లాభ నష్టాల మధ్య కొనసాగిన సూచి ఇంట్రాడేలో 76,401.13 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. ఫార్మా షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో రాణించిన సూచి 76,962.88 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 226 పాయింట్లు లాభపడి 76,759 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 86పాయింట్లు లాభపడి 23,249 పాయింట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫైనాన్స్, నెస్లే ఇండియా, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభపడ్డాయి. టాటామోటార్స్, ఐటిసిహోటల్స్, బజాజ్‌ఫిన్‌సర్వ్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, జొమాటో, కోటాక్ మహీంద్రా బ్యాంకు షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76.05 డాలర్ల వద్ద ట్రేడయింది.




## 10 నెలల్లో సొంత ఎఐ మోడల్: అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ, జనవరి 30:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విషయం లో అమెరికా, చైనాల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతున్న వేళ కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. రాబోయే కొన్ని నెలల్లో భారత్ సొంత జనరేటివ్ ఎఐ మోడల్‌ను అభివృద్ధి చేసుకోబోతోందని వెల్లడించారు. ఉత్కర్ష్ ఒడిశా కాన్‌క్లేవ్‌లో ఈ మేరకు ఆయన ఈ ప్రకటన చేశారు. భారత దేశ అవసరాల ను దృష్టిలో పెట్టుకొన్ని ఈ ఎఐ మోడల్‌ను తీర్చిదిద్దనున్నట్లు అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ ఎఐ మోడల్ పూర్తిగా ఇండియా ఎఐ కంప్యూటర్ సామర్థ్యంతో రూపొందనుందని తెలిపారు. మన దేశంలోని భాషా, సాంస్కృతిక వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అతితక్కువ ఖర్చుతో ఈ ఎఐ మోడల్‌ను రూపొందించనున్నట్లు తెలిపారు. దేశీయ అవసరాల కోసం రూపొందించనున్న ఈ లార్జ్ లాంగ్వేజ్ మోడల్ అభివృద్ధికి సుమారు 19వేల జిపియులు అవసరమవుతాయన్నారు. ఇందులో 15 వేల జిపియులు హైఎండ్‌వి అని తెలిపారు. ఇప్పటి వరకు ఆరుగురు డెవలపర్లను గుర్తించామని, రాబోయే 8-10 నెలల్లో ఎఐ మోడల్‌ను సిద్ధం చేసే అవకాశం ఉందని చెప్పారు. ఇదే జరిగితే ఎఐ రంగంలో దూసుకెళుతున్న అమెరికా, చైనాల సరసన భారత్ నిలవనుందన్నారు.

## పాపులర్ ప్లాన్లను తొలగించిన జియో

**ముంబై, జనవరి 30:** ప్రముఖ టెలికం సంస్థ రిలయన్స్ జియో రెండు ప్రీపెయిడ్ ప్లాన్లను తొలగించింది. వాయిస్, ఎస్సెమ్మెస్‌ల కోసం ప్రత్యేకంగా ప్యాకేజీలు తీసుకురావాలని టెలికం కంపెనీలకు ట్రాయ్ ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో కొత్త ప్లాన్లను పరిచయం చేసిన జియో, అదే సమయంలో పాత ప్లాన్లను తీసేసింది. ఇప్పటి వరకు అందిస్తున్న రూ.189, రూ.479 రీఛార్జ్ ప్లాన్లను తన వెబ్‌సైట్ నుంచి పూర్తిగా తొలగించింది. తక్కువ డేటా, ఎక్కువ రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ ప్లాన్లు కావాలనుకొనే యూజర్ల కోసం జియో గతంలో రూ.189 ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, రోజుకు 100 ఎస్సెమ్మెస్‌లు అందించేది. 2జిబి డేటా కూడా లభించేది. దీని వ్యాలిడిటీ 28 రోజులు. దీంతో పాటు 84 రోజుల వ్యాలిడిటీతో రూ.479 ప్లాన్ అందుబాటు లో ఉండేది. అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 1000 ఎస్సెమ్మెస్‌లు, 6జిబి డేటా వంటి ప్రయోజనాలు లభించేవి. వాల్యూ ప్లాన్స్‌గా వీటిని వ్యవహరించేవారు. ట్రాయ్ ఆదేశాలకు అనుగుణంగా రెండు వాయిస్ ఓన్లీ ప్లాన్లను ఇటీవల జియో ప్రవేశపెట్టింది. 84 రోజుల వ్యాలి డిటీతో రూ.458 ప్లాన్, 365 రోజుల వ్యాలిడిటీతో రూ.1958 ప్లాన్ తీసుకొచ్చింది. ఈ ప్లాన్లపై జియో టివి, సినిమా, క్లౌడ్ సబ్‌స్క్రిప్షన్ సదుపాయాలు జోడించింది. ధరలు ఎక్కువగా ఉన్నాయంటూ ట్రాయ్ పేర్కొన్న నేపథ్యంలో ఈ ప్రయోజనాలు అలాగే ఉంచుతూ ప్లాన్ల ధరలినన తగ్గించింది. రూ.458 ప్లాన్‌ను రూ.448కు, రూ.1958 ప్లాన్‌ను రూ.1748కు తగ్గించింది. వాల్యూ ప్లాన్లను తొలగించింది.




## భారత్‌కు వస్తున్న ఓపెన్‌ఎఐ సిఇఒ!

**వాషింగ్టన్, జనవరి 30:** చాట్‌జిపిటి మాతృసంస్థ ఓపెన్ ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ త్వరలో భారత్‌కు రానున్నారు. వచ్చే వారంలో భారత్‌లో పర్యటించి ఇక్కడి అధికారులతో భేటీ అవుతారని తెలిసింది. భారత్‌లో ఓపెన్ ఎఐ న్యాయ పరమైన చిక్కులు ఎదుర్కొంటోంది. మరోవైపు చైనా ఎఐ డీప్‌సీక్ రాకతో ఈ విభాగంలో గట్టి పోటీ నెలకొంది. ఈ తరుణంలో ఆల్ట్‌మన్ పర్యటన చేపట్టనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఫిబ్రవరి 5న ఢిల్లీకి వచ్చే అవకాశం ఉందని, అయితే షెడ్యూల్‌లో మార్పు ఉండొచ్చని తెలుస్తోంది. ఆల్ట్‌మన్ చివరిసారిగా 2023లో భారత్‌ను సందర్శించి ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. భారత్‌లో సాంకేతిక వ్యవస్థను పెంచడంలో కృత్రిమ మేధ సామర్థ్యాన్ని వివరించారు. కృత్రిమ మేధ సాంకేతికతతో ఓపెన్‌ఎఐ తీసుకొచ్చిన చాట్‌బాట్‌ను వినియోగిస్తున్న వారిలో అమెరికా తర్వాత భారత్ రెండో స్థానంలో ఉందని పేర్కొన్నారు. ఓపెన్ ఎఐకు భారత్ అతిపెద్ద మార్కెట్ అని అభి వర్ణించారు. మరోవైపు ఓపెన్ ఎఐ భారత్‌లో న్యాయ పరమైన చిక్కులు ఎదుర్కొంటోంది. కాపీరైట్ ఉల్లంఘనలకు పాల్పడుతోందంటూ దేశీయ వార్త సంస్థ ఎఎన్‌ఐ గతేడాదిలోనే దావా వేసింది. దీంతో పాటు పలు మీడియా సంస్థలు కూడా ఈ కేసులో చేరాయి. దీనిపై ఓపెన్ ఎఐ స్పందించింది. నిబంధనలకు లోబడి కేవలం బహిరంగంగా అందుబాటులో ఉన్న డేటాను మాత్రమే ఉపయోగిస్తుందని తెలిపింది.



## వాణిజ్యం

### అమెజాన్‌లో మరోసారి లేఆఫ్‌లు

**వాషింగ్టన్, జనవరి 30:** ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ మరోసారి పెద్ద ఎత్తున ఉద్యోగులపై వేటు వేసేందుకు సిద్ధమైంది. తాజా రౌండ్ తొలగింపులో కమ్యూనికేషన్ విభాగానికి చెందిన ఉద్యోగులను ఇంటికి పంపనుంది. కార్యకలాపాలను క్రమబద్ధీకరించడంతో పాటు ఖర్చుల్ని తగ్గించేందుకు అమెజాన్ సిద్ధమవుతోంది. అందులో భాగంగా తాజా తొలగింపులు చేపట్టనుంది. కంపెనీ సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు కంపెనీ విస్తృత వ్యూహంలో భాగంగా ఈ చర్యలు చేపడుతోంది. అమెజాన్ కార్యకలాపాలు చురుగ్గా సాగడానికి 'లే ఆఫ్'లు దోహదపడతాయని కంపెనీ పేర్కొంది. లేఆఫ్‌లపై కంపెనీ ప్రతినిధి బ్రాడ్ గ్లాసర్ స్పందించారు. ఉద్యోగుల తొలగింపు నిజమైనది పేర్కొన్న ఆయన ఈ నిర్ణయం సులభమైనది కాదన్నారు. కష్టమర్లను మరింత చేరువయ్యేందుకు, ఉనికిని బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయం సాయపడుతుందన్నారు. లేఆఫ్‌ల కారణంగా ప్రభావం ఎదుర్కొన్న ఉద్యోగులకు తాము సాయం అందిస్తామని ఆయన తెలిపారు. అమెజాన్ సిఇఒగా ఆండీ జస్సీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కంపెనీ పునరుద్ధరణ చర్యల్లో భాగంగా లేఆఫ్‌లను ప్రకటిస్తూనే వచ్చారు. కార్యకలాపాలను విస్తృతంచేసే కఠిన చర్యల్లో భాగంగా వరుసగా ఉద్యోగులను ఇంటికి పంపుతున్నారు. 2022లో ఏకంగా 27వేల మంది ఉద్యోగులను అమెజాన్ తొలగించింది. తాజాగా కమ్యూనికేషన్ విభాగంలోని ఉద్యోగులపై ఈ వేటు పడింది. అయితే ఎంత మందిపై ఈ ప్రభావం పడనుందనే విషయాన్నిమాత్రం కంపెనీ వెల్లడించలేదు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.